**గుంటూరు, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన పరిశోధనా స్థానం , లాం గుంటూరునందు ఈనెల 15,16 తేదీల్లో ఎల్.సి.ఎ-657 మరియు, ఎల్.సి.ఎ-643 మిరప రకాలు ఫౌండేషన్ విత్తనాలు అమ్మకానికి సిద్ధంగా పెడుతున్నట్టు ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.గిరిధర్‌రావు తెలిపారు. ఎల్.సి.ఎ-697 (డాక్టర్ వైఎస్సార్‌హెచ్‌యు-క్రాంతి), రకం కాయలు పొడవుగా, ముదురు ఆకుపచ్చ రంగుతో ఉండి, పండినపుడు ముదురు ఎరుపు రంగుతో, తెల్లటి తొడిమ కలిగి ఆకర్షణీయంగా ఉంటాయన్నారు. ఈ రకం జెమిని వైరస్‌ను (బొబ్బేర) కొంత వరకు తట్టుకుంటుందన్నారు. ఎల్.సి.ఎ-643 రకం పొడవుగా ఎండుకాయలు కడ్డీ బ్యాడిగ వలే ముడగలు కలిగి ప్రశాశవంతమైన ఎరుపురంగుతో ఘాటుగా ఉంటాయన్నారు. ఈ రకం కొంతవరకు జెమిని వైరస్‌ను, బెట్టను తట్టుకుని నల్లతామర ఆశించినా కూడ మంచి దిగుబడిని ఇవ్వగలిగే రకంగా తెలిపారు.. ఈ రకాల విత్తనాలు కొనదల్చిన రైతులు నేరుగా ఉద్యాన పరిశోధనా స్థానం, లాంఫారంలో ఈనెల 15,16 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు విత్తన లభ్యతను బట్టి పొందవచ్చునానరు. ఈసందర్భంగా పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.గిరిధర్ మాట్లాడుతూ, పైన తెలియజేసిన మిరప విత్తనాలు ఒక్కొక్క రైతుకు కేవలం 100 గ్రాములు మాత్రమే ఇవ్వగలమని తెలిపారు. దీని ధర రూ.120 అనితెలిపారు. ఈ విత్తనాలను నారు పెంచుకుని నాటు వేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## నీట్ పరిక్షల్లో సత్తా చాటిన ఎస్సీ గురుకుల విద్యార్థులు



ఎస్సీ గురుకుల విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

### గత యేడాది కంటే మిన్నగా నీట్ ఫలితాలు

### మంత్రి మేరుగు నాగార్జున వెల్లడి

**సచివాలయం, జూన్14, ప్రభాతవార్త:** ఎస్సీ గురుకులాల నుంచి నీటి పరీక్షలకు హాజరైన విద్యార్థులతో గత ఏడాది కంటే అధికరంగా ఈ ఏడాది 28 మంది ఎంబీబీఎస్, 16 మంది డెంటల్ సీట్లను సాధించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ఎస్సీ గురుకులాల నుంచి మొత్తం 181 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరు కాగా వారిలో 171 మంది ఈ పరీక్షలో అర్హత సాధించారని వివరించారు. చిన్న టేకూరుకు చెందిన 43 మంది విద్యార్థులు హాజరవ్వగా అందరూ అర్హతను సాధించారన్నారు. ఈడ్పుగల్లు నుంచి 113 మందికి 106 మంది అర్హత సాధించారన్నారు. చిన్న టేకూరుకు చెందిన విద్యార్థి బెజవాడ మహేశ్వరరావు 97.76, మందా వివేక్ 95.88, బెలూం నరేష్ 95.16 పర్సంటైల్‌ను సాధించారని తెలిపారు. ఎక్కువ ప్రతిభను కనబరిచారని చెప్పారు. గత ఏడాది కంటే అధికంగా ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లను సాధించడానికి కృషి చేసిన గురుకుల కార్యదర్శి ఆర్ పావనమూర్తి, ఏఎంఓ సంజీవరావు, ఇతర ఉపాధ్యాయులను నాగార్జున అభినందించారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నడుమ సత్సంబంధాలున్నాయి

### మంత్రి బొత్స

**విజయవాడ, జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నడుమ సత్సంబంధాలున్నాయని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేసారు.రాజకీయంగా ఆ పార్టీతో తాము ఎన్నడు కలిసి పనిచేయలేదన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్‌షా టిడిపి అభిమానులైన బిజెపి నేతల రాతలను బట్టి మాట్లాడుతున్నారన్నారు. వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ అమిత్‌షా చెప్పేవరకు ఎంపీ జీవీఎల్‌కు రాష్ట్రంలో అవినీతిపై తెలియదా? అన్నారు. ఇంతకాలం ఎందుకు ప్రశ్నించలేదో ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్‌తో అమిత్‌షా, జీవీఎల్ మాట్లాడారని అర్ధమవుతుందన్నారు. ప్రధాని మోడీతో మా బంధం ఎలా ఉందో, అమిత్ షాతోను అలానే ఉందన్నారు.ఒకరితో ఎక్కువ, మరొకరితో తక్కువ లేవన్నారు. ఈ విషయంలో మంత్రి కొట్టు సత్యనారాయణ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం అన్నారు,అన్ని రాష్ట్రాలతో పాటు 2 వందేభారత్ రైళ్ళు తప్ప భారతీయ జనతాపార్టీ ఏమిచ్చిందన్నారు. 9 ఏళ్ళ తరువాత రెవెన్యూ లోటు నిధులిచ్చి ఉద్దరించామంటే ఎలా? వడ్డీతో సహా చూస్తే ఇంకా ఎక్కువే రావాలన్నారు. బిజెపి మాకు ఎలాంటి వెన్నుదన్ను ప్రత్యేకంగా లేదన్నారు. ప్రజా మద్దతును తాము నమ్ముకున్నామన్నారు.సీఎం జగన్ నేతృత్వంలోనే తమ పార్టీ వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే రాష్ట్రం ముందంజన ఉందన్నారు.పవన్ యాత్రపై మంత్రి బొత్స వ్యాఖ్యానిస్తూ కాశీయాత్ర మాదిరిగా వారాహియాత్ర అంటే ఎవరికి అర్ధమవుతుందన్నారు.చంద్రబాబు తాను తీసుకుని వచ్చిన ఒక పథకం పేరైనా చెప్పగలడా అన్నారు.



## పాలకుడైన జగన్‌కు స్వామి సంకల్పం కలగాలి

### మంచి ఆలోచనలు సిద్ధించాలని ప్రార్థించా

### మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**తిరుమల, జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగుసంవత్సరాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశారని, రాష్ట్ర పాలకుడైన జగన్‌మోహన్‌రెడ్డిని మరింతగా అనుగ్రహించమని, ఆయన మంచి ఆలోచనలు సిద్దించాలని ఆశీస్సులు కోరినట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు సుస్థిరమైన జీవనాన్ని సాగించే దిశగా పాలన అందిస్తున్నారని అన్నారు. ఎన్నో మంచికార్యక్రమాలు చేపడుతున్న జగన్‌కు మరింతగా స్వామివారి ఆశీస్సులు కలగాలని, రాష్ట్ర ప్రజలు కష్టాలు తొలగించాలని, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తున్న జగన్‌పై సంపూర్ణఅనుగ్రహం ప్రసాదించమని స్వామివారిని వేడుకున్నానని మంత్రి తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో తన అనుచరులతో కలసి మంత్రి వేణుగోపాలకృష్ణ ఆలయంలోనికి చేరుకున్నారు. ఓంనమోవేంకటేశాయ నామంతో స్వామివారిని దర్శించుకున్నానని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## హిందూ ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది

### ఎస్‌సి కమిషన్ సభ్యుడు ఆనంద్‌ప్రకాశ్

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని ఎస్‌సి కమిషన్ సభ్యుడు చల్లెం ఆనంద్‌ప్రకాశ్ తెలిపారు. కులవ్యవస్థ నిర్మూలన దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం దళిత గోవింద అర్చకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. 43మందికి 15రోజులు శిక్షణనిచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలకు అర్చకులుగా నియమించడం జరుగుతుందని తెలిపారు. టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దళిత గోవింద అర్చక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం సంతోషనీయమన్నారు. బుధవారం ఉదయం తిరుపతి పద్మావతి అతిథిగృహంలో దళితగోవింద శిక్షణకార్యక్ర మంలో ఆనంద్‌ప్రకాశ్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, శిక్షణ కోఆర్డినేటర్ హేమంత్‌కుమార్, శిక్షకులు విశాఖపట్నం, నంద్యాల,అనకాపల్లికి చెందిన వెంకటేశ్వరరావు, అనకాపల్లి రాంబాబు, సూర్య ప్రకాష్, రాధ, మనోరమ, అరుణబాయ్ హాజ రయ్యారు.



## 24మంది దాతలు రక్తదానం

**తిరుమల, జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచరక్తదాన దినోత్సవం సందర్భంగా తిరుమల అశ్విని ఆస్పత్రిలో బుధవారం ఉదయం ప్రత్యేక రక్తదానశిబిరం నిర్వహించారు. ఏదేని ప్రమాదాల్లో గాయపడిన, అత్యవసర పరిస్థితుల్లో వారికి రక్తం అవసరమైనపుడు అందించేందుకు వీలుగా దాతలు రక్తదానం చేయాలని టిటిడి అశ్వినీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.కుసుమకుమారి పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది జూన్ 14 ప్రపంచరక్తదాన దినోత్సవాన్ని తిరుమలలోని అశ్వినీ ఆస్పత్రిలో జరుపుకోవడం జరుగుతుందన్నారు.

### ఆదిపురుష్ టిక్కెట్ రేట్ల పెంపునకు

## ప్రభుత్వం అనుమతి

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభాస్,కృతీసనన్ నాయక, నాయికలుగా రామాయణం ఇతివృత్తంగా నటించిన ఆదిపురుష్ చిత్రానికి రూ.50ల మేరకు టిక్కెట్లు ధరను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.ఈ నెల 16న ఆదిపురుష్ పాన్ ఇండియా మూవీగా విడుదలవుతుంది.ఈ చిత్ర నిర్మాణ బడ్జెట్‌ను దృష్టిలో ఉంచుకుని టిక్కెట్లు ధర పెంచుకునేందు చిత్ర నిర్మాణ యూనిట్ ప్రభుత్వాన్ని కోరింది.10 రోజుల పాటు ఈ సినిమా టిక్కెట్లు రూ.50పెంచి అమ్ముకోవడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది.

# 23నుంచి ధర్మరాజుల తిరునాళ్లుకు ముస్తాబు



**శ్రీకాళహస్తి, జూన్ 14 ప్రభాతవార్త:** ఈ నెల 23 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీకాళహస్తిలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వారికి ప్రత్యేక ఆలయం ఉంది.ఈ ఆలయం సుమారు రెండు ఎకరాల స్థలంలో నిర్మించిఉన్నారు. గతంలో ఈ ఆలయాన్ని జూలుగంటి కుటుంబం నిర్వహించేది. అయితే ప్రస్తుతం దీనిని దేవస్థానం నిర్వహిస్తుంది. ఏటా జూన్, జూలై మాసంలో ధర్మరాజుల స్వామి తిరునాళ్ల నిర్వహించటం ఆనవాయితి. శిధిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని దేవస్థానం స్వాధీనం చేసుకున్న తరువాత దశల వారిగా అభివృద్ధి పరిచారు. నేడు ఈ ఆలయంవద్ద పలువురు పొంగళ్లు నిర్వహించుకోవటం జరుగుతుంది. ఈ నెల 23 శుక్రవారం ధ్వజారోహణంతో కార్యక్రమాలు ప్రారంభమౌతాయి. ఈ ఉత్సవాలకు సంబంధించి భారత పఠనానికి సంబంధించి నెల ముందు నుంచే దేవస్థానం ప్రచారం నిర్వహించేది. పోస్టర్లుముద్రించి వాడ వాడల్లో అతికించేవారు. అయితే ప్రస్తుతంఆలయ పాలనఅంతా సీక్రేట్‌గా మారింది.

**ఆలయ పాలకమండలి పర్యవేక్షణ:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించుటకు ప్రతి కార్యక్రమాలను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.ఈనేపధ్యంలో భక్తులతో మమేకమయ్యే కార్యక్రమాలు ధర్మరాజుల స్వామి ఉత్సవాలు కాబట్టి మూడు రోజులుగా చైర్మెన్ శ్రీనివాసులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.ఏర్పాట్లలో ఎక్కడా ఇబ్బంది లేకుండా వచ్చిన ప్రతిభక్తుడు సుదర్శనం చేసుకోవాలని ఈ మేరకు అధికారులు పర్యవేక్షించాలని సూచిస్తున్నారు.

**ఆలయ ఆవరణలో భారత పఠనం:**
నెల ముందు నుంచి ఇక్కడ భారత పఠనం నిర్వహించటం ఆనవాయితి ఈ నేపథ్యంలో భారత పఠనం ప్రతి రోజూ మధ్యాహ్నం జరుగుతుంది. ఇఒ బాధ్యతలు చేపట్టిన తరువాత ధర్మరాజుల స్వామి ఆలయంలో వస్తున్న రెండవ సంవత్సరం ఉత్సవాలు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించుటకు సిబ్బందిని ఆదేశిస్తున్నారు. ఏర్పాట్లును ఇప్పటికే ఆలయ ఇఒ ఇంజనీరింగ్ విభాగంతో కలసి సమీక్షించారు.ప్రతి ఏడాది వేసవి కాలంలో నిర్వహించే ఉత్సవాల్లో ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు,ఆడికృత్తిక మహోత్సవాలు ఎంతో ముఖ్యమైనవి. చుట్టు పక్కల గ్రామాలకుచెందిన భక్తులు వచ్చే ఉత్సవాలు కాబట్టి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా రంగస్థల కళాకారులచే భోగాతం కార్యక్రమాలు ఉంటాయి. చివరి నాలుగురోజులు ఉత్సవాలకు కనీసం రోజుకు 50వేల మంది భక్తులు పాల్గొంటారు. కాబట్టి ఇక్కడ ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని ఇఒ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద పూజారి దయానందం సూచనలతో ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించాలని గ్రామోత్సవం సుమారు 5కిలో మీటర్లు ఉంటుంది కాబట్టి సమయ పాలన ఎంతో అవసరమని ఇఒ ఆదేశించారు. ప్రతి రోజూ ఉదయం రాత్రి ఊరేగింపులను భక్తులు తిలకించే రీతిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కాగా ఆలయానికి వచ్చే భక్తులకు సుదర్శనం ఏర్పాటు చేయాలని సూచించారు. అర్జున తపస్సు,అలుగు కుంభాగ్రాన నిల్పుట, అగ్నిగుండం సందర్భంగా భక్తుల భద్రత దృష్ట్యా అదనపు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆ శాఖను కోరారు. పోలీసులతో పాటు సెక్యూరిటి, ఎస్‌పిఎఫ్ దళాలు జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రణాళిక సిద్ధం చేశారు. వేల మంది వచ్చే కార్యక్రమాల్లో వారి భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇఒ తన సిబ్బందిని సూచించారు.ఇప్పటికే ఇక్కడ ఏర్పాట్లులో అధికారులు తలమునకలై ఉన్నారు. పందిళ్లువేయటం, అగ్నిగుండంకుసున్నాలు వేయటం, రంగస్థల కళాకారులకు కోసం ప్రత్యేక వేదిక ముస్తాబు, ప్రసాదాల తయారికి ప్రత్యేక షెడ్డు పొంగళ్లు పెట్టుకోవటానికి ప్రత్యేక స్థలం ఏర్పాటు చేస్తున్నారు.

**కార్యక్రమ వివరాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో ఉత్సవాలకు సంబంధించి చిన్న ఆలయాల ఇన్‌చార్జి వెంకటస్వామి వివరించారు. ఈ నెల 23 సాయంత్రం 4 గంటలకు అంకురార్పణ, సాయంత్రం 5గంటలకు ధ్వజారోహణం, పాండవ,కౌరవ జననం, 24 పాండవ విద్యాభ్యాసం, 25న సాయంత్రం 6గంటలకు హిడింబాసుర వధ, 26 మత్స్య యంత్రచ్ఛేధనం, 27 రాత్రి 8గంటలకు ద్రౌపదీ కళ్యాణం, 28 రాజసూయాగం, 29 ద్రౌపదీ వస్త్రాపహరణం, 30 సాయంత్రం 4గంటలకు అర్జున తపస్సు, రాత్రి 12గంటలకు అలుగు కుంభాగ్రన నిలుపుట, జూలై 1న సాయంత్రం 7గంటలకు ఉ త్తర గోగ్రహణం, 2న ఉదయం దుర్యోధన, దుశ్శాసన వధ, అమ్మవారి కురులు ముడివేయుట, 11గంటలకు పూర్ణాహుతి, రాత్రి 7గంటలకు అగ్నిగుండం, 3 వసంతోత్సవం, 4న కుంభం, 5న పార్వేట ఉత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు.



## ఘనంగా ముగిసిన దుర్గాలమ్మ ఉత్సవాలు

11లో

## శ్రీ జగన్నాధ స్వామి వారి రధయాత్ర మహోత్సవ ప్రచార రథం ప్రారంభం

### దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి


11లో

## ఆర్థిక, ఆరోగ్య రంగాల్లో అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్

### తెలుగు రాష్ట్రం ప్రగతిని ధృవీకరిస్తున్న తాజా సర్వేలు : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు దూకిస్తున్నది దక్షినాది రాష్ట్రాలేనని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమిత్‌బ్ కాంత్ శుక్రవారం ఓ కార్యక్రమంలో చెప్పడం పాత వాస్తవాన్ని మరో సారి ధ్రువీకరించినట్టయిందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు సోషల్ మీడియాలో ఈ అంశానికి సంబంధించి బుధవారం రాసిన ఓ వ్యాసంలో పలు విషయాలు వెల్లడించారు. ఇండియాలో 7నుంచి 10శాతం వృద్ధి సాధించా లంటే దక్షిణాధి రాష్ట్రాలు ఇంకా మెరుగైన ప్రగతి సాధించాలని అన్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యస్థను శరవేగంతో పరిగెత్తిస్తున్నాయి ప్రధానంగా పది పన్నెండు రాష్ట్రాలు 10శాతం వృద్ధి రేటుతో ముందుకు పోవాలి. ఇతర రాష్ట్రాలూ వాటితో పాటు ప్రగతి పథంలో పయనిస్తే భారత ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుంది. అని అమితాబ్ మిగతా 11లో



# పట్టాలు తప్పిన గూడ్స్..

### అనకాపల్లి రూట్‌లో ప్రయాణించే పలు రైళ్ళు రద్దు... ఆలస్యంగా నడుస్తున్న మరికొన్ని రైళ్లు

జ్ఞానాపురం, జూన్ 12, ప్రభాతవార్త

ఇప్పుడు గూడ్స్ పట్టాలు తప్పింది. విశాఖ రావాల్సిన గూడ్స్ రైలు అనకాపల్లి తాడి వద్ద పట్టాలు తప్పడంతో ట్రాక్ బాగా దెబ్బతిన్నట్టు రైల్వే అదికారులు తెలిపారు. రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరి గూడ్స్ రైలు పునరుద్ధరణ పనులు చకచకా నిర్వహిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున 3.30గంటలకు తాడి వద్ద బొగ్గులోడ్‌తో ప్రయాణిస్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్ళాల్సిన పలు రైళ్లను వాల్తేరు డివిజన్ అదికారులు రద్దు చేశారు. మరికొన్ని రైళ్ల ఆలస్యంగా నడుస్తున్నట్టు అదికారులు తెలిపారు. జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు, విశాఖ-గుంటూరుల మద్య నడిచే సింహాద్రి ఎక్స్‌ప్రెస్, రత్నాచల్‌లు జూన్ 15వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్టు అదికారులు తెలిపారు. అలాగే విశాఖ నుంచి రాజమండ్రి, కాకినాడల మద్య నడిచే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. విశాఖ-సికింద్రాబాద్‌ల మద్య నడిచే మిగతా 11లో





# ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కృషి

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి




11లో

## పాడేరులో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం


11లో

## వైసీపీ పాలనలో విశాఖ అభివృద్ధి శూన్యం

### టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి శ్రీభరత్


11లో

# 16వ వార్డు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

### నగర మేయర్ గొలగాని, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ




11లో

# ఉదయం వేడి వర్షం... సాయంత్రం తేమ వర్షం...





తెల్లవారు జామున నుంచి సాయంకాలం వరకు వేడి వాతావరణం, ఇప్పడేమో ఆవేడికి, సముద్రం నుంచి వచ్చే తేమకి వర్షాలు మన విశాఖ నగరంలో ప్రస్తుతానికి విస్తరిస్తోంది. మరో 40 నిమిషాల పాటు ఈ వర్షాలు విశాఖ నగరంలోని అన్ని ప్రాంతాల్లో కొనసాగనుంది. అలాగే శ్రీకాకుళం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలను పడతాయని వాతావరణ శాఖ తెలిపారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## ఉత్తమ అధికారిగా ఎస్.రాయవరం తహశీల్దార్ శ్యామ్‌కుమార్


11లో

## డబ్బు కట్టలేదని వైద్యం నిలిపేయడంతో రోగి మృతి

### కేర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది నిర్వాకం -ఆందోళనకు దిగిన మృతుడి కుటుంబీకులు -నష్టపరిహారం కింద డబ్బు చెల్లింపుకు ఆసుపత్రి యాజమాన్యం అంగీకారం

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

కార్పొరేట్ అసుపత్రులకు ఆరోగ్య సేవలు కంటే ఆదాయ వనరుల పైనే శ్రద్ధ ఎక్కువడా ఉంటోంది నగరంలోని పలు కార్పొరేట్ల ఆసుపత్రిల తీరుతో ఆనేక మంది రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. కేవలం డబ్బుకే ప్రాధాన్యం ఇస్తున్న ఆసుపత్రులు వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై వీరు ఎన్ని ఫిర్యాదులు చేసిన ఆందోళనకు చేపట్టినా పట్టించుకునే నాధుడే కనిపిచడం లేదు దీంతో ఆసుపత్రిల దందా కొనసాగుతూనే ఉంది ఇప్పటిదాకా చికిత్స అందిస్తూ సర్జరీ కోసం డబ్బులు కట్టలేదన్న కారణంతో నగరంలోని వైద్యం చేయకపోవడంతో రోగి ప్రాణాలు విడిచారు. ఈసంఘటన నగరంలోని కేర్ ఆసుపత్రిలో జరిగింది. రోగి బంధువులు ఆందోళనకు దిగడంతో విషయం బుధవారం వెలుగులోకి వచ్చింది. దీంతో దిగివచ్చిన కేర్ అసుపత్రి యాజమాన్యం రోగి బంధువులకు నష్టపరిహారంగా డబ్బులు ఇవ్వడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన మిగతా 11లో

## రాయదుర్గ మెట్రోస్టేషన్ వద్ద అరుకువ్యాలీ కాఫీ షాపు ప్రారంభం

### ఏపి గిరిజన కార్పొరేషన్ చైర్‌పర్సన్ శోభస్వాతిరాణి




11లో

## విప్లవయోధుడు చేగువేరా 95వ జయంతి వేడుకలు

నక్కపల్లి, జూన్ 14 ప్రభాతవార్త



విప్లవ వేగుచుక్క చేగువేరా 95వ జయంతి సందర్భంగా నక్కపల్లి సిఐటియు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏపిరైతుసంఘం అనకాపల్లిజిల్లా ప్రధానకార్యదర్శి ఎంఅప్పలరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ విప్లవవేగుచుక్క చేగువేరా పేరులోనే ఉత్తేజం చైతన్యం ప్రవహిస్తుందని ఆయన పోరాటాల పురిటిబిడ్డ సాహసానికి మరోపేరు డాక్టర్ రచయిత కవి మేధావి, కమ్యూనిస్టు సైనిక వ్యాహకర్త మానవతావాది నేటితరానికి ఎంతో స్ఫూర్తి మార్గదర్శి చేగువేరా అని కొనియాడారు. నాఇల్లు నా ఊరు నాప్రాంతం అనేవారికి ఈప్రపంచమే నాది అన్న విశాలహృదయుడు చేగువేరా అని తెలిపారు. అర్జెంటీనా దేశంలో రొజారియో పట్టణంలో 1928జూన్ 14వతేదీన జన్మించారని క్యూబాలో పార్టీ అధికారంతలోనికి తీసుకురావడానికి ఎంతో కృషిచేసారని అన్నారు. కీలకమైన మంత్రి పదవులు చేపట్టి ఆపదవులకే వన్నె తెచ్చారని తెలిపారు. ప్రపంచంలో అసమానతలు రూపుమాపాలని పేదరికం లేని సమసమాజం రావాలని సామ్రాజ్యవాదం నశించాలని పోరాడిన యోదుడు చేగువేరా అని తెలిపారు. ఆయన ఆశయాలు సాధించడానికి యువకులు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో పిక్కిరాజు, పిక్కిరాము, తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఇఎపిసిఇటి టెస్టులో ఉత్తమ ర్యాంకులు

### సాధించిన శ్రీప్రకాష్ విద్యార్థులు

పాయకరావుపేటరూరల్, జూన్ 14 ప్రభాతవార్త



బుధవారం ప్రకటించిన ఇంజనీరింగ్ అగ్రికల్చరల్ ఫార్మసీ కామన్ ఎంట్రన్సు టెస్టు నందు పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యార్థులు ప్రతిభకనపరచి మంచి ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్బి భానుమూర్తి తెలిపారు. శ్రీప్రకాష్ సంస్థ విద్యార్థులు అగ్రికల్చరల్ అలాగే ఫార్మసీ విభాగంలో యు వెంకటేష్ 497వర్యాంకు, ఇంజనీరింగ్ విభాగంలో ఎస్సూర్యచరణ్ 767వ ర్యాంకు, ఎస్ ఆశోక్ 1258వ ర్యాంకుసాధించారని భానుమూర్తి తెలిపారు. మరో 23మంది విద్యార్థులు 10వేల లోపు ర్యాంకులు పొందినట్లు చెప్పారు. ప్రతిభకనపరచిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం సిహెచ్వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, విద్యార్థులు సిబ్బంది అభినందించారు.

## విద్యుత్ ఓవర్లోడ్.. ఎండతీవ్రతతో కాలిపోతున్న ట్రాన్స్ఫార్మర్లు

### గగ్గోలు పెడుతున్న విద్యుత్ వినియోగదారులు

పాయకరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త



ఒకప్రక్క విద్యుత్ ఓవర్లోడ్, మరోప్రక్క ఎండతీవ్రతతో పాయకరావుపేటలో అక్కడక్కడ కొన్ని ట్రానా స్ఫర్మర్లు కాలిపోతున్నాయి. దీంతో విద్యుత్ వినియోగదారులు నానాఅవస్థలు పడుతున్నారు. గతంలో పనిచేసిన విద్యుత్శాఖ అధికారులు ముందుజాగ్రత్తగా విద్యుత్ లోడ్కు తగ్గ ట్రానా స్ఫర్మర్లు వేయకపోవడం వల్లే ఈపరిస్థితి తలెత్తినట్లు తెలిసింది. చాలాప్రాంతాల్లో సింగిల్ ట్రానా స్ఫర్మర్లు వేసి విద్యుత్శాఖ అధికారులు చేతులు దులుపుకున్నారు. ఈట్రానా స్ఫర్మర్లు మీద కెపాసిటీకి మించి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం వల్ల ఈట్రానా స్ఫర్మర్లు ఎక్కడికక్కడే ప్రేలిపోతున్నాయి. అదేవిధంగా కొన్నిప్రాంతాలలో త్రీఫేస్ ట్రానా స్ఫర్మర్లు కూడా ఓవర్లోడ్ వల్ల కాలిపోతున్నాయి. ముందుపనిచేసిన విద్యుత్శాఖ అధికారులు విద్యుత్వినియోగదారులు వాడే లోడు అంచనావేయకపోవడమే ఇందుకు కారణంగా తెలిసింది. దీనికి తోడు పాత ఏసీలతో పాటు కొంతమంది ఇటీవల కొత్త ఏసీలు కూడా ఎండతీవ్రత తట్టుకోలేక బిగించారు. ఇవన్నీ అంచనావేయాల్సిన భాద్యత విద్యుత్శాఖ అధికారులదే. అలాచేసి ఉంటే విద్యుత్వినియోగదారులకు ఈరోజు ఈకష్టాలు వచ్చి ఉండేవికావు. 44నుండి 46డిగ్రీలవరకూ ప్రతిరోజూ ఉష్ణోగ్రత నమోదవుతుంది. ఈఎండవేడిమిని తట్టుకోలేక ప్రతిఒక్కరూ ఏసీలు ఉపయోగిస్తున్నారు. ఇలాంటి సమయంలో ట్రానా స్ఫర్మర్లు పేలిపోతే పిల్లాపాపలతో ఉన్నవారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్శాఖ ఏక అవకాశం ఉన్నంతలో విద్యుత్ సప్లై ఆగకుండా ట్రాన్స్ఫార్మర్లు ఎక్కువకెపాసిటీ వేస్తూ వినియోగదారులకు కొంతవరకూ కష్టాలు లేకుండా చేస్తున్నారు. ఇటీవల రాజుగారిబీడులో కొన్నిప్రాంతాలలో మూడురోజులపాటు ఎటువంటి ఏసీలు వేసుకోవద్దని విద్యుత్శాఖ అధికారి చెప్పారని కొంతమంది ఇంటింటికీ వచ్చి చెప్పడంతో ఆప్రాంతాలలో ఏసీలు ఆపివేసారు. దీనివల్ల ఆప్రాంతవాసులు మూడురోజులపాటు ఎండ ఎక్కువగా ఉండటంతో కొంతమంది ఏసీలు అలవాటు పడినవారు నానాఅవస్థలు పడ్డారు. కాగా ఆప్రాంతంలో కొత్తగా ట్రానా స్ఫర్మర్లు వేయడంతో వారికి కష్టాలు తప్పాయి. పాయకరావుపేట పట్టణ విద్యుత్ ఏఈను ప్రభాతవార్త విలేకరి కోరగా విద్యుత్ సప్లై విషయంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా తాము కృషిచేస్తున్నామని ఓవర్లోడ్ వల్ల అక్కడక్కడ ట్రాన్స్ఫార్మర్లు పోతుంటే కొత్తవి బిగిస్తున్నామని తమవంతు ప్రయత్నం తప్పకుండా చేస్తున్నామని ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని కోరారు. అదేవిధంగా పాయకరావుపేటలో నెలరోజులలోపు మొత్తం ట్రానా స్ఫర్మర్లు అన్నీ చెకేసి మొత్తం ప్రస్తుతం ఉన్న లోడ్కు తగ్గట్టుగా ట్రాన్స్ఫార్మర్లు బిగిస్తామని చెప్పారు. కాగా ఇది ఇలా ఉండగా పాయకరావుపేట గ్రామీణప్రాంతాల్లో ఓవర్లోడ్ వల్ల ట్రానా స్ఫర్మర్లు ఎక్కువగా పోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని గ్రామీణ విద్యుత్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. విద్యుత్శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాలపై పెద్దగా దృష్టి సారించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టిసారించాలని ఆప్రాంతవాసులు కోరుతున్నారు.

## పాయకరావుపేటలో అగ్గిని తలపిస్తున్న ఎండలు

### బుధవారం 45డిగ్రీలు కన్నా ఎక్కువ ఉష్ణోగ్రత నమోదైనట్లు అంచనా - ఎండదెబ్బకు అల్లాడిపోతున్న ముసలివాళ్ళు, చిన్నారులు

పాయకరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త



గతవారం రోజులుగా పాయకరావుపేట నియోజకవర్గంలో ఎండలు కుడిపి ఆరేస్తున్నాయి. అగ్నికీలలను తలపించేవిధంగా ఉన్న ఎండల వల్ల ముసలివాళ్ళు, చిన్నారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ముసిలివాళ్ళు ఇళ్ళల్లో ఉండలేక చెట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వచ్చి సేదతీర్చుకుంటున్నారు. గత 15ఏళ్ళమధ్యకాలంలో ఈస్థాయిలో ఎండలు ఎప్పుడూ చూడలేదని ప్రజలు అంటున్నారు. వరుసగా వారంరోజులపాటు 45డిగ్రీలపైబడి ఉష్ణోగ్రతలు నమోదవ్వడాని అంచనా వేయడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఈఎండలు ఇలాగే కొనసాగితే చాలామంది వడదెబ్బ బారిన పడే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఎండ తీవ్రతకు కరెంటు ట్రాన్స్ఫార్మర్లు సైతం కాలిపోతున్నాయి. ఎండ తీవ్రతతో బయట వేడిగాలి వేయడంతో ఉదయం 9గంటలు దాటితే చాలామంది ప్రజలు ఎండలకు బయపడి బైటకురాలేక ఇళ్ళల్లోనే ఉండిపోతున్నారు.

## ఎల్టి కోలనీ డ్రైనేజీల్లో మురికినీరు తోడించిన పంచాయితీ

**వార్త ప్రభావం**



పాయకరావుపేట, జూన్ 14 ప్రభాతవార్త

పాయకరావుపేట లింగాలకోలనీ డ్రైనేజీల్లో మురికినీరు నిలిచిపోయి కొన్ని లైన్లో మురికినీరు పొంగిపొర్లుతున్న విషయం తెలిసిందే. మురికిన్నివీదుల్లో డ్రైనేజ మురుకునీరు నిల్వ ఉంది. విపరీతమైన వాసన వెదజల్లుతుంది. ఈనేపథ్యంలో ఎల్టికోలనీ ప్రజలుపడుతున్న ఇబ్బందులను ప్రభాతవార్త డ్రైనేజీల్లో పొంగిపొర్లుతున్న మురికినీరు అనేకథనాన్ని ప్రజరించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన పంచాయితీ మోటార్ద్వారా మురికినీరు కాల్వలో పేరుకుపోయిన నీటిని తోడించారు. దీంతో కోలనీ ప్రజలు కొంత ఊపిరి పీల్చుకున్నారు. అయితే కోలనీని మొత్తం డ్రైనేజీల నీరు బైటకు వెళ్లే మార్గంకోసం 78లక్షల వ్యయంతో శంఖుస్థాపన చేసిన తరుణంలో డ్రైనేజీ నిర్మిస్తేనేగాని కోలనీ ప్రజలకు మోక్షం లభించదు. అంతవరకూ ఈకోలనీవాసులు పంచాయితీ మోటార్లద్వారా మురుకునీరు తోడకపోతే జీవితకాలం ఈమురుకు కంపు భరించాల్సిందే. ఇంతపెద్ద వ్యయంతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణపనులు చేయాలంటే ఎమ్మెల్యే గొల్లబాబూరావు పూనుకోవాల్సిందే. ఆయన పైస్థాయి అధికారులతో మాట్లాడి ఈమెయిన్ డ్రైనేజీ నిర్మాణపనులు పూర్తిచేస్తే ఎల్టికోలనీ ప్రజలకు ఆయన రుణపడి ఉంటారు.

## మతప్రచారానికెళ్లి తిరిగొస్తూ ఆటోబోల్తా..

### ఐదేళ్లబాలుడు మృతి-పలువురి పరిస్థితి విషమం -బాధితులను పరామర్శించిన రాష్ట్రట్రైకార్ డైరెక్టర్ సుమర్లసరస్వతి

కొయ్యూరు/చింతపల్లి, జూన్14, ప్రభాతవార్త



శాంతిశాంతి,సమాధానం కోసం మతప్రచారానికి వెళ్లి తిరిగొస్తున్న ఆ కుటుంబాల్లో అశాంతి మిగిలింది. ఆటోబోల్తాపడి అభంశుభం ఎరగని ఐదేళ్లబాలుడు అక్కడిక్కడే మృతిచెందగా, పలువురు తీవ్రగాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఈ రోడ్డుప్రమాదసంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కొండగోకిరి పంచాయితీ, కొండగోకిరి గ్రామానికి చెందిన కొంతమంది ఎపి39 ఐఎస్ 1020 నెంబరుగల ఆటోలో చింతపల్లి మండలంలోని పలుగ్రామాల్లో మతప్రచారానికి వెళ్లి మంగళవారం రాత్రి తిరిగి స్వగ్రామం తిరిగివస్తుండగా, చింతపల్లిమండలం, ఎర్రబొమ్మల పంచాయితీ, తెప్పలమామిడి గ్రామందాటాక ఘాట్రోడ్డులో ఆటో బ్రేక్



ఫెయిల్ కావడంతో అదుపుతప్పి రోడ్డుప్రక్కలోయలోనికి దూసుకుపోయి పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలోని సాతా విశాల్తేజ(5) అక్కడిక్కడే మృతిచెందగా, కుడుముల వెంకటలక్ష్మి, రాటా రాజుబాబు, కుడుములపాపాయమ్మ, కుడుములకుమారి, కసిపల్లి అనూష, కసిపల్లి నూకరత్నం తీవ్రగాయాలపాలయ్యారు. వీరిలో కుడుములవెంకటలక్ష్మి, రాటారాజుబాబు, కుడుములపాపాయమ్మ నర్సీపట్నం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతుండగా, కుడుముల కుమారి, కసిపల్లిఅనూష, కసిపల్లి నూకరత్నం లను విశాఖపట్నం కెజిహెచ్ తరలించారు. కాగా విషయం తెలుసుకున్న రాష్ట్రట్రైకార్ డైరెక్టర్ సుమర్లసరస్వతి,రామకృష్ణ దంపతులు, సర్పంచ్లఫోరం అధ్యక్షుడు రేగం ముసిలినాయుడు, వైసిపినేత రామరాజు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికివెళ్లి బాధితులను పరామర్శించారు. విషయాన్ని ఫోన్ద్వారా పాడేరు ఐటిడిఎపిఓ అభిషేక్ దృష్టికి తీసుకెళ్లారు. గాయపడినవారికి మెరుగైన వైద్యంఅందేలా చర్యలు తీసుకోవడంతోపాటు, ఏరియా ఆసుపత్రిలో ఎస్టీసెల్ ఏర్పాటుచేయాలని పిఒను కోరారు. ఈ విషయమై పిఓ సానుకూలంగా స్పందించినట్టు ట్రైకార్ రాష్ట్రడైరెక్టర్ సుమర్ల సరస్వతి తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ఆటోప్రమాదసంఘటనతో కొండగోకిరిలో విషాధఛాయలు అలముకున్నాయి.

## సచివాలయ సిబ్బంది రోజువారీ హాజరు తప్పనిసరి

### బూదరాళ్లసచివాలయాన్ని తనిఖీచేసిన ఎంపిడిఓ లాలంసీతయ్య

కొయ్యూరు, జూన్14, ప్రభాతవార్త



జిల్లాకలెక్టర్ సచివాలయసిబ్బంది విధిగా ప్రతిరోజూ హాజరు నమోదుచేసుకోవాలని ఎంపిడిఓ లాలంసీతయ్య సూచించారు. బుధవారం మండలంలోని మారుమూల బూదరాళ్ల గ్రామసచివాలయాన్ని ఆయన ఇఒపిఆర్డీ ఆర్పి నాయుడుతో కలిసి సందర్శించి తనిఖీచేసారు. ఈ సంధర్భంగా ఎంపిడిఓసీతయ్య స్థానిక సచివాలయ సిబ్బంది పనితీరును ఆరాతీసారు. అలాగే జననదృవపత్రాల జారీప్రక్రియ, 5రిజిష్టర్ల నిర్వహణ, ఎస్డిజిసర్వే, వైఎస్ఆర్బీమా ఇకెవైసినమోదు తదితర ప్రక్రియలను సమర్ధవంతంగానూ వేగవంతంగానూ పూర్తి చేయాలని ఎంపిడిఓ లాలంసీతయ్య సూచించారు. కార్యక్రమంలో పలువురు సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ప్రచారం

చోడవరం, జూన్ 14, ప్రభాతవార్త



ఈ నెల 18న అనకాపల్లిలో రోటరీ కల్యాణ మండపలంలో జరగబోయే రైతు కూలి సంఘం జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ సంఘం కార్యకర్తలు, నాయకులు ఆధ్వర్యంలో చోడవరంలో విస్తృత ప్రచారం చేశారు. ఎడ్లవీధి, అన్నవరం, పాలకేంద్రాల వద్ద పేద ప్రజల్లోనూ. వినాయకుడి గుడి దగ్గర భవన నిర్మాణ కార్మికులకు రైతు బజార్లో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కొత్తూరు జంక్షన్ వరకు చిల్లర రిటైల్ వ్యాపారస్తుల మధ్య గ్రామ పురవీధుల్లో ప్రచారం చేశారు. ప్రజలందరికి కరపత్రాలు పంచుతూ మహాసభను విజయవంతం చేయాలని సహాయ సహకారాలును అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో రైతుల భూమి, సాగునీటి సమస్యల పరిష్కారానికై షుగర్ ఫ్యాక్టరీల పరిరక్షణకై పాడి రైతుల గిట్టుబాటు ధరలు పెరుగుతున్న వలసలు నిరుద్యోగ సమస్యలు పేదల ఇళ్ల వివాహిత సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ వమాసభ చర్చిస్తుందన్నారు. ప్రచార కార్యక్రమంలో రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహనరావు, మాట్లాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓ లక్ష్మీకుమారి, ఎన్వైఎస్ నాయకులు ఎస్.భాస్కరరావు, ఏఐఎఫ్టీయు నాయకులు అయితిరెడ్డి అప్పలనాయుడు, సంఘీభావంగా పాల్గొన్నారు. ఇంకా సంఘం కమిటీ సభ్యులు పైలా రమేష్, కంబూరి కల్పన, రెడ్డి లక్ష్మీ, కిళ్ళి దేముళ్లు అనపర్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకే నా జీవితం అంకితం

### పినబోయిన అప్పారావు



చోడవరం, జూన్ 14, ప్రభాతవార్త

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన పిపబోయిన అప్పారావు యాదవ్ను బీసీ సంఘాలు పలు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా పినబోయిన అప్పారావు యాదవ్ను ఘనంగా సన్మానించారు. చోడవరం శ్రీకాంత్ కల్యాణ మండపంలో నిన్న రాత్రి జరిగిన అభినందన సభలో అప్పారావు మాట్లాడుతూ నా జీవితం ప్రజాసేవకే అంకితమని ఇప్పటికే యాదవ సంఘంలోని బీసీ సంఘాల్లో నిరంతరం పనిచేస్తూ ప్రజలకు ఉపయోగపడే కార ్యక్రమాలు ఎన్నో చేశానని వారి కష్టాల్లో భాగస్వామ్యం అయ్యానని వారి గుండెల్లో స్థానం కల్పించుకున్నానని ఈ జీవితానికి ఇది చాలని జీవితం వున్నంతవరకు ప్రజాసేవకే నా జీవితం అంకితమని ఎంతో భావోద్వేగంతో అప్పారావు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న ఆల్ ఇండియా బీసీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం వున్న అప్పారావు యాదవ్ సేవలను కొనియాడారు. అనంతరం బీసీ రాష్ట్ర కమిటీ సూచన మేరకు అప్పారావు యాదవ్ను ఆల్ ఇండియా బీసీ అసోసియేషన్ రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేస్తున్నట్టు నియామక పత్రం అంజేశారు. అనంతరం ఆలిండియా బీసీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఇన్చార్జి ఆడారి కుమారస్వామి మాట్లాడుతూ గతంలో అప్పారావు అనేక బీసీ ఉద్యమాల్లో కార్యక్రమాల్లో పాల్గొన్నామని అప్పరావు ఎందరికో ఆదర్శమవంతులని భవిష్యత్లో అనేక బీసీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆశిస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అప్పారావు యాదవ్ను ఘనంగా సత్కరించారు. జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి మండేలా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ యావుల కృషికి అప్పారావు ఎంతగానో కృషి చేశారని ఈ కమిటీలో అప్పారావు వుండటం మేము అదృష్టంగా భావిస్తునా ్నమన్నారు. కార్యక్రమంలో వివిధ వర్గాల ముఖ్య నేతలు చోడవరం జెడ్పీటీసీ సభ ్యలు శ్రీకాంత్, ఏఆర్జీశర్మ, బీజేపీ నేత, ఈరో ్ల శ్రీరామ్ మూర్తి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొల్లి శ్రీనివాసరావు టీడీపీ లీగల్ సెల్ అనుబోజి, జగన్నాధరావు, బీసీ నేత గాడి అప్పారావు, సర్పంచ్ గాడి కాసులమ్మ ఎంపీపీ వేచలపు ప్రకాశ, ఎస్సీ సేత నాగరాజ్, రిటైర్డ్ ఎంపీడీవో రమణ, బీసీ పేత పల్లా రాజేశ్వరరావు, పాము రాజు యాదవ్, వియ్యపు భూలోక నాయుడు, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి శ్రీను, యూత్ లీడర్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఎంసెట్లో 33వ ర్యాంక్

చోడవరం, జూన్ 14, ప్రభాతవార్త



ఎంసెట్లో 33వ ర్యాంక్ సాధించిన మాడుగుల మండలం కేజేపురానికి చెందిన కాళ్ల చిన అప్పలనాయుడు ఉదయశ్రీ దంపతులు కుమారుడు కాళ్ల లక్ష్మీసూర్య ఏపీలో ఎంసెట్ 33వ ర్యాంక్ సాధించి వున్నతమైన స్థానాన్ని సాధించినందుకు గ్రామంలో అంతా అభినందనలు తెలియజేశారు.

## రెండు లీటర్లు సారాతో వ్యక్తి అరెస్టు

గొలుగొండ జూన్ 14, ప్రభాతవార్త

కృష్ణాదేవిపట పోలీస్ స్టేషన్ పరిధిలో రత్నంపేట సెంటర్లో నాటు సారాతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. సిబ్బంది తనిఖీలు చేస్తున్న సమయంలో కోయ్యూరు మండలం రత్నంపేట గ్రామనికి చెందిన ఎల్ దేముడును అదుపులోకి తీసుకోని అతని వద్ద ఉన్న సారాను సా ్వదీనం చేసుకున్నామన్నారు. కేసునమెదు చేసి రిమండ్కు తరలించామన్నారు. సిబ్బంది పాల్గోన్నారు.

## విద్యాకానుక కిట్లు పంపిణీ

చోడవరం, జూన్ 14, ప్రభాతవార్త



చోడవరం మండలం గవరవరం ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చప్పగడ్డ మాణిక్యం, ఉప సర్పంచ్ పతివాడ అప్పారావు పాఠశాల కమిటీ చైర్మన్ చప్పగడ్డ అప్పలనాయుడు, వైస్చైర్మన్ గుమల్ల పావన, ఎంపీటీసీ పీ.శ్రీను, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జగనన్న విద్యాకానుక గురించి వివరించారు. ఉపసర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయుల ఖర్చు పెడుతుందని తెలిపారు. పాఠశాల చైర్మన్ అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తన్న సంక్షేమ పథకాలను విద్యార ఉథలకు సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు శంకర్, మోహన్, రమణి, సుహాసినికృప, వసంత మహాలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

చోడవరం, జూన్ 14, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలల చోడవరంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం ఆవశ్యకతను కళాశాల విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రామచంద్రరావు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ దిశా నిర్దేశాల మేరకు రక్తల మరియు ప్లాస్మా తరచుగా దానం చేసి మానవాళికి సహాయ పడగలరని దానుడితో విద్యార్థులందరికీ స్థానిక సాయి లాబ్స్ నిపుణులు ఆధ్వర్యంలో జాతీయ సేవా శిబిరం 1,2,3 వారి సహకారంతో విద్యార్థులకు రక్తల గ్రూపింగ్ నిర్వహించారు. అకాడమిక్ కోఆర్డినేషన్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని సమాజంలో ప్రతి ఒక్కరు గుర్తెరిగి వుండాలని రక ్తదానం చేయడం వలన ఎటువంటి అపోహాలు నమ్మవద్దన్నారు. కార్యక్రమం దేశానికి భావి తరాలకు గుర్తించే విధంగా విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.కిరణ్కుమార్, ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ జిలక్ష్మీ, పి.పచ్చమ్మ, మాత్యాశ్రీ, రవిరాణ, మల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విధ్యాకానుక కిట్లు పంపిణీ

గొలుగొండ జూన్ 14, ప్రభాతవార్త



పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అదించాలనే కృషితో రాష్ట్ర ప్రభుత ్వం విద్యార్థులు విథ్యాకానుకు కిట్లు ఉచితంగా అదిస్తుదని ఎఎల్ పురం సర్పంచ్ లోచుల సుజాత, ఎంపిపి గజ్జలపు మణికుమారి అన్నారు. ఎఎల్పురం హైస్కూల్లో విద్యార్థులు విద్యాకానుక కిట్లును పంపినీ చేసారు. ప్రతీ పేదవిద్యార్థి ఉన్నత విద్యను అందుకునేలా ప్రభుత్వం పాఠశాలు ప్రాంభం నాడే కిట్లు సరఫరా చేసిదన్నారు. ప్రభుత్వం అశం అందరికీ విద్యా అనే నినాదంతో ముందుకు వెళుతూ అన్నివిధాల ప్రోత్సహిస్తుదన్నారు. ప్రవేటు పాఠశాలలకు ధీటుగా నాడు-నేడు పథకంలో పాఠశాలలు దునీకరించి అత్యుత్తమ సౌకర్యాలు సమకూర్చుదన్నారు. విధ్యలో ఉన్నతమైన మార్పుకు విద్యార్థులు పోటీపడాలని ప్రతీ విద్యార్థి మత ప్రతిభను పరిక్షించుకోని తోటి విద్యార్థులతో పోటీపడాలన్నారు. గడచిన నాల్గు సంవత్సరాలుగా విధ్యా సంవత్సరం ప్రాంభంలోనే విధ్యాదీవెన కిట్లు అదిస్తువస్తున్నారని తెలిపారు. మఖ్యమంత్రి చేస్తున్న కృషికి ఉపాధ్యాయులు చేయూతను అదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధాన ఉపాధ్యాయులు వంటాకుల సూర్యనారాయణ, విధ్యాకమిటీ చైర్మెన్ రుత్తల రామలక్ష్మీ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## దిశా యాప్తో మారనున్న మహిళల దిశ

### స్పెషల్డ్రైవ్లో కొయ్యూరు ఎస్ఐ రాజారావు



కొయ్యూరు, జూన్14, ప్రభాతవార్త

ప్రజలకు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనే సమస్యల సత్వరపరిష్కారనిమిత్తం పోలీసులు అతిత్వరగా స్పందించే వీలున్న దిశాయాప్పై ప్రతీఒక్కరూ అవగాహన కలిగియుండాలని, ప్రతీఒక్కరు ఈ యాప్ను తమ స్మార్ట్ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని, సద్వినియోగపర్చుకోవాలని కొయ్యూరు ఎస్ఐ రాజారావు కోరారు. బుధవారం దిశయాప్పై మండలంలోని పలుగ్రామాల్లో కొయ్యూరు పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేకడ్రైవ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా పలుగ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో తారసపడిన మహిళలకు దిశాయాప్ యొక్క ప్రాముఖ్యతను, అవసరతను, లక్ష్యాన్ని వివరించిన పోలీసులు, యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని, అత్యవసర సమయాల్లో పోలీసుసత్వరసాయం కోసం సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయనిర్మాణానికై శంఖుస్థాపన

కొయ్యూరు, జూన్14, ప్రభాతవార్త



మండలంలోని చీడిపాలెం పంచాయితీ కాకరపాడులో తిరుమలతిరుపతిదేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ వైభవలక్ష్మీ సమేతా కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించి శంఖుస్థాపన చేసారు. టిటిడి దేవస్థానం శ్రీవాణిట్రస్టు ఆధ్వర్యంలో ఏజన్సీప్రాంతంలో మంజూరైన ఆలయాలను ఎండోమెంట్ డిఇఇ సైదా పర్యవేక్షణలో ఈ ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులోభాగంగా కాకరపాడులో గ్రామస్థుల సమక్షంలో శంఖుస్థాపన ఆధ్యాత్మికంగా అంగరంగవైభవంగా సాగింది. గ్రామానికిచెందిన ధన్యంరాజు శ్రీరామచంద్రమూర్తిశర్మ, నాగలక్ష్మిసత్యవాణి దంపతులచే వేదపండితులు మణిబాబుశర్మ శంఖుస్థాపన మహోత్సవకార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ శంఖుస్థాపన మహోత్సవంలో గ్రామపెద్దలు, ఆలయకమిటి ప్రతినిధులు, కాకరపాడు,బోయపాడు ప్రజలు పాల్గొని తిలకించారు.

## నూతన యంపిడిఓను కలిసిన సచివాలయ ఉద్యోగులు

రాజవొమ్మంగి, జూన్ 14, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి యంపిడిఓగా ఎల్.యాదగిరేశ్వరరావు బుధవారం విధుల్లోకి చేరారు. నూతన యంపిడిఓను సచివాలయ ఉద్యోగులు సంఘ సభ్యులు కలిసి పుష్పగుచ్చాలని ఇచ్చి పరిచయం చేసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో సచివాలయ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కా రమేష్బాబు, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ సోముల కిషోర్కుమార్, మండల ట్రెజరర్ దంతులూరి సాయి, మండల సచివాలయ ఉద్యోగులు రామరాజు, శ్రీనివాస్, కోటేశ్వరరావు. నాని, ప్రవీణ్, సింహాద్రి, ప్రదీఫ్, అనురేష్, శ్రీను, నవీన్, వర్మ పాల్గొన్నారు.

## విద్యుత్షాక్కు రెండు ఎద్దులు, రెండు గేదెలు మృతి

రాజవొమ్మంగి, జూన్ 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామశివారున చౌదరి మకాలు వెనుక విద్యుత్ తెగిపడటంతో ఆషాక్కు రెండు గేదెలు, రెండు ఎద్ధులు చనిపోయాయి. విద్యుత్షాక్ వల్లే చనిపోయినట్లు పశువైద్యాధికారి డా.తరుణ్ తెలిపారు. విద్యుత్ షాక్తో చనిపోయిన గేదెలు రెండు జెడ్డంగి గ్రామానికి చెందిన కొంగర బాబ్జీదొర, రెండు ఎద్దులు సింగంపల్లి గ్రామానికి చెందిన ఎల్లెం సత్యనారాయణగా గుర్తించారు. పోస్టుమార్టమ్ చేసామని వైద్యాధికారి అన్నారు. ఈకార్యక్రమంలో ఎల్యస్పి అనుసూరి లక్ష్మణరావు, తంటికొండ సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ సోముల కిషోర్కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

రాజవొమ్మంగి, జూన్ 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ గింజర్తి గ్రామసమీపంలో కుక్కల దాడికి చుక్కల దుప్పి చనిపోయింది. కుక్కలదాడితో బాటు ఆందోళనకు గురై చనిపొయినట్లు పశువైద్యాధికారి డా.తరుణ్ తెలిపారని రేంజర్ మడకం అబ్బాయిదొర తెలిపారు. పశువైద్యాధికారి పోస్టుమార్టమ్ అనంతరం దహనం చేయడం జరిగిందని రేంజర్ అన్నారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు సుబ్బయ్యమ్మ, డి.యన్.ఎన్మూర్తి, బీట్ ఆఫీసర్లు, బేస్క్యాంపు సిబ్బంది, పశువైద్య సహాయకులు సోముల కిషోర్కుమార్ పాల్గొన్నారు.

## పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త



ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం పోర్టు ఆథారిటీ ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిలో రక్తదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా రక్తదాత్ అమృత్ మహోత్సవ్ పేరుతో ఈ కార్యక్రమాన్ని బుదవారం ఏర్పాటు చేశారు. పోర్టు డిప్యూటీ చైరమన్ దుర్గేష్ కుమార్ దూబె ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తరచుగా రక్తదానం చేసే దాతలను గుర్తించి వారిని పోర్టు అధికారులు ఘనంగా సత్కరించారు. పోర్టులోని అన్ని విభాగాలలో రక్తదానంపై ప్రమాణం చేశారు. పోర్టు ఆసుపత్రిలో 35యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పోర్టు డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యవతను వివరించారు. అంతేకాక స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వాలంటీర్లను ఆయన అభినందించారు. రక్తదానం చేయడం వల్ల అది అత్యవసరంగా అవసరమైన రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని డిప్యూటీ చైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ఆయన ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పోర్టు చీఫ్ మెడిలక్ అధికారి డా.ఉషాదేవి, విభాగాధిపతులు, సీఐఎస్ఎఫ్ కామాండెంట్ గోల్టెన్ జూబ్లీ ఆసుపత్రి సిబ్బంది ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్లాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన జోల్వ్ యుఎస్‌లో చదువుతున్న విద్యార్థులకు నిధులు



విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

విదేశి విద్యార్థులకు సరిహద్దులకు ఆవల ఆర్థిక సేవలు ఉత్పత్తులను సరమైన ధరలలో అందించే గ్లోబల్ బ్యాంక్ అయిన జోల్వ్ నేడు తన స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ను ప్రకటించింది. ఈ 50వేల స్కాలర్‌షిప్ ఫండ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎంపిక చేసిన 10మంది గ్లోబల్ స్కాలర్‌లకు వితరణ చేస్తారు.దరఖాస్తులు 15ఏప్రిల్ 2023 నుంచి అందుబాటులో కి రాగా 30జూన్ ముగుస్తాయి ఫలితాలు ఆగస్టు 1 నుంచి 15వ తేదీ మధ్య ప్రకటిస్తారు.జోల్వ్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ నాయకులను గుర్తించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. స్కాలర్‌షిప్ లు కేవలం ట్యూషన్ ఫీజులకు మాత్రమే పరిమితం కాకుండా విద్యార్థులు తమ అవసరాలకు అనుగుణంగా ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు భారతదేశానికి చెందిన 20శాతం అంతర్జాతీయ విద్యార్థులతో జోల్వ్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ భారతదేశం నుంచి విద్యార్థులకు ఇది అద్భుతమైన అవకాశాన్ని అందిస్తోంది.ఈనేపథ్యంలో జోల్వ్ వ్యవస్థాపకుడు రఘునందన్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ప్రకటించడం నాకు చాలా ఆనందాన్ని ఇస్తుంది. విద్యకు సరిహద్దులు లేవని మా గ్లోబల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తూ యునైటెడ్ స్టేట్స్‌లో తమ కలలను నేరవేర్చుకోవాలని కోరారు. ప్రపంచాన్ని సానుకూలంగా ప్రభావితం చేయడానికి మేము మార్గాన్ని సులభతరం చేస్తాము అని వివరించారు.

## అన్న ఆదుకున్నాడన్నా...

### -గడపగడపలో జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు



అనకాపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అనేక పథకాలు ద్వారా లక్షలాదిమంది లబ్ధి పొందుతున్నారు. లబ్దిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి తమకు లబ్ధి చేకూరడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు చెప్పాలనుకున్నా చెప్పలేరు కానీ అనకాపల్లిలో ఓ మహిళకు తనను ఆదుకున్న ప్రభుత్వానికి అందుకు సహకరించిన మంత్రి అమర్నాథ్‌కు కృతజ్ఞతలు చెప్పే అవకాశం లబించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి పట్టనంలోని 82వ వార్డు శారద కాలనీలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కార్పొరేటర్ మందపాటి సునీత, వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానికిరామరాజు ఆధ్వర్యంలో జరిగింది. గడపగడకు ఆయన వెళుతున్న సయయంలో ఎన్ సువర్ణ కృతజ్ఞతా భావంతో మంత్రి అమర్నాథ్ వద్దకు వచ్చారు. ఆమె చాలా కాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్నారు వైద్య సహాయం తీసుకునేందుకే ఇబ్బంది పడుతున్న ఆమెకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని డాక్టర్లు చెప్పారు. ఇందుకు అయ్యే ఖర్చు కోసం ఆమె చేయని ప్రయత్నాలు లేవు అందరూ చేతులెత్తేసిన సమయంలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఆమెకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయడానికి ప్రభుత్వ పెద్దలు ముందుకు వచ్చారు. సుమారు లక్ష ఎనభైవేల రూపాయల ఖర్చులు ప్రభుత్వమే భరించి సువర్ణకు ఆపరేషన్ చేయించి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆమెకు మళ్ళీ ప్రాణం పోసింది. ఇది ఆమె గుర్తుంచుకొని బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి అమర్నాథ్ సువర్ణ ఇంటికి వెళ్లినప్పుడు ప్రభుత్వానికి చేసిన సహాయాన్ని మంత్రి చెప్పి తన ప్రాణం నిలబెట్టినమీకు మీ ప్రభుత్వానికి తాను ఎప్పుడు మద్దతుగా నిలుస్తానని చెప్పుకున్నారు. ఇదిలా ఉండగా గురువారం అనకాపల్లి శారద కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారులు స్థానిక ప్రజలు ఎంతో సంతోషంగా కనిపించారు. ఈ ప్రాంతంలో చాలా కాలంగా అపరిష్కరం అయినందున అన్ని రకాలుగా ప్రభుత్వం వారిని ఆదుకోవడం పట్ల మంత్రి అమర్నాథ్ ముందుకు వచ్చిహర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఈ కాలనీలో సుమారు 50లక్షల రూపాయలతో నిర్మించనున్న కల్వర్టట్లు కాలువలు, నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాధికులు ఉద్యోగులు, వ్యాపారవేత్తలు నివసించే ప్రాంతంలోగతంలో 50లక్షల రూపాయలతో రోడ్లు కాలువలు నిర్మాణం చేపట్టామని ఇప్పుడు కూడా మరో 50లక్షల రూపాలయలతో అవి నిర్మాణం చేపడుతున్నామని తెలియజేశారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లినపుడు లబ్ధిదారులు వారు పొందిన లబ్ధి గురించి తనకు చెప్పి ఆనందిస్తున్నారని వివరించారు. అనకాపల్లి పట్టణంలో మరిన్ని మౌలిక సదుపాయలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెపారు. ఇప్పటికే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అనకాపల్లి ప్రజలు సహాయ సహకారాలు అందిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కూడా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావల్సిన బాధ్యత ప్రజలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆమెకు మళ్ళీ ప్రాణం పోసింది.

## ప్రసన్నకుమార్ ఏయూ డాక్టరేట్

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయం బోటనీ విభాగపు పరిశోధక విద్యార్థి మల్లారపు విజయవెంకట ప్రసన్న కుమార్‌కి వర్సిటీ డాక్టరేట్ లభించింది.ఈ మేరకు మంగళవారం ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా దృవీకరణ పత్రం అందుకున్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ ప్రొఫెసర్ ఆచార్య బి సుజాత పర్యవేక్షణలో ఆయన పరిశోధనలు సాగాయి ఎఫెక్ట్స్ ఆఫ్ కాడ్మియమ్ ఆన్ కజానస్ కజాన్ సోర్గమ్ బై కోలార్ (సీ3అండ సీ 4) ఇన్ అండ్ ఎరౌండ్ ది అగ్రికల్చరల్ ఫీల్డ్స్ ఆఫ్ విశాఖపట్నం, అండ్ ఇట్స్ కంపరేటివ్ రెసాపన్స్ ఇన్ ఫిజియోలాజికల్ బయోటెమికల్ అల్ట్రా స్ట్రక్చరల్ అండ్ మాలిక్యులర్ స్టడీస్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను కుమార్ డాక్టరేట్ పొందారు. ఈసందర్భంగా ఆయన కు పలువురు పరిశోధకులు అభినందనలు తెలిపారు.

## పదో తరగతి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు పంపిణి

జగదాంబ, జూన్ 14, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో సత్యశ్రీ స్టడీసర్కిల్ ఎండి వాసు మాస్టర్ సహకారం తో వివేకానంద సంస్థ విద్యార్థులు ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అయిన సందర్భంగా, వివేకానంద సంస్థ నిర్వహించిన భగవద్గీత అధ్యాయనం సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా వివేకానంద సంస్థ గౌరవఅధ్యఉలు డాక్టర్ సిఎంఎ జహీర్‌అహ్మద్, యువనాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ, వైఎస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొండరాజీవ్‌గాంధీ, కొన్ని సంవత్సరాలుగా ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన సత్యశ్రీ ట్యూషన్ సెంటర్ అధినేత సి.వాసుమాస్టర్‌కు గనసన్మానం చేసారు. ఈ సందర్భంగా ప్రముఖులు వేసవిసెలవుల్లో సమ్మర్‌కాంపులు పెట్టి, వివేకానంద సంస్థ భగవద్గీత అధ్యయనం నిర్వహించడంచాలా గొప్పవిషయమన్నారు. సంస్థ విద్యార్థుల కోసం చేస్తున్న నిరంతర కృషికి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కుమార్, సత్తిబాబు, అప్పలకొండ, సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీసత్తెమ్మ తల్లి దివ్య దర్శనం



జగదాంబ, జూన్ 14, ప్రభాతవార్త

అరకు ఘాట్‌రోడ్డు ప్రారంభంలోనే మొట్టమొదట కాశీపట్నం ప్రాంతం మొదలవుతుంది. అక్కడే ప్రసిద్ధిగాంచి చరిత్రకెక్కిన సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయం ఉంది. ఘాట్‌రోడ్డు ద్వారా అరకు వెళేళవారు తప్పనిసరిగా అక్కడ అమ్మవారిని దర్శించుకుని అనంతరం అరకు వెళతారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త తన ప్రయాణంలో భాగంగా బుధవారం సత్తెమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని ఆ తల్లి అనుగ్రహంతో అందరూ క్షేమంగా ఉండాలని ప్రార్థించారు.

## సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ

గాజువాక, జూన్14, ప్రభాతవార్త.



పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డు త్రినాథపురం దుర్గానగర్ జీవీఎంసీ ప్రైమరీ స్కూల్‌లో దుర్గా గణేష్ ఫ్రెండ్స్ (డీజీఎఫ్) హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త వ్యవస్థాపక అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆర్ధిక సహాయంతో సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ జరిగింది. స్కూల్ పిల్లలు స్థానిక పెద్దలుమురళి, నాగరాజు, రవి, కుమార్ సత్యనారాయణ, నరసింహారావు, గంగాధర్, బైరాగి, రమణ, రెడ్డి, యూత్ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదానం చేస్తున్న 'ప్రాణదాత జవహర్' -119సార్లు రక్తదానం

జగదాంబ, జూన్ 14, ప్రభాతవార్త



ఆపదలో ఉన్నవారికి, ప్రమాదంలో గాయపడి రక్తం అవసరమైన వారికి ఆ సమయంలో దేవుడిలా రక్తదానంచేసే వారుంటే బాగున్ను,తమ రక్తం అవతలివారికి ఎంతవరకు సహకరిస్తుందని వారికి రక్తదానంచేయడం ద్వారా వారి ప్రాణాలకు ఆపద కల్గకుండా రక్తదానం చేసి ప్రాణదానం చేయాలన్న దృడ సంకల్పంతోనే ఆర్కేటౌన్‌షిప్‌లో విధులునిర్వహిస్తు , వాసవిక్లబ్ తదితర సంఘసేవా సంస్థల ద్వారా ఎన్నో సేవాకార్యక్రమాల్లో పాల్గొంటు ఆర్థిక సహాయం చేయడం, ప్రమాదాల్లో ఉన్న వారికి రక్తదానం చేయడం ఒక అలవాటుగా చేసుకుని పది మందికి సహాయపడుతున్న జవహర్ అభినందనీయులు. ముఖ్యంగా చెప్పుకోదగ్గ విషయమేమంటే జవహర్. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాత జవహర్ మాట్లాడుతూ ఇప్పటికి 119 సార్లు రక్తదానం చేసి ఎంతో మంది చేత అభినందనలు, అవార్డులు, సన్మానాలు పొందారు. ఒకరోజు ఉదయం ఒక కానిస్టేబుల్ భార్య నిండు గర్భిణీగా ఉండి ఆమె బాత్‌రూమ్‌ట జారి పడిపోయి చాలా రక్తస్రావం జరిగి ప్రమాదంలో చిక్కుకుని ఆందోళన చెందుతున్న సమయంలో 0ప్లస వి పాజిటివ్ గ్రూపు రక్తం గురించి అవసరం అయ్యింది.ఆ సందర్భంగా తాను గర్భిణీస్త్రీకి రక్తదానంచేసి సహకరించడంతో ఆమె వెంటనే తేరుకుంది. ఆ సందర్భంగా ఆ కుటుంబంలో చూసిన సంతోషం అంతా ఇంతా కాదు. వెంటనే వారంతా జవహర్‌ను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సంఘటనల్లో సహాయపడిన జవహర్ విశేషాలు ఎన్నో ఉన్నాయి.మరో సంఘటనగా నా చిన్ననాటి మిత్రుని తల్లికి నలుగురు కుమారులు, ఆ తల్లికి గర్భాశయం తొలగించడానికి ఆపరేషన్ చేయాల్సి వచ్చింది.అయితే ఆమెకు రక్తం అవసరమైనా ఆమె నలుగురు కుమారులు ఏ ఒక్కరి రక్తం సరైంది కాదని పరీక్షల్లో తేలింది. ఆ సమయంలో తన రక్తదానం ఆ సమయంలో ఎంతగానో చైతన్యం తెచ్చింది.ఇప్పటి వరకు 1990 నుండి 2023 వరకు 119 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసానని జవహర్ తెలిపారు.ఆయనకు ప్రాణదాత, ఆదర్శరక్తదాత అవార్డు బెస్ట్ సిటిజన్ అవార్డు వందలకొద్ది అవార్డులందుకున్న ప్రాణదాత జవహర్.ఆయన రక్తదానంచేయడమే కాకుండా తనతోటి ఉద్యోగులు,స్నేహితులకు రక్తదానంపై ప్రాధాన్యతను తెలియచేసి వారితో కూడా రక్తదానం చేయించడం చెప్పుకోదగ్గ విషయం .వారిలో ఒకొక్కరు అనేక సార్లు రక్తదానం చేసి ఎందరికో ప్రాణదాతలయ్యారని జవహర్ సంతోషాన్ని వ్యక్తం చేసారు. భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ అబ్దుల్‌కలామ్ పత్రికా ప్రకటన ద్వారా ఇచ్చిన సందేశం కోసం ఆయన స్ఫూర్తి, ఆదేశాలను అనుసరిస్తు నేను సైతం మరణానంతరం నేత్ర దానం చేయడానికి అంగీకరిస్తూ ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాలలో నా కుటుంబ సభ్యులందరూ అంగీకార పత్రం సమర్పించామన్నారు. నా ఆఖరి శ్వాస ఉన్నంతవరకు రక్తదానం చేయడమే కాకుండా, మా కుటుంబ సభ్యుల అవయవాలు అన్నీ దానంచేయడానికి మరొకరికి ఉపయోగపడడానికి ఆంధ్రా మెడికల్ కాలేజీ విద్యార్థులకు భోధన , పరిశోధన నిమిత్తం ఉపయోగించుటకు నేను నా భార్య మరణానంతరం అవయావాలన్ని దానంచేయడానికి అంగీకార పత్రం సమర్పించి తన మానవత్వాన్ని చాటుకున్నారు జవహర్. జవహర్‌ను అందరూ స్ఫూర్తిగా తీసుకుంటే ప్రమాదంలో ఉన్న వారికి ప్రాణదానం చేసిన వారమౌతాము.

## ప్యాకేజిల కోసమే ఎంపి సత్యవతి, మంత్రి గుడివాడ మెడికల కాలేజీని తరలించారు

**ఎంపి సత్యవతి ఎన్టీఆర్ ఆసుపత్రిలో సిటీ స్కాన్‌పై సమాధానం చెప్పాలి -కేంద్రీయ విద్యాలయంపై ఎంపిసత్యవతీ, మంత్రి గుడివాడలకు చిత్తశుద్దిలేదు -అనకాలపల్లిలో వైకాపా చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదలచేయాలి -మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ**

అనకాపల్లి, జూన్ 14, ప్రభాతవార్త



ఎంపి సత్యవతీ, మంత్రి గుడివాడ అమర్నాథ్ తమ ప్యాకేజీల కోసమే అనకాపల్లికి మంజూరు అయిన మెడికల్‌కాలేజీనినరిసపసట్నంకు తరలించారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. తమని విమర్శించే ఎంపిసత్యవతీ ముందు ఎన్టీఆర్ ఆసుపత్రిలో సిటీ స్కాన్‌పై సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కేంద్రీయ విద్యాలయంపై ఎంపి సత్యవతి, మంత్రి గుడివాడ అమర్నాథ్‌లకు చిత్తశుద్ధి లేదన్నారు. ఎంపి సత్యవతీకి చిత్తశుద్ధిఉంటే ఎంపి ల్యాండ్స్ లేదా సిఎస్ఆర్ నిధుల నుండి సిటీ స్కాన్‌ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేసారు. ఈరోజు అనకాపల్లి పట్టణంస్థానిక పార్టీకార్యాలయంలో ఆయన మీడియాసమావేశంలో మాట్లాడారు. తమ ప్రైవేటు ఆసుపత్రికోసమే ఎంపి సత్యవతి ఎన్టీఆర్ ఆసుపత్రిని నిర్వీర్యం అవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, బిఎస్ఎంకె జోగినాయుడు, పోలరపూత్రినాథ్, తలారి కాశీనాయుడు, షేక్ బాబర్,కొణతాల రత్నకుమారి, ఆకుల నానాజీ, చిదిరెడ్డి శ్రీనివాసరావు,చదరం శివ అప్పారావు, కాంద్రేగుల రాజు, భానుచంద్ర అఖిల్, పెంటకోట ప్రసాద్, కర్రినాయుడు, సత్యవతి, ఆళ్ళ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు ఎక్కడ - 'కంసు మామ' పోస్టర్ విడుదల చేసిన - టిడిపి నాయకులు



అనకాపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం, తెలుగుదేశంపార్టీ కార్యాలయం లో తెలుగునాడువిద్యార్థి సమాఖ్య జిల్లాకమిటి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సమావేశం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగవెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఫీజు ఎక్కడ కంసుమామ అనే పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ సమావేశ్యానికి ముఖ్య అతిధిగా టిడిపి అనకాపల్లి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు బుద్దనాగజగదీష్ హాజరయ్యారు. బుద్దనాగజగదీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విద్యాదీవెన సకాలంలో ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అనేకమైన కుంటిసాకులతో జిల్లాలో సుమారు 4,200 మంది విద్యార్థులకు ఫీజు ఎగనామం పెట్టాడని కళాశాలలో విద్యాదీవెన వస్తుందని గంపెడు ఆశలతో ఉన్న విద్యార్థులు తల్లిదండ్రులకు నిరాశ ఎదురయ్యిందని చదువుతున్న విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందిన వారు కలాశాల యాజమాన్యాన్ని టిసిలు ఇప్పించండి అని మొరపెట్టుకోగా ప్రభుత్వం నుండి మాకు విద్యాదీవెన సొమ్ము జమకాలేదు కావున మీరు ఫీజులు చెల్లించి టిసిలు పట్టుకెళ్ళండి కళాశాల యాజమాన్యం చెప్పడంతో తల్లిదండ్రులు నిర్ఘాంత పోయి గత్యంతరం లేక అప్పులే చేసి టిసిలు తల్లిదండ్రులు తీసుకుంటున్నారని ఈ విధంగా మోసం చేస్తున్న కంసుమామకి బుద్ధిచెప్పాలని తల్లిదండ్రులకు నాగజగదీష్ పిలుపునిచ్చారు. ఇంట్లోప్రతి విద్యార్థికి అమ్మఒడి ఇస్తాను అని చెప్పి కేవలం కుటుంబానికి ఒక్కరికి మాత్రమే ఇచ్చి జగన్‌రెడ్డి మోసం చేశాడని మొదటి ఒవత్సరంలో ఒక వెయ్యి రూపాయలు ఎగనామం పెట్టి రెండో సంవత్సరంలో రెండువేలు రూపాయలు ఎగనామం పెట్టిజనవరి నెలలో ఇచ్చే అమ్మఒడి నీజూన్‌కి మార్చడం వలన ఒక విద్యాసంవత్సరం అమ్మఒడి గల్లతయ్యిందని ముమ్మాటికిమోసమే అని అనకాపల్లి టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దిరెడ్డి నాగవెంకటరమణ ఒక ప్రకటనలో జగన్‌రెడ్డి మోసాన్ని ఎండగట్టారు. పెరుగుతున్న రేట్లకుఅనుగునంగా మెస్‌చార్జీలు పెంచలేదని వసతి దీవెన పేరుతో విద్యార్దుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరశివయాదవ్ ప్రభుత్వంపై విరుచుకపడ్డారు.ఈ సమావేశంలో అనకాపల్లి టిఎన్ఎష్ఎఫ్ అధ్యక్షులు పిట్లహరీష్, మాడుగుల టిఎన్ఎస్ అధ్యక్షులుసింగంపల్లిప్రసాద్, యలమంచిలి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ప్రగడ తేజ, పాయకరావుపేట అధ్యక్షుడు గొనలకిసోర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్రకార్యదర్శి సంకర్ల సాయిదీప్, వరదామోహన్‌కాంత్, కసిరెడ్డి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ బడుల్లో పిల్లలు ప్రపంచాన్ని ఏలాలి అన్నదే జగన లక్ష్యం

**జగనన్న విద్యాకానుక పంపిణీలో మండలప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లెసూరిబాబు**

అనకాపల్లి, జూన్ 14, ప్రభాతవార్త



సర్కార్ బడుల్లో పిల్లలు ప్రపంచాన్ని ఏలాలన్నదే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి 'కల' అని అనకాపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడుగొర్లెసూరిబాబు అన్నారు. అనకాపల్లి మండల తుమ్మపాల గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న జిల్లాపరిసత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను రాష్ట్ర వైఎస్సార్‌సిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లెసూరిబాబు చేతుల మీదుగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సూరిబాబు మాట్లాడుతూ కార్పొరేట్ బడులకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యనందిస్తున్నామన్నారు. నాడునేడులో భాగంగా పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నామని, జగనన్న విద్యాకానుక ద్వారా ఆరు రకాల వస్తువులు కిట్‌లో అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్క పేదవారికి కార్పొరేట్ విద్య అందించాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి పథంలో నఢజపిస్తున్నారని, రాష్ట్రంలో టెన్త్‌క్లాస్‌లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన అమ్మాయి స్టేట్‌ఫస్ట వచ్చిందంటే విద్యా వ్యవస్థలో ఎంత మార్పు వచ్చిందో ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కృషితో మన నియోజకవర్గంలో సిఎస్ఆర్ గ్రాంట్ నుండి తొమ్మిదో పదోతరగతి విద్యార్థులకు 2000 సైకిల్‌ను పంపిణి కార్యక్రమం కూడా త్వరలో ఉంటుంది. అని ప్రతి ఒక్కరు కూడా బాగా చదువుకోవాలని మన మండలానికి మందిచిపేరు తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నర్సింగరావు, సర్పంచ్ తట్టపెంటయ్యనాయుడు, వైస్ ఎంపిపి విల్లూరిసూర్యకుమారి చంద్రశేఖర్, ఎంపిటిసిలుపన్నీర్ వెంకటలక్ష్మి, పంచదార్లకన్నారావు, స్కూల్‌కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు బంగారి సంధ్య, వైస్‌ప్రెసిడెంట్ చదరం చిన్న,ఆర్టీసి సత్యనారాయణ, పడల గణపతి దంతులూరి కళ్యాణచక్రవర్తి, ఆడారి సూరిబాబు, పంచాయతీవార్డు మెంబర్లు ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, ఉపాధ్యాయయులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీవీఎస్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాతల దినోత్సవ వేడుకలు



గాజువాక, జూన్14, ప్రభాతవార్త.

ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలను పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్తర కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు పీవీ సురేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలలో రక్తదాన శిబిరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని అన్నారు. తాము విజయవంతంగా నిర్వహించిన ప్రతీ రక్తదాన శిబిరంలోనూ స్వచ్ఛందంగా పాల్గొనే రక్తదాతలతో పాటు రక్తదానం వైపుగా మళ్లించిన చైతన్యకర్తల పాత్ర అనిర్వచనీయమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా నిత్యం తమ రక్తాన్ని దానమిస్తూ అనేక మందికి పున:జన్మను ప్రసాదిస్తున్న పలువురు రక్తదాతలను, రక్తదాన చైతన్యకర్తలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు మజ్జి సోమేష్, పూడి విజయ్‌భాస్కర్, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో జగనన్న విద్యా కానుకలు అందజేత

గాజువాక, జూన్14, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్దులకు ప్రభుత్వ పథకాల ద్వారా అందజేస్తున్న జగనన్న విద్యా కానుక కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొని విద్యార్దులకు విద్యా కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం పెట్టే ప్రతి పథకం విద్యార్దులకు బంగారు భవిష్యత్ ఇస్తుందని దీనితో బోధించే ఉపాధ్యాయులు నుండి దేశ విదేశాలు వరుకు కీర్తి ప్రతిష్టలు వస్తాయని అవి అన్నీ విద్యతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, నాయకులు కోమటి శ్రీనివాస్, బొండా జగన్, దుగ్గపు దానప్పలు, విజయరామరాజు, రాజన్‌రాజు, శ్రీనివాస, పి.రమణమూర్తి, కడుపుట శ్రీను, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయాల నిర్మాణానికి శంకుస్థాపన



గాజువాక, జూన్14, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి రామాలయం వద్ద నూతన ఆలయాలు నిర్మాణంకి బుధవారం శంకుస్థాపన చేశారు. వడ్లపూడి గ్రామ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాంలో పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా సాయిబాబా, సుబ్రమణ్యంస్వామి ఆలయాలు నిర్మాణం చేస్తున్నట్లు గ్రామ సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణ దాతలు శిగిపల్లి రవి దంపతులు, బొండా మహేష్ దంపతులు, కనుమరెడ్డి రాజు దంపతులు, మింది పేరయ్య దంపతులు, కర్రి కనకరాజు దంపతులు తదితరులు పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం హోమం, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామ సంఘం సభ్యులు కె.తాతనాయుడు, ఎం.గోవింద్, కర్రి కృష్ణ, కోరుకొండ శ్రీధర్, కర్రి బాబి, శ్రీరాములు, జె.ఈశ్వరరావు, హరిగా కోటేశ్వరరావు, కర్రి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువత రక్తదానంలో ముందుండాలి

గాజువాక, జూన్14, ప్రభాతవార్త



యువత రక్తదానంలో ముందుండాలని సీఐఎస్ఎఫ్ విశాఖపట్నం యూనిట్ కమాండెంట్ అత్తర్ మహ్మద్ హనీఫ్ అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా స్టీల్‌ప్లాంట్ సీఐఎస్ఎఫ్ బ్యారక్‌లో రక్తదాన శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. రక్తదానంలో సీఎస్ఎఫ్ జవాన్లు పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. అన్ని రంగాల్లోనూ మానవుతు ముందుకు వెళ్తున్నప్పటికీ మనిషికి అవసరమయ్యే రక్తాన్ని తయారు చేయడం ఎవరి వలన కాలేదన్నారు. మనిషి దానం చేస్తేనే తప్ప రక్తం ఎక్కడ తయారయ్యే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ నవీన్, సీఐఎస్ఎఫ్ అధికారులు, జవాన్లు పాల్గొన్నారు.

## రియల్‌మి 11 ప్రోసిరీస్ 5జీ ఆవిష్కరణ

జగదాంబ, జూన్ 14, ప్రభాతవార్త

భారత దేశంలో అత్యంత విశ్వసనీయమైన టెక్నాలజీ బ్రాండ్, అత్యంత విశ్వసనీయమైన స్మార్ట్ ఫోన్‌సర్వీస్ ప్రొవైడర్ రియల్‌మి, ఈ రోజు ఫ్లాగ్‌సిప్ నెంబర్ సిరీస్‌కి సరికొత్తగా రియల్‌మి 11 రపోసిరీస్ 5జీని ఆవిష్కరించింది. బుధవారం బీచ్‌రోడ్డులో గల పార్క్ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రియల్ ఇండియాప్రొడక్ట్ మేనేజ్ శ్రీహరి మాట్లాడుతూ వినియోగదారులకు అసమానమైన అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన రియల్‌మి నంబర్‌సిరీస్,ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులచే ఆరాధించబడిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 50 మిలియన్ల మంది వినియోగదారులు, భారతదేశంలో 32 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారని పేర్కొనారు.రియలమ్‌బి 11ప్రో సిరీస్ 5జి రెండు అద్భుతమైనస్మార్ట్ ఫోన్‌లను ప్రవేశపెట్టిందన్నారు.

CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KOPPILLA KRISHNA VENI W/O Koppila Venkata Ramakrishna Raju, R/O 9-71, Ravi Nagar, Naiduthota, Vepa gunta, Vizag changing my name from Koppilla Krishna Veni to Koppila Krishna Veni W/O Koppila Venkata Ramakrishna Raju henceforth being called as Koppila Krishna Veni for all purposes.

(Ro.No. 11892)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## సీతంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం



మాధవధార, జూన్ 14, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి, విజయనగరం లోని విజయ బ్లడ్ బ్యాంక్‌తో కలిసి ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమం లో భాగంగా కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ రావు మాట్లాడుతూ రక్తదానం ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా రక్తదానం చేసి ఒక ప్రాణాన్ని కాపాడాలని ఆయన ఉద్ఘాటించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఆరు నెలలకోసారి రక్తదానం చేయాలని, తద్వారా మనం మరింత ఆరోగ్యంగా ఉంటామని, మానవాళిని ఆదుకోవాలని, పరోపకారిగా ఉండాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్, ఎన్.సి..సి ఆఫీసర్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సి.సి.విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులపై రవాణాశాఖ అధికారుల ప్రత్యేకత తనిఖీలు

మాధవధార, జూన్ 14, ప్రభాతవార్త



మద్దిలపాలెం, బోయపాలెం, ఎన్ఏడి గాజువాక, షీలానగర్, బీచ్ రోడ్డు చావులమాదుం జంక్షన్ తదితర ప్రాంతాలలో 65 పైగా స్కూలు బస్సులను తనిఖీ చేయడం జరిగింది. అందులో 4 బస్సులకు సంబంధించి ఫిట్నెస్ కేసులు రాయడం జరిగింది మరియు ఒక బస్సు సీజు చేయడం జరిగింది. ఈ తనిఖీలు ఈనెల 30వ తారీకు వరకు కూడా కొనసాగుతాయి. ఏ బస్సు అయినా సరే ఫిట్నెస్ లేకుండా తిరుగుతున్నట్లైతే ఆ బస్సులపై, యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. ఈ తనిఖిలలో మోటర్ వాహన తనిఖీ అధికారులు బుచ్చిరాజు, గణేష్ రెడ్డి బాలాజీ రావు, హరిప్రసాద్, మన్మోహన్, శ్రీనివాస్ యాదవ్, పి.శిరీష, సత్యం నాయుడు, సృజన, మాధవి తదితరులు పాల్గొన్నారు.

### జీవీఎంసీ రెండో వార్డ్ బ్యాంకోలనీ, వలందపేట

## ప్రభుత్వ పాఠశాలల్లో 4వ విడత జగనన్న విద్య కానుక



భీమునిపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు, వారి అభ్యున్నత కొరకు ప్రవేశపెట్టిన పథకం జగనన్న విద్యా కానుక మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జీవీఎంసీ రెండో వార్డు ప్రభుత్వ పాఠశాల్లో 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళ రాణి, కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సరళ రాణి మాట్లాడుతూ జగనన్న ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ 4వ విడత విద్యా కానుక ద్వారా పిల్లలకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్‌తో పాటుగా బూట్లు ఇవ్వడం జరిగిందిని ఈ విధంగా జీవీఎంసీ రెండో వార్డ్ బ్యాంకోలని, వలందపేట ప్రభుత్వ పాఠశాలల్లో 4వ విడత జగనన్న విద్య కానుక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు, వారి అభ్యున్నత కొరకు ప్రవేశ పెట్టిన పథకం జగనన్న విద్యా కానుక.. మాజీమంత్రి, భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జీవీఎంసీ రెండో వార్డు ప్రభుత్వ పాఠశాల్లో 2వ వార్డు ఇంచార్జి శిల్లా సరళ రాణి, కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న విద్యాకానుక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సరళ రాణి మాట్లాడుతూ జగనన్న ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ 4వ విడత విద్యా కానుక ద్వారా పిల్లలకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్‌తో పాటుగా బూట్లు ఇవ్వడం జరిగిందిని ఈ విధంగా పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, అంతేకాకుండా అమ్మ ఒడి, విద్య దీవన, గోరుముద్ద, రాగి జావా, ఇంగ్లీష్ మీడియం, నాడు నేడు కార్యక్రమాలతో స్కూలు రూపురేఖలు మార్చే విధంగా పిల్లల జీవితాల్లో వెలుగులు తీసుకుని వచ్చే కార్య క్రమాన్ని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు చిల్లా సూరినారాయణ, యువ నాయుకులు బొండ కిరణ్, శీరపు నర్సింగ్, మహిళా అధ్యక్షురాలు చిల్ల ప్రమీల, చెట్ల అప్పలసురమ్మ,చిల్లా విజయ, మహిళా నాయకురాలు జీరు పద్మ, మద్ది లక్ష్మి, దుర్రి రామాయమ్మ, పీతల రాజారావు తదితరులు పాల్గొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, అంతేకాకుండా అమ్మ ఒడి, విద్య దీవన, గోరుముద్ద, రాగి జావా, ఇంగ్లీష్ మీడియం, నాడు నేడు కార్యక్రమాలతో స్కూలు రూపురేఖలు మార్చే విధంగా పిల్లల జీవితాల్లో వెలుగులు తీసుకుని వచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, సీనియర్ నాయుకులు చిల్లా సూరినారాయణ, యువ నాయుకులు బొండ కిరణ్, శీరపు నర్సింగ్, మహిళా అధ్యక్షురాలు చిల్ల ప్రమీల, చెట్ల అప్పలసురమ్మ, చిల్లా విజయ, మహిళా నాయకురాలు జీరు పద్మ, మద్ది లక్ష్మి, దుర్రి రామాయమ్మ, పీతల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థిక సహాయం



భీమునిపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

స్థానిక జమ్ము చెరువు పార్కు వద్ద జమ్ము చెరువు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేథరిన్ స్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని మేడపాటి జెస్సీ క్రీషో లైట్‌కు, ఆమె తల్లి రమ్య రెస్సెల్ సంరక్షణలో ఉంది. తండ్రి మేడపాటి జానీ ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్‌గా, పాస్టర్‌గా ఉండేవారు. రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించడంతో తోటి దగ్గర బంధువుల ఆదరణ లేకపోవడంతో వీళ్ళు పరిస్థితి దారుణంగా మారింది. ఈ అమ్మాయి తెలివైన స్టూడెంట్ కావడంతో చదువు కోసం, ఆ అమ్మాయి యాక్టివిటీ పరిశీలించిన జమ్ము చెరువు వాకర్స్ సభ్యులు ఆ అమ్మాయికి అండగా నిలబడి రూ.20వేలు సభ్యులందరు కలిసి స్కూల్ యూనిఫామ్స్, రెండు జతల షూస్, నోట్ బుక్స్, టెస్ట్ బుక్స్, స్కూల్ బ్యాగ్, ఐదు జట్ల బట్టలు, స్టేషనరీ సామాన్లు, సైకిలు మొదలు సామాన్లు ఆమె తల్లి, కుమార్తెకు జమ్ము చెరువు వాకర్స్ సభ్యులు ఎస్.జనార్దన్ రావు, లక్ష్మీనారాయణ, శంకర్ కుమార్, దత్తి ఈశ్వరరావు, కట్టమూరి కృష్ణారావు, వెంకటేశ్వరరావు, ముమ్మిడిశెట్టి సునీల్, బొండా కిరణ్, నల్లి అప్పల నాయుడు, శ్యాంసుందర్ చేతుల మీదుగా అందజేశారు. ఆ అమ్మాయి ఎడ్యుకేషన్ నిమిత్తం అంచే అందిలూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సభ్యులు సంకరభట్ల జోగారావు, ఆదపాక హేమంత్ శేఖర్‌లు కార్యక్రమం నిర్వహకులుగా సహాయ సహకారాలు అందజేశారు.

## ఎగ్జామ్ ప్రిపరేషన్‌పై అవగాహన సదస్సు



భీమునిపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

స్థానిక ఎస్‌వివిఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా అవగాహన జేకేసి, ఐసిసిఐ (ఇండియన్ అకాడమీ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామినేషన్స్) విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో మూడు రోజుల కెరియర్ గైడెన్స్ అండ్ కాంపిటేటివ్ ఎగ్జామ్ ప్రిపరేషన్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు విద్యార్థులు సక్రమైన ప్రణాళికతో నిరంతరం సాధన చేస్తే తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగం సాధించగలరని దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఐసిసిఐ నుండి వచ్చిన ట్రైనర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఇంటర్మీడియట్ తర్వాత, డిగ్రీ తర్వాత ఉన్నటువంటి అనేక ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను వివరించి వాటికి మన విద్యార్థులను సంసిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. కళాశాల ఐసిసిఐకు ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ మాధురి, జెకెసి కో-ఆర్డినేటర్ ఎం.రాజేశ్వర రావు, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## దిశ యాప్‌పై అవగాహన కార్యక్రమం



చోడవరం, జూన్ 14, ప్రభాతవార్త

చోడవరం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద దిశ యాప్ గురించి మహిళలకు విద్యార్థులకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిశా యాప్ అందరూ డౌన్లోడ్ చేసుకోవాలని ఎవరికీ ఎటువంటి ఇబ్బంది వచ్చినా పోలీస్ వారు వెంటనే స్పందిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు విద్యార్థులకు దిశ యాప్ డౌన్లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీదేవి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం : ఎమ్మెల్యే గొల్ల బాబురావు

### సీఎం చిత్రపటానికి విద్యార్థులు పాలాభిషేకం

నక్కపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పాఠశాలలు,పునః ప్రారంభమైన రోజే విద్యార్థులకు జగనన్న విద్యా కానుక సామగ్రిని అందజేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టూడెంట్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య ఆదేశాల మేరకు బుధవారం చినదొడ్డిగల్లు గ్రామంలో అనకాపల్లి జిల్లా స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు ఆధ్వర్యంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, షూస్ అందజేయడం చాలా గొప్ప పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ పినపులపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ,వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, వైసీపీ నాయకులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, సీరం నరసింహమూర్తి, తోట సత్తిబాబు, బాల్ల, సర్పంచ్ చంద్రరావు, కొలుకులూరి సురేష్ వర్మ, శీను యాదవ్, అల్లాడ కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్య భవిష్యత్తుకు పునాది

### జనబాగీదారీ కార్యక్రమ ర్యాలీలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవతి



గొలుగొండ, జూన్ 14, ప్రభాతవార్త

చిన్నారులు 6సం.ల లోపు చూసిన అంశాలు, విన్న పాటలు, కథలు వారి మనస్సుకు హత్తుకునేలా అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారని గుండుపాల సెక్టార్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఐ.సత్యవతి అన్నారు. బుధవారం శివారు ప్రాంతాల్లో ముంగర్లపాలెం, శీతకండి గ్రామాల్లో సమగ్ర అవగాహన కోసం వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులతో కలసి ర్యాలీలు నిర్వహించారు. వివధ రూపాల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పున:ప్రారంభం రోజున కూడా తెరుచుకొని భీమవరం పాఠశాల

హుకుంపేట, జూన్ 14, ప్రభాతవార్త

వార్త ప్రభావం



13 తేదీ మంగళవారం వచ్చిన వార్త దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ఏటిడబ్ల్యూఓ రజిని పాడేరు ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు, బుధవారం భీమవరం పాఠశాలకు సందర్శించి గతంలో ఈ పాఠ శాలకు పనిచేస్తూ సస్పెండ్ కావడం వలన అప్పటినుండి ఈ పాఠశాల ఉపాధ్యాయులు లేక వాలంటర్‌తో నడిపించవలసి వచ్చిందిని ఆమె తెలిపారు. హుకుంపేట గిరిజన సంక్షేమ శాఖ బాలుర పాఠశాల నుండి ఇంగ్లీస్ సిఆర్‌టీగా పనిచేస్తున్న ఉపాధ్యాయుని చిట్టిబాబును తాత్కాలిక ఉపాధ్యాయుడిగా భీమవరం పాఠశాలలో నియమించినట్లు చెప్పారు. ముందుగా గడిపించ మండ సచివాలయం పరిధిలో 7గురు, భీమవరం సచివాలయం పరిధిలో 8 మంది మొత్తం 15 మంది. పిల్లల్ని డ్రాప్ అవుట్‌గా ఉన్నట్టుగా గుర్తించి వారిని తక్షణమే రెండు రోజుల్లో గవర్నమెంట్ స్కూళ్లలో జాయినింగ్ చేయుటకు తల్లిదండ్రులతో మాట్లాడడం జరుగుతుందని అన్నారు.

## పశువుల ఆసుపత్రిలో వైద్యులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని గ్రామస్తుల ఆరోపణ



హుకుంపేట, జూన్ 14, ప్రభాతవార్త

బాకూరు పంచాయతీ కేంద్రంలో గల పశువుల ఆసుపత్రిలో వైద్యులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని గ్రామస్తులు బాకూరు సర్పంచ్ బి.వెంకటరమణ రాజు, గ్రామస్తులు బాకురు అప్పలరాజు, పాంగి కొండబాబులు ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరులు గ్రామానికి సందర్శించినప్పుడు వారు తమ బాధలను తెలిపారు.ఈ పశువైద్యశాల (వీడి) పరిధిలో సుమారు 10 పంచాయితీలు ఉన్నాయని పంచాయితీలో పశువులకు వ్యాధులు సోకిన చెప్పుకోవడానికి వైద్యాధికారి అందుబాటులో ఉండటం లేదని ఈ పంచాయతీ పరిధిలో గల సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్లు తప్ప వైద్యాధికారి మాత్రం విధులకు సక్రమంగా హాజరు కాలేదని వారు తెలిపారు. ప్రస్తుత వేసవికాలంలో పశువులకు అనేక రకాలైన వ్యాధులతో మరణాలు సంభవిస్తుంటాయని పశువులకు మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్ సలహాలు తీసుకుందామంటే వైద్యాధికారి వరప్రసాద్ తరచుగా విధులకు హాజరు కావడం లేదని వారు తెలిపారు. పశువులకు పెద్ద పెద్ద జబ్బులు వచ్చినప్పుడు బాకూరు వీడికి వచ్చి వైద్యాధికారి కోసం ఎదురుచూపులు చూస్తూ ఉండడం తప్ప అతను ఆసుపత్రికి విధులు నిర్వహించే దాఖలాలు లేవని ఆరోపించారు. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు చొరవ తీసుకుని పశువైద్యాధికారి సక్రమంగా విధులకు హాజరయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో ఉషోదయ ప్రభంజనం

చోడవరం, జూన్ 14, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2023 ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాల్లో ఉపోదయ జూనియర్ కళాశాల (చోడవరం) విద్యార్థులు అనకాపల్లి జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ. విభాగంలో టి.భవ్యశ్రీ (గవరవరం) 462/470, బి.లహరి (లక్కవరం) 452/470, బైపీసీ విభాగంలో వై.ఝాన్సీ (వాకపల్లి) 428/440 మార్కులు, ఒకేషనల్ విభాగంలో ఎస్.సంధ్య (చాకిపల్లి) 480/500, పీ.పవిత్ర (నీలకంటాపురం) 480/500, ఆర్ట్స్ విభాగంలో ఎన్.కుమారి (దాకిపల్లి) 446/500, వీరతో పాటు 75 మంది విద్యార్థులు 400మార్కులు పైగా సాధించారు. ఆత్యధిక మార్పులు సాధించిన విద్యా ర్థులకు విద్యాసంస్థలు చైర్మన్ జె.రమనా, కరస్పాండెంట్ జి.కృష్ణకుమారి, డీన్ ఎస్.వి.వాసు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.ఎస్, ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్, ఎస్.రఘు, అధ్యాపక బృందం సన్మానిం చారు. ఈ విజయానికి కారకులైన అధ్యాపక అధ్యాపకేతర బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అనకాపల్లి రూరల్ జిల్లాలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కావలసిన అనేక వనరులతో కూడిన విద్యను అందించడంతోపాటు పోటీతత్వ ఫలితాలకు కావలసిన వనరులను కల్పిస్తానని విద్యాసంస్థలు చైర్మన్ జి.రమనా ప్రకటించారు.

## విద్యార్థుల క్షేమం దృష్ట్యా ప్రభుత్వం వేసవి సెలవులు పొడిగించాలి

### వి.ఆర్.పురం జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి



వి.ఆర్.పురం, జూన్ 14, ప్రభాతవార్త

జూన్ మాసం సగం గడిసిపోతున్నప్పటికి, ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటి నమోదవుతున్నయని, విద్యార్థుల సంక్షే మాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవు లను పొడిగించాలని, వి.ఆర్.పురం జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం రేఖపల్లిలో టిడిపి మండల ప్రధాన కార్యాదర్శి బురకా కన్నారావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ముఖ్య కరకర్తల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, జడ్‌పిటిసి రంగారెడ్డిలు మాట్లాడారు. ముఖ్యంగా ఏజన్సిలో ఎండలు మండు వేసవిని మరపించేలా దంచికొడుతున్నాయని, ఈ నేపధ్యంలో పాఠశాలలకు వెళ్తున్న పిల్లలు వడదెబ్బల బారిన పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎండలు, వడగాల్పులను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి, ఎండలు తగ్గే వరకు పాఠశాలలు మూసివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే సిఫార్సు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి ముత్యాల రామారావు, కోశాధికారి పెందుర్తి సుదర్శన్ రావు, రంపచొడవరం మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి కారం శిరమయ్య, యూనిట్ ఇన్‌చార్జ్ ముత్యాల చంద్రశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయుల గృహంలో వైద్య సేవలు



పీఎం పాలెం, జూన్ 14, ప్రభాతవార్త

ఏయుటిడి, జీవీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో నడుస్తున్న భీమనగర్ నిరాశ్రయుల గృహం కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరమునకు ది పిఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు, డా.సత్యనారాయణ మూర్తి నిరాశ్రయల గృహంలో గల వ్యక్తులకు సంబంధిత వైద్య పరీక్షలు అన్నీ చేసి మందులు పంపిణీ చేశారు. సత్యసాయి సేవ ఫౌం డేషన్ వారు ఈ కార్యక్రమంనకు మందులు, అన్ని విధాల సహాయ సహకారాలు అందించారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ మలేరియా టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలపై, వడదెబ్బ జాగ్రత్తలు పాటించి వచ్చిన వెం టనే వైద్యుని సంప్రదించాలని అవగాహన కలిగించారు. తన వైద్య సేవలు 24గం.లు అందు బాటులో ఉంటాయని చెప్పారు. ప్రగడ వాసు, ట్రస్ట్ సభ్యులు రాజేష్ సురేష్‌కృష్ణ మోహన్‌రెడ్డి వచ్చారు.

## సంక్రమిత వ్యాధులను ఐహెచ్‌ఐపి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి




పీఎం పాలెం, జూన్ 14, ప్రభాతవార్త

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ రిజిస్ట్రేషన్, రేగులాషన్ ఆక్ట్ 2010 ప్రకారం లేదా స్టేట్ పబ్లిక్ హెల్త్ లేదా నర్సింగ్ హెూమ్ ఆక్ట్ ప్రకారం ప్రతి అనుమానిత లేదా నిర్ధారిత వెక్టార్ బోర్న్ డిసీస్, సంక్రమిత వ్యాధులు వంటివి ప్రతిరోజు ఆయా ప్రైవేట్ ఆసుపత్రులు, లాబ్స్ విధిగా ఐహెచ్‌ఐపి పోర్టల్‌లో అప్లోడ్ చేయవలెను. ఈ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా ప్రైవేట్ ఆస్పత్రుల్ని అప్రమత్తం చేసేటందుకు గాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారూ మెడికోవర్, అపోలో, ఎంబీ హాస్పిటల్, పినకిల్ హాస్పిటల్‌ను ఐడిఎస్పీ సిబ్బందితో కలిసి సందర్శించి ఆయా ఆస్పత్రులు యాజమాన్యంని కల్సి ఐడిఎస్పీ పోర్టల్‌లో వెక్టార్ బోర్న్ డిసేజెస్, సంక్రమిత వ్యాధులని అప్లోడ్ చేయవలెనని ఆదేశించారు.

## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి



యలమంచిలి, జూన్ 14, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో నెహ్రూ నగర్‌కు చెందిన గొండి నాగేష్(16) ప్రమాదవశాత్తు గోకులపాడు ఆనకట్ట వద్ద నీటిలో మునిగి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై శనిబాబు తెలిపారు. రూరల్ ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గొండి నాగేష్ అతని మిత్రులు ఆరుగురుతో కలిసి సోమలింగపాలెం గ్రామం శివారులో ఉన్న గోగులపాడు ఆనకట్ట వద్దకు స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నాగేష్ నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు నాగేష్ అచ్యుతాపురం శ్రీ మణి ప్రకాష్ కాలేజీలో చదువుతున్నట్లు తెలిపారు. మృతుని తండ్రి సాధారణ రోజు కూలి జీవనం సాగిస్తున్న ఇద్దరు కుమారుల్లో పెద్ద కుమారుడు అకస్మాత్తుగా మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరుమని విలపించుచున్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యలమంచిలి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించిన కే.వీరయ్య



యలమంచిలి, జూన్ 14, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కే వీరయ్యను మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి ఆధ్వర్యంలో బాధ్యతలను సేకరించారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు తోటి మున్సిపల్ సిబ్బంది అభినందించారు. కే వీరయ్య యలమంచిలి మున్సిపాలిటీలో మున్సిపల్ విభాగంలో డిఈ విధులు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలను స్వీకరించారు.

## పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రాజెక్టు అధికారి సమీక్షా సమావేశం

మోతుగూడెం/చింతూరు, జూన్ 14, ప్రభాతవార్త



సూరజ్ గానోరే, సబ్ కలెక్టర్, ప్రాజెక్టు అధికారి, ఐ.టి.డి.ఏ, చింతూరు ఆధ్వర్యంలో ఐ.టి.డి.ఏ సమావేశ మందిరంలో అన్ని యాజమాన్యముల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పునః ప్రారంభం రోజున ఎంతమంది విద్యార్థులు హాజరైనది, ఇంకనూ రావలసిన విద్యార్థుల కొరకు ఎలాంటి చర్యలు తీసుకున్నది పాఠశాలల వారీగా సమీక్షించారు. 100% విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యే విధముగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్న విద్యా కానుక(241) కిట్లు పాఠశాలకు ఎన్ని వచ్చినవి, విద్యార్థులకు ఇచ్చినవి, ఇంకనూ విద్యార్థులకు ఇవ్వవసిన కిట్లు గురించి పాఠశాలల వారీగా సమీక్షించారు. పాఠశాలలో నమోదైన విద్యార్థులందరికీ జగనన్న విద్యా కానుక, కిట్లు ఇవ్వాలని ఆదేశించియున్నారు. జగనన్న విద్యా కానుక, కిట్లు నాణ్యత పరిశీలించడం ప్రతి ఉపాధ్యాయులకి తెలిసి ఉండాలని తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సందర్శన రాబోవు రెండు రోజులలో ఉండవచ్చునని తెలిపారు. ఉపాధ్యాయులందరూ పాఠ్య ప్రణాళికలు తయారు చేసి వాటి ప్రకారం తరగతులు భోదించాలని ఆదేశించారు. పాఠశాలలో ప్రస్తుతం జరుగుచున్న నాడు నేడు పనుల గురించి సమీక్షించడం జరిగింది. వసతి గృహములలో ప్రస్తుతము ఉన్న ఆహార నిల్వలు గురించి కొన్ని పాఠశాలలను సమీక్షించడం జరిగిందని జిసిసి నుండి సరుకులు తీసుకొనే తప్పుడు వాటీ నాణ్యత పరిశీలించి తీసుకోవాలని, కోడి గ్రుడ్లు 50 గ్రాముల బరువు ఉండేవిధంగా తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలలో, వసతి గృహాలలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆదేశించాలని విద్యార్థుల ఆరోగ్యం కొరకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఆశ్రమ పాఠశాలల హెచ్‌ఎంఎస్, జెడ్‌పి హెచ్‌ఎంఎస్ పాల్గొన్నారు.

## నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు : సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, జూన్ 14, ప్రభాతవార్త



ముంచినపుట్టి మండలం దారెల పంచాయితీలో ఆర్డబ్ల్యూఎస్ ద్వారా జరుగుతున్న పనులను స్థానిక సర్పంచ్ దారెల కోడాపుట్ గ్రామాలను వెళ్లి పరిశీలించారు ఇటీవల తెలుగుదేశం రాజ్యసభ సభ్యులు కనకమెడల రవీంద్ర కుమార్ ద్వారా దారేలా మాలి పుట్ కోడాపుట్ ఏనుగురై పంచాయితీ గాదెల బూరుగు చోటా ముఖిపుట్ మాకవరం కిలగడ పంచాయతీ కొత్తూరు బైలు గ్రామాల్లో మంజూరైన నిధులను పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ ద్వారా జరిగే పనులు నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని వేసవి కావడంతో మంచినీటి సమస్య ఏ గ్రామంలో వెళ్లిన ఉంటుందని అందుకే మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ జ్వరాలతో గిరిజన ప్రాంతానికి కోటి రూపాయలు నిధులు తెలుగుదేశం రాజ్యసభ సభ్యులు కనకమెడల రవీంద్ర కుమార్ నుంచి తీసుకురావడం జరిగిందని పనులు వేగవంతం చేసి గిరిజనుల దాహార్తి తీర్చాలని ఈ సందర్భంగా కాంట్రాక్టర్లను అన్నారు.

## మురుగు కాలువల మెరుగుకు ఆరు లక్షల రూపాయల నిధులు

### జడ్పీటీసీ నిధులు నాలుగు లక్షలు, స్థానిక సర్పంచ్ నిధులు రెండు లక్షల రూపాయల కేటాయింపు :జడ్పిటిసి బాలయ్య



చింతపల్లి, జూన్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ కూడలి వద్ద ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తతో కూడిన మురుగు నీరు పోయే మార్గాన్ని మరమ్మత్తులు నిర్వహించాలని స్థానిక జడ్పిటిసి సభ్యుడు బాలయ్య, సర్పంచ్ పుష్పలతలు పలుమార్లు రహదారులు భవనములు శాఖ ఇంజనీరింగ్ అధికారులకు విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈమధ్య చింతపల్లి వచ్చిన పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ దృష్టికి జడ్పిటిసి సభ్యుడు బాలయ్య సమస్యను తీసుకువెళ్లడమే గాక తన నిధుల నుంచి సుమారు రూ.4 లక్షల నిధులు కేటాయిస్తానని, పాడేరు ఐటీడీఏ నుండి కూడా ఎంతో కొంత నిధులు ఈ సమస్య పరిష్కారానికి వెచ్చించాలని కోరడం జరిగింది. ఈ క్రమంలో జడ్పీ నిధులు నాలుగు లక్షలు, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత గ్రామపంచాయతీ నిధులు రూ.2 లక్షలు కేటాయించడం జరిగిందని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య బుధవారం స్థానిక పాత్రికేయులకు తెలిపారు. నీటిపారుదల శాఖ డిఈ రుక్మేంద్రరావు, ఏ ఈ స్వర్ణలతలతో కలిసి మురుగు కాలువలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ గత పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ మురుగు కాలువను గుత్తేదారులు తమ ఇష్టా రీతిన నిర్మాణం చేపట్టి చేతులు దులుపుకున్నారని, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జెడ్పి నిధులు నాలుగు లక్షల వెచ్చిస్తున్నామని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్‌లు సహకరిస్తే పూర్తిస్థాయిలో ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు కాలువల సమస్య తొలగిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. నీటిపారుదల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వారాహి యాత్రకు భారీగా తరలివెళ్లిన నర్సీపట్నం నియోజకవర్గ జన సైనికులు

నర్సీపట్నం, జూన్14, ప్రభాతవార్త



జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బుధవారం అన్నవరంలో ప్రారంభించ నున్న వారాహి యాత్రకు నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో జన సైనికులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ వారాహి యాత్ర ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు సంక్షేమం పేరుతో సంక్షోభం వైపు అడుగులేస్తున్న ప్రభుత్వ విధానాలను పవన్ కళ్యాణ్ ప్రజలకు వివరిస్తారన్నారు. పవన్ కళ్యాణ్ చేపడుతున్న వారాహియాత్ర ప్రత్యర్థులపై దండయాత్ర అన్నారు. ఈ యాత్రను జనసైనికు లందరూ ఐక్యతతో ముందుడి నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, చిరంజీవి శ్రీను, రేగుబల్ల శివ, బోయిన చిరంజీవి, వాసం వెంకటేష్, గండెం దొరబాబు, కొప్పాక కళ్యాణ్, లంక పాత్రుడు, వాసం వెంకటేష్, కోనా నారాయణరావు. గూడెపు తాతబాబు, బంగారు నాయుడు, పరవాడ శ్రీను పాల్గొన్నారు.

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



నర్సీపట్నం, జూన్14, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యావ్యవస్థలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఆచార్యులు, అధ్యాపకులను ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేసిన సందర్భంగా ప్రభుత్వ కళాశాలలు కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నర్సీపట్నం అబీద్ సెంటర్లో గల వైఎ స్సార్ విగ్రహం వద్ద ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బిఎస్‌ఆర్ శర్మ మాట్లాడుతూ కేబినెట్లో కాంట్రాక్టు లెక్చరర్‌లను రెగ్యులర్ చేసినందుకు సీఎం జగన్‌కు రుణపడి ఉంటామన్నారు. గతంలో పాదయాత్ర ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ చేస్తున్న పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

నర్సీపట్నం, జూన్14, ప్రభాతవార్త



నర్సీపట్నం టౌన్ లోని మెయిన్ రోడ్డు నందు మైనర్ డ్రైవింగ్ చేస్తున్న బాలబాలికలు 16 మందిని పట్టుకొని వారి తల్లిదండ్రులకు నర్సీపట్నం టౌన్ సిఐ నమ్మి గణేష్ అధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలు ఉంటాయన్న దానిపై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవ్ చేయ డం వలన వచ్చే దుష్ప్ర పరిణామాలు గురించి వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ధనుంజయనాయుడు, గోవిందరావు పాల్గొన్నారు.

## ఇంటర్ అర్హతతో హెచ్‌సిఎల్ కంపెనీలో ఉద్యోగాలకు డ్రైవ్

నర్సీపట్నం,జూన్14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, హెచ్‌సిఎల్ టెక్-బి వారి ఆధ్వర్యంలో ఈ నెల 17న యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు హెచ్‌సిఎల్ టెక్-బీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చాముండేశ్వరరావు తెలిపారు. ఈ డ్రైవ్లో 2022 సంవత్సరంలో ఇంటర్లో 60శాతం ఉత్తీర్ణత సాధించిన, 2023 సంవత్సరంలో ఇంటర్లో 75శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి, విద్యార్థినిలు అర్హులన్నారు. ఆన్లైన్ ద్వారా ఎంపిక పరీక్ష నిర్వహిస్తారన్నారు. ఉత్తీర్ణత సాదించిన వారికి ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంని కల్పించి అనంతరం హెచ్సిఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పిస్తారన్నారు. బిట్స్ పిలాని, సస్త్ర వంటి ప్రముఖ యూనివర్సిటీలో ఉన్నత చదువుకి అవకాశం కల్పిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 8309561123, 7036363272 నంబర్లను సంప్రదించాలన్నారు.

## శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవ ప్రచార రథం ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని టౌన్ కొత్త రోడ్డు నందు వేంచేసి ఉన్న శ్రీ జగన్నాథస్వామివారి రథయాత్ర మహోత్సవములు 19వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగును ఈ సందర్భంగా శ్రీ జగన్నాథస్వామి వారి ప్రచార రథం స్థానిక దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ చేతుల మీదుగా స్వామివారి ఆలయం వద్ద ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రాజగోపాల్ రెడ్డి ఆలయ అర్చకులు జగన్నాచార్యులు ఆలయ సిబ్బంది స్థానిక వైసీపీ నాయకులు మారోజు శ్రీనివాస్ కంటుముచ్చు సాగర్ పాల్గొన్నారు.

## ఆర్థిక, ఆరోగ్య రంగాల్లో అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్

7వ పేజీ తరువాయి..

కాంత్ చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ఇంకా ఇతర దక్షిణాది రాష్ట్రాలకున్న ప్రాధాన్యాన్ని చెప్పకనే చెబుతున్నాయని అన్నారు. కొత్త పరిశ్రమలు స్థాపన సహా అన్ని రకాల వ్యాపార వాణిజ్య రంగాలకు దక్షిణాదిన ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అనువైన రాష్ట్రమని అనేక సర్వేలు ఇటీవల వెల్లడించాయని అన్నారు. కొత్త పెట్టుబడులకు పోర్టు ఆధారిత పరిశ్రమలు వ్యాపారాలకు ఏపీ అత్యంత ప్రయోజనకరమైన రాష్ట్రమని కూడా ఈ అధ్యయనాలు వివరిస్తున్నాయి. ఈ పెద్ద తెలుగు రాష్ట్రంలో గత నాలుగేళ్ళుగా కొనసాగుతున్న రాజకీయ వ్యాపార సుస్థిరత నూతన పెట్టుబడులను ఆకర్షిస్తున్నదని కూడా వార్తలొస్తున్నాయని అన్నారు.

### ఆరోగ్యరంగంలోనూ ఆంధ్రప్రదేశ్ ముందంజ

ప్రజారోగ్యంతో పాటు ప్రజల సర్వోతోముఖాభివృద్ధి కి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృ త్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఆంధ్రుల సామాజిక ప్రగతికి పెద్ద పీటవేస్తోం దని విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ మొదలు అనేక ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు వల్ల ఆర్థికశక్తిలేని పేద ప్రజలు సైతం ఏపీలో మెరుగైన వైద్యం చేయించుకోగలుగుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాల వల్ల లభించే కొనుగోలు శక్తితో పోషకాహారం తీసుకునే స్థితిలో ఉన్నారు. సకాలంలో చికిత్స ద్వారా రాష్ట్ర ఆర్థిక ప్రగతికి జనం దోహదం చేస్తున్నారని అన్నారు. జననేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2004-2009 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకున్న అనేక చర్యలు ప్రవేశపెట్టిన అనేక చికిత్సా కార్యక్రమాల ఫలితంగా నేడురెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆరోగ్యం విషయంలో దేశంలో మెరుగైన స్థితిలో ఉన్నారని గుర్తుచేశారు. పేద ప్రజలకు ఏపీ ప్రభుత్వం అందజేస్తున్న ఆహార ధాన్యాలు, ఇతర పోషక పదార్థాల వల్ల వారు ఆరోగ్యకర జీవనం గడుపుతున్నారు దేశంలో మధుమేహం తో ఇబ్బందిపడుతున్న ప్రజలకు సంబం ధించి వచ్చిన తాజా నివేదికలోని అంశాలు ఈ విషయం రుజువుచేస్తున్నాయని అన్నారు. భారతదేశంలో అసాంక్రమిక వ్యాధులకు సంబంధించి ఐసీఎంఆర్ రూపొందించిన తాజా నివేదికను విడుదల చేశారు. దేశ ప్రజల ఆరోగ్య స్థితిగతులు వివరించే ఈ నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మధుమేహుల సంఖ్య ఇతర రాష్ట్రాలతో పోల్చితే బాగా తక్కువ దయాబెటిస్ విషయంలో దేశంలోని మొత్తం 28రాష్ట్రాలు 3కేంద్రపాలిత ప్రాంతాల జాబితాలో ఆంధ్రా 19వ రాష్ట్రాల కన్నా ఏపీలో మధుమేహుల సంఖ్య తక్కువ అలాగే తెలంగాణ ఈ జాబితలో 17వ స్థానంలో ఉంది అనేక అనుకూల పరిస్థితులను అధిగమించి గత 4ఏళ్లగా ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక ఆరోగ్య రంగాల్లో మిగిలిన అనేక రాష్ట్రాలతో పోల్చితే చాలా మెరుగైన స్థితిలో ఉందని తాజా వార్తలు అధ్యయనాలు సూచిస్తున్నాయని విజయసాయిరెడ్డి అన్నారు.

## పట్టాలు తప్పిన గూడ్స్..

7వ పేజీ తరువాయి..

వందేభారత్ రైలు సుమారు 3 గంటలు ఆలస్యంగా నడుస్తోంది.

### రీషెడ్యుల్ చేసిన రైళ్ళు

రైలు నెంబర్ 20834 సికింద్రాబాద్-విశాఖల మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14న మధ్యాహ్నం మూడు గంటలకు బయలుదేరాల్సి ఉండగా ఈ రైలు రాత్రి 7 గంటలకు బయలుదేరింది. రైలు నెంబర్ 17243 గుంటూరు-రాయఘడల మధ్య నడిచే రైలు ఈ నెల 13న గుంటూరులో బయలుదేరి విజయనగరం వరకు నడిపారు. అలాగే రాయఘడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14వ తేదీన విజయనగరం నుంచి ప్రారంభమైంది. విశాఖ-కోర్బాల(18518) ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 09.05 గంటలకు విశాఖ నుంచి బయలుదేరాల్సి ఉండగా ఈ రైలు రాత్రి 11 గంటలకు బయలుదేరింది.

### రద్దయిన రైళ్ళు...

కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం కారణంగా పలు రైళ్ళను రైల్వే అధికారులు రద్దు చేశారు. రద్దయిన రైళ్ళ వివరాలు రైల్వే అదికారులు విడుదల చేశారు. వాటిలో రైలు నెంబరు 22856 తిరుపతి-సంత్రాగంజి ఎక్స్‌ప్రెస్ తిరుపతి నుంచి బయలుదేరే రైలు ఈ నెల 5వ తేదీన రద్దుయింది. రైలు నెంబరు 12839 హౌరా-ఎంజిఆర్ చెన్నై మెలు ఎక్స్‌ప్రెస్ హౌరా నుంచి బయలు దేరాల్సిన రైలు ఈ నెల 5వ తేదీన రద్దయింది.

### రైల్వే ప్రయాణీకులకు బిగ్ అలెర్ట్

మరీ ముఖ్యంగా విజయవాడ, హైదరాబాద్ వెళ్లే రైల్వే పాసింజర్లకు ముఖ్య గమనిక. బుధవారం తెల్లవారు జామున 3.35 గంటలకు తాడి - అనకాపల్లి మార్గంలో బొగ్గు లోడ్‌తో వస్తోన్న గూడ్స్ రైలు పట్టాలు తప్పడం తో... ట్రాక్ పూర్తిగా దెబ్బతింది. దీంతో విశాఖపట్నం నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు పాసింజర్ రైళ్లను, ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేసింది రైల్వే శాఖ. ఈ లిస్టులో జన్మభూమి ఎక్స్‌ప్రెస్, విశాఖ నుంచి గుంటూరు వెళ్లే సింహాద్రి ఎక్స్‌ప్రెస్, రత్నీచల్, ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లను ఇవాళ రద్దు చేయగా. గుంటూరు నుంచి విశాఖపట్నానికి వెళ్లే సంహాద్రి ఎక్స్‌ప్రెస్ జూన్ 15న కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అలాచే విశాఖ- సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 3 గంటలు ఆలస్యంగా నడుస్తోందని పేర్కొంది. ఇప్పటికే రైల్వే అధికారులు ట్రాక్ పునరుద్ధరణ పనులను శరవేగంగా చేపడుతున్నారు. అటు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో ఆధునికీకరణ పనుల కారణంగా విశాఖ నుంచి వెళ్లే పలు రైళ్ల రద్దు చేసినట్లు ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పష్టం చేసింది. విశాఖ - రాజమహేంద్రవరం (07467), రాజమహేంద్రవరం - విశాఖ (07466), కాకినాడ - విశాఖ (17267) ఎక్స్‌ప్రెస్, విశాఖ - కాకినాడ (17268) ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈనెల 18వ తేదీ వరకు రద్దు చేసింది.

## రైల్వే ప్రమాద పనులను పర్యవేక్షించిన డిఆర్ఎం సత్పతి...

### వాల్తేరు డివిజన్ సేవలు అమోఘమంటున్న డిఆర్ఎం ...

జ్ఞానాపురం, జూన్ 14, ప్రభాతవార్త

కోరమండల్ రైలు ఒరిస్సాలో ప్రమాదానికి గురైన సంఘటనలో రెస్క్యూ ఆపరేషన్ పనులు శరవేగం గా జరుగుతున్నట్లు వాల్తేరు డివిజన్ రైల్వే అధికారి (డిఆర్ఎం) అనూప్ సత్‌పతి తెలిపారు. సోమవారం ఆయన ఒరిస్సాలోని సంఘటనా స్థలంలో జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. వాల్తేరు డివిజన్ నుంచి 300 మంది రైల్వే రెస్క్యూ ఆపరేషన్ నిపుణులైన ఉద్యోగులను సంఘటనా స్థలానికి పంపించారు. వారంతా యుద్ధ ప్రాధికన పనులు నిర్వహిస్తున్నారు. జరిగిన ప్రమాదంలో ఏర్పడిన ఇబ్బందులు, ఇతర పనుల నిర్వహణలో వాల్తేరు డివిజన్‌కు చెందిన ఉద్యోగులు నిర్వహిస్తున్న శ్రద్ధ, బాధ్యత అమోఘమన్నారు. రికార్డు సమయంలో రీస్టోరింగ్ కార్యక్రమాలు నిర్వహించేదుకు పనులు చేపడుతున్నట్లు అనూప్ తెలిపారు. అలాగే విశాఖపట్టణంలోని రైల్వేస్టేషన్‌లో ప్రమాదానికి చెందిన హెల్ప్‌లైను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. విశాఖతో పాటు విజయనగరం, శ్రీకాకుళం స్టేషన్‌లలో కూడా హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. రైల్వే ప్రయాణికుల వివరాలతో కూడా జాబితాలను ఈస్ట్‌కోస్ట్ రైల్వే అన్ని స్టేషన్‌లలో ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. అలాగే ప్రమాదం సంధర్భంగా ఏర్పడిన ఇబ్బందుల్లో భాగంగా రద్దయిన రైళ్ళు, డైవర్సన్ రూట్‌లు, ఇతర వివరాలన్నీ కూడా స్టేషన్‌లలో ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ప్రమాద సంఘటనలో కోరమండల్ రైల్లో ప్రయాణించిన 178 ప్రయాణికుల్లో 145 మంది ప్రయాణికులు రైల్వే అధికారులకు అందుబాటులోకి వచ్చినట్టు డిఆర్ఎం తెలిపారు. స్టేషన్‌లోని మేనేజర్లు, ఆర్‌పిఎఫ్ సిబ్బంది కూడా బాధితులకు సహాయ, సహకారాలు అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. వాల్తేరు డివిజన్ పరిధిలో వైద్యపరమైన ఏర్పాట్లు, కేటరింగ్ సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నట్టు ఆయన తెలిపారు.

## ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కృషి

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ బాలాజీ నగర్, శ్రీకాంత్ నగర్, పెదగదిలి జంక్షన్ తదితర ప్రాంతాలలో జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా వార్డులోని సమస్యలను మేయర్ కమిషనర్ తో చర్చించారు. ముఖ్యంగా ఆర్లవ కళా ్యణమండపం పునర్ధర ్మ పనులు వేగవంతం చేయాలని ఆరులోవ జంక్షన్ అభివృద్ధి పరచాలని ఆరిలోవ ప్రధాన రోడ్డుపై ఉన్న దుకాణాలను తొలగించి వాటిని ఒక క్రమ పద్ధతిలో నిరి ్మంచి తిరిగి వారికే ఇవ్వాలని కేర్ హస్పిటల్ రోడ్డు వెడల్పు చేయాలని పలుచోట్ల బీటీ రోడ్డు నిర్మించవలసి ఉందని మేయర్, కమిషనర్ స్పందిస్తూ పనులు అంచలంచలుగా అభివృద్ధి చేయాలని కమిషనర్ ఆధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, డిడి హెచ్ దామోదరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ, ఏఎంఓ హెచ్ కిషోర్ ఏ ఈ అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో విశాఖ అభివృద్ధి శూన్యం

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

వైసీపీ పాలనలో విశాఖ అభివృద్ధి శూన్యం అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి ఎం శ్రీభరత్ అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ విశాఖ పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాలలో పర్యటిస్తాం విశాఖలో వైసీపీ పాలన లో అభివృద్ధి శూన్యం జీవన పరిస్థితులు దారుణంగా వున్నాయి అని అన్నారు. డ్రైనేజీ గోడలు కూలిపోయి ఏళ్ల గడుస్తున్న నిర్మాణాలు లేవు కాలుష్యం ఒక ప్రధాన సమస్యగా ఉందని దోమల బెడదకూడా విపరీతంగా వుంది అని అన్నారు. పేదలకు మేలు చేయాలనుకుంటే టిడ్కో ఇళ్లు ఇప్పటికీ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ ్నించారు. అమరావతిలో తొందరగా పేదలకు ఇళ్లు ఇవ్వాలన్న ఆతృతాదేనికి ఎయిడ్ స్కూల్ రద్దుతో సెయింట్ ఆంథోనీ సెయింట్ పీటర్ స్కూల్స్ మూత పడ్డాయి. చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. ఇచ్చిన పథకాలతో సంతోషంగా వున్నామని ఏ ఒక్కరూ చెప్పడంలేదు అని అన్నారు. ప్రతి వార్డులో పథకాలు ఆగిపోయాయన్న అంశాలే మా దృష్టికి వచ్చాయి అని చెప్పారు. హైదరాబాద్ తో పోటీ పడాల్సిన నగరం నానాటికి దిగజారిపోతోంది. అని అన్నారు. శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశంపార్టీ ఇంచార్జి గండి బాబ్జి మాట్లాడుతూ ఆరు వారాల పాటు మీకోసం మీ భరత్ కార్యక్రమం నిర్వహించము అని అన్నారు. ప్రజల కష్టాలు సమస్యలు స్వయంగా తెలుసుకున్నాము అని అన్నారు. ప్రజల కష్టాలు సమస్యలు స్వయంగా తెలుసుకున్నాము అని అన్నారు. పోర్టు ప్రదేశంలో బల్ ్క కార్గో బహిరంగంగా విడిచి పెడుతున్నారని అన్నారు.దీని వల్ల కాలుష్య సమస్య తీవ్రంగా వుంది దానికి ప్రత్యామ్నాయం చూపాలి అని చెప్పారు. పాతనగరంలో డ్రైనేజీ సమస్య వుంది తాగునీటి పైప్‌లైన్లు దెబ్బతినడంతో చాలా ప్రాంతాలలో కలుషిత నీటి సమస్య ఉందన్నారు. 33వ వార్డు వెంకటేశ్వర మెట్టలో భూములపై దేవాదాయ శాఖ విభాగం వేధింపులు ఎక్కువగా వున్నాయని అన్నారు. జగదాంబ, పూర్ణామార్కెట్ కూడళ్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కావాలి అని చెప్పారు. పాతనగరం వాసులకు సబ్బవరం పైడివాడ ఆగ్రహారం గ్రామాలలో గృహాలు ఎందుకు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## 19న అరకులోయలో బిజెపి బహిరంగ సభ

అరకులోయ, జూన్ 14, ప్రభాతవార్త

అరకులోయలో ఈనెల 19న భారతీయ జనతా పార్టీ బహిరంగ సభ జరుగుతున్నట్లు ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 9సం.ల సుపరిపాలన, సేవ, పేదల సంక్షేమం విజయవంతం చేసిన శుభ సందర్భంగా దేశవ్యాప్తంగా సభలు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా అరకులోయలో 19న భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీ కొత్తపల్లి గీత, మాజీ ఎమ్మెల్సీ పివి ఎన్ మాధవ్, రాష్ట్ర, జిల్లా నాయకులు కూడా ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్లు తెలియజేశారు. ఈ సభకు అల్లూరి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఇల్లులపై భారీ చెట్టు పడి నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి



అరకులోయ, జూన్ 14, ప్రభాతవార్త

అరకులోయ మండలం కొత్తభల్లుగుడ పంచాయితీ సొర్నాయి గుడ గ్రామంలో ఇటీవల కురిసిన కుండ పోత వర్షానికి భారీ వృక్షము ఈదురు గాలులకు కూలి సమీపంలో ఉన్న నాలుగు ఇండ్ల మీద పడటంతో నష్టపోయిన ఆదివాసీ పివిటిజి గిరిజనులును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని హుకుంపేట మండల జడ్పిటిసి సభ్యులు రేగం మత్యలింగం కోరారు. బుధవారం సోర్నాయి గుడ గ్రామాన్ని సందర్శించిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వర్షానికి భారీ చెట్టు నేల కొరవడంతో గ్రామానికి చెందిన పాంగి నగేష్, పాంగి మోతి, పాంగి విజయ్, పాంగి గోపాల్ ఇండ్లు నేలమట్టం అయినట్టు తెలిపారు. ఇల్లులు నేలమట్టం అవ్వడం వల్ల తీవ్రంగా ఆస్తి నష్టం జరిగిందని, అల్లూరి జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఈ సంఘటనపై ప్రత్యేక దృష్టిసారించి, నష్టపోయిన 4 కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సందర్శనలో స్థానిక ఎంపీటీసీ స్వాభి రామమూర్తి, పి.బాబురావు, గృహసారధి, వార్డు మెంబర్ పాంగి కృష్ణ మూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన బాధితులకు అండగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, జూన్ 14, ప్రభాతవార్త

అరకులోయ మండలం కొత్త బల్లుగుడ పంచాయితీ సోర్నాయిగుడ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షం కారణంగా నష్టపోయిన బాధితులను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్ని విధాలుగా ఆదుకుంటారని మండల జడ్పిటిసి సభ్యురాలు రంజపల్లి ఉషారాణి, స్థానిక సర్పంచ్ కొర్రా రాధిక, బ్యాంక్ చైర్మన్ బుర్జ హస్తన కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా యువజన జిల్లా అధ్యక్షుడు ఎల్‌బి కిరణ్ కుమార్, అరకు నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు పాంగి నరసింగరావు, సోషల్ మీడియా మండల కో-కన్వీనర్ జన్ని అర్జున్ తెలిపారు. బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ భారీ చెట్టు పడి నష్టపోయిన బాధితులను పరామర్శించేందుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాలతో సొర్నాయి గుడ గ్రామం వెళ్ళినట్లు చెప్పారు. గాలి ప్రభావంతో పాంగి గోపాల్, పాంగి మోతి, పాంగి విజయ్, పాంగి నాగేష్‌ల ఇల్లులపై చెట్టు పడి నాలుగు గృహాలు పూర్తిగా నష్టపోయినట్లు చెప్పారు. ఈ సంఘటనలో ఆస్తినష్టం సుమారు 5లక్షల వరకూ జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ తక్షణమే స్పందించారని, అయితే ఆయన అందుబాటులో లేకపోవడంతో ఆయన ఆదేశాల తో తాము సొర్నాయి గుడ గ్రామానికి చేరుకుని బాధితులను పరామర్శించినట్లు చెప్పారు. తక్షణ సహాయంగా రేకులు, నిత్యావసర సరుకులు వారికి అందిస్తారని అన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి కూడా సహాయం అందేవిధంగా ఎమ్మెల్యే కృషి చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు స్వాభి రామ్మూర్తి, శెట్టి గోపాల్ జన్ని నరసింహమూర్తి, స్థానిక నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన చంద్రంపాలెం గ్రామ దేవత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఉత్సవాలు

పీఎం పాలెం, జూన్ 14, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం గ్రామ దేవత చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువై యున్న శ్రీ దుర్గాలమ్మ ఉత్సవాలు గత నెల 5న ప్రారంభం అయి నిన్న రాత్రి 12గం.లతో ఘనంగా ముగిశాయి. ముఖ్యంగా 12న సోమవారం తొలేళ్లు ఉత్సవం జరిపి ఆ రాత్రికి భాగవతం, పౌరాణిక ఘట్టములు రాష్ట్ర స్థాయి నటులచే ప్రదర్శించారు. 13న మంగళవారం ప్రధాన పండగ రోజు తెల్లవారు జామున చద్దన్నం దండి, ఉదయం జోగి దండి, నూకాలమ్మ పసుపు కుంకుమ సమర్పించి, అనంతరం ఉయ్యాల కంబాల ఎత్తి మధ్యాహ్నం 3గం.కు పాలధార తిరిగి, అనంతరం అమ్మవారి గటాలు గ్రామంలో తిరిగాయి. అనంతరం అమ్మవారి సంబరం ప్రారంభం ముందుగా అమ్మవారిని ఉయ్యాలలో పెట్టి ఊపడం అక్కడ నుండి సంబరం మేళ తాళాలు మంగళ వాయిద్యాలు, వివిధ నేల డాన్సులు పలుసాంస్కృతిక కార్యక్రమాలతో భారీ మందుగుండు సామగ్రి ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలో అన్ని వీధులు తిరుగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి అనుపు కార్యక్రమం రాత్రి 12గం.ల సమయంలో ఘనంగా పూర్తిచేయడం జరిగింది,ఈ సందర్భంగా భారీ మందుగుండు సామగ్రి కార్చడం జరిగింది, ఈ సందర్భంగా ప్రముఖులు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఘనంగా శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఉత్సవాలు జరగడానికి సహకరించిన భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి, పోలీసువారికి, జివిఎంసి అధికారులకు, మధురవాడ పురప్రజలకు, చంద్రంపాలెం గ్రామస్తులకు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అతిథులు, బంధు మిత్రులకు చంద్రంపాలెం గ్రామపెద్దలు, శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, చంద్రంపాలెం గ్రామస్తులు ఈ ఉత్సవాలకు ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా రక్తదాతల దినోత్సవం

పాడేరు, జూన్ 14, ప్రభాతవార్త

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం పాడేరు ఆధ్వర్యంలో రక్తచైతన్య కర్త రాష్ట్ర సేవ పురస్కార్ అవార్డు గ్రహీత గణేష్ కొమ్మోజు సహకారంతో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, విశిష్ట అతిథిగా ఐటిడిఎ పిఒ సబ్ కలెక్టర్, అభిషేక్, ట్రైనింగ్ కలెక్టర్ అశితోష్ శ్రీవాస్తవ, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు ఆరోగ్యవంతులైన రక్తదాతలు ప్రతి మూడు నెలలకి ఒకసారి రక్తదానం చేయాలని అన్నారు. అలాగే అల్లూరి సీతారామ రాజు జిల్లా కు ఎలాంటి వైద్య సహాయం అయినా ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తామని అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవను పెంపొందించుకోవాలని సూచించారు. సిఆర్పిఎఫ్ జవాన్ లు సేవలు అమోహమని కొనియాడారు. డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా పలువురు రక్తదానం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జమాల్ భాష, ప్రభుత్వ ఆసుపత్రి డా.జి రూపకళ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టిఅబ్బాయి, రెడ్ క్రాస్ సిబ్బంది, టెక్నీషియన్ రాజా బాబు, రెడ్ క్రాస్ సభ్యులు,జయ లక్ష్మి, సూర్యారావు, లోహితస్, సుబ్రహ్మణ్యం, సింజీవ్, గౌరీ శంకర్, సిబ్బంది, సత్యనారాయణ, బి. మణికుమారి, కే ప్రసాద్, డిగ్రీ కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## దారకొండలో వైభవంగా శ్రీ సీతారాముల నూతన దేవాలయం ప్రారంభం

### తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ రూ.10 లక్షల ఆర్థిక సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిధులు మంజూరు



గూడెంకొత్తవీధి, జూన్ 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలం దారకొండ కోలనీలో బుధవారం ఉదయం 9:30గం. కు శ్రీ సీతారాముల నూతన దేవాలయం దేవతా మూర్తుల విగ్రహాలను వేదమంత్రాలతో ప్రతిష్ట చేయడం జరిగింది. అందరి నోట రామ నామంతో దారకొండ గ్రామం పులకించి పోయింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ గొర్లె.గణేశ్వరరాజు మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత 5 దేవాలయాలు రెండోవ విడత 12దేవాలయాలు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) (శ్రీవాణి ట్రస్ట్) ప్రతి దేవాలయానికి 10 లక్షల నిధులు మంజూరు చేసారని జిల్లాలో రెండు విడతలుగా ఇచ్చిన 17 దేవాలయాలకు 15 దేవాలయాలు ప్రారంభించడం జరిగిందని మిగితా రెండు దేవాలయాలు ఈ నెల 30న ప్రారంభిస్తామని తెలిపారు. ఏ గ్రామంలో దేవాలయం నిర్మాణం అవుతుందో ఆ దేవలయం కేంద్రంగా అదే గ్రామానికి చెందిన గిరిజన వ్యక్తికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో వేదపండితులు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో జీకేవీధి మండలం దారకొండ కోలనీలో శ్రీసీతా రాముల దేవాలయం, పెదబయలు మండలం అల్లంపుట్ శ్రీ సీతారాముల దేవాలయం, పాడేరు మండలం బడిమెల కోలనీలో త్రినాథ్ స్వామి దేవాలయం ఈ రోజున ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. రేపు అనంతగిరి మండలం గుమ్మాలో శ్రీ సీతారాముల దేవాలయం విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని అలాగే సోమవారం హుకుంపేట మండలం గత్తుం గ్రామంలో శ్రీ సీతారాముల దేవాలయం, ముంచింగ్ పుట్ మండలం బోంద్రుగూడ గ్రామంలో శ్రీ సీతారాముల దేవాలయం విగ్రహ ప్రతిష్ట చేసినట్టు తెలిపారు. దారకొండ పీఠాధిపతి సద్గురు గొర్లె రామయ్య స్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి, ఆడారి సుహాసిని వనవాసీ కళ్యాణం జీకేవీధి మండల కన్వీనర్ కొర్రా రాము, ధర్మప్రచారక్ వీరముష్టి వీరాస్వామి దేవాలయం కమిటీ సభ్యులు సుంకరి దార వెంకట ప్రసాద్, శెట్టి రూప, గడుతూరి రాములమ్మ, సాలం మోహన్‌రావు భక్తులు పాల్గొన్నారు. పెద్దలకు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.

## 2023 నీట్ ర్యాంకుల్లో కృష్ణాపురం గ్రామ విద్యార్థి ప్రతిభ..



పద్మనాభం, జూన్ 14, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన జామి తోయజాక్షణ 2023 ఆల్ ఇండియా నీట్ ర్యాంకుల్లో ఓపెన్ కేటగిరి విభాగంలో ఆల్ ఇండియాలో 1957 ర్యాంకు ఓబిసి ఆల్ ఇండియాలో 557ర్యాంకు సాధించను 720, మార్కులకు గాను 676 తెచ్చుకొని ఈ అత్యుత్తమ ర్యాం కులను సాధించుటచే గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. సంగివలసలో ఉన్న శశి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్లో ఇంటర్మీడియట్ వరకు చదువుకొని ఈ ఘనతను సాధించుటచే స్కూల్ యాజమాన్యం జామీ తోయ జాక్షనకు అభినందనలు తెలిపారు. ఘనమైన ర్యాంకు తెచ్చుకొనుటచే తల్లిదండ్రులు జామి మహేష్ కొండమ్మ దంపతులు మాట్లాడుతూ పట్టుదలతో చిన్నప్పటినుండి విద్యపై ఆసక్తి కనబరిచేవాడిని చదువులో రాణించి గ్రామానికి సమాజానికి మంచి సేవ చేయాలని ఎల్లప్పుడూ ఆలోచనతో ఉండేవాడని తెలిపారు.

## పి.గంగవరంలో జన భాగస్వామ్య బాగిదారి కార్యక్రమం నిర్వహణ



గూడెంకొత్తవీధి, జూన్ 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలం ప్రాజెక్ట్ దార కొండ సెక్టర్ పరిధిలో గల పి గంగవరం అంగన్వాడి సెంటర్ పరిధిలో జన భాగస్వామ్య భాగిదారి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కృష్ణకుమారి మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పూర్వ ప్రాథమిక విద్య ద్వారా పిల్లల్లో మానసిక శారీరక సాంఘిక బాషభివృద్ధి గణితాభివృద్ధి మేదభివృద్ధి పెరుగుతుందన్నారు. చిన్ననాటి నుండి పిల్లలలో అన్ని అభివృద్ధి అలవాట్లు మెరుగుపరచడంలో జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గంగవరం అంగన్వాడి టీచర్ సత్యవతి, వార్డు మెంబర్ పాంగి పుల్లయ్య, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కే.నాయుడుపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం



చోడవరం, జూన్ 14, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ బుధవారం.ఉదయం చోడవరం నియోజకవర్గ పరిధిలోగల రోలుగుంట మండలం కే.నాయుడు పాలెం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో మరల వాటిని పొందాలన్నా మరిన్ని సంక్షేమాలు అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నీట్ యూజీ పరీక్షలో సత్తా చాటిన ఉదయ్



మాడుగుల, జూన్ 14, ప్రభాతవార్త

నీట్ యూజీ పరీక్షలో అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం ఎం.ఆలమండ గ్రామ సర్పంచ్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ దాడి జగన్ రెండవ కుమారుడు ఉదయ్ కుమార్ 610 మార్కులు సాధించి సత్తా చాటాడు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం ఉదయ్ డిప్యూటీ సియం ముత్యాల నాయుడుని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఉదయ్‌ని మంత్రి అభినందించి సత్కరించారు. మరింత ఉన్నత స్థాయికి చేరాలని డిప్యూటీ సిఎం సూచించారు.

## ఉత్తమ అధికారిగా ఎస్.రాయవరం తహశీల్దార్ శ్యామ్ కుమార్

ఎస్.రాయవరం, జూన్ 14, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండల తహశీల్దార్ కె్ష.శ్యామ్ కుమార్ ఉత్తమ అధికారిగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా భావంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసి, అర్హులైన ప్రతీ ఒక్కరికి తన సేవలతో ఉత్తమ ప్రతిభ కనపరిచిన తహసీల్దార్ శ్యామ్ కుమార్ ప్రభుత్వం చేపట్టిన భూమి రీసర్వే, జగనన్నకు చెబుదాం, జగనన్న ఇళ్ల పట్టాలు, పేదలందరికి ఇళ్ళు లాంటి కార్యక్రమాలతోనే కాకుండా, కార్యాలయానికి వచ్చిన ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, రైతుల భూ సమస్యలను త్వరతగతిన పరిష్కరిస్తూ మన్ననలు పొందిన శ్యామ్ కుమార్‌ను గుర్తించి అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, సంయుక్త కలెక్టర్ జాన్వీ చేతుల మీదుగా ఉత్తమ తహశీల్దార్ అవార్డును బహుకరించారు.

## ఎంసెట్లో 33వ ర్యాంకు సాధించిన లక్ష్మి సూర్య

మాడుగుల, జూన్ 14, ప్రభాతవార్త

ఎంసెట్లో కేజీ పురం గ్రామానికి చెందిన కాళ్ళ లక్ష్మి సూర్య అనే విద్యార్థి 33 ర్యాంకు సాధించాడు. ఇతడు మాడుగుల మండలం కే జే పురం గ్రామానికి చెందిన కాళ్ళ చిన అప్పలనాయుడు, ఉదయశ్రీ దంపతుల కుమారుడు. ఏపీ ఎంసెట్లో 33ర్యాంక్ సాధించి ఉన్నతమైన స్థానాన్ని సాధించినదుకు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో అందరు అభినందనలు తెలుపుతున్నారు. గత నెలలో విడుదలైన జేఈఈ మెయిన్స్‌లో కూడా ఇతడు జాతీయస్థాయిలో 94 ర్యాంకు ఓబీసీ విభాగంలో 14 ర్యాంకు సాధించాడు. చిన్ననాటి నుంచి చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ తన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నాడని కొనియాడుతున్నారు.

## దిశ యాప్‌పై అవగాహన

చోడవరం, జూన్ 14, ప్రభాతవార్త

చోడవరం పట్టణంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆవరణలో దిశా యాప్‌పై బుధవారం చోడవరం ఆర్టిసి కాంప్లెక్స్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు ప్రయాణికులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కానిస్టేబుల్ శ్రీదేవి ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## 16వ వార్డు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

16వ వార్డు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నగర్ మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె మూడవ జోన్ 16వ వార్డు పరిధిలోని కృష్ణా కాలేజీ ఏరియా భానునగర్ కేఆర్ఎం కాలనీ హెచ్‌బి కాలనీ తదితర ప్రాంతాలలో జీవిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ,వార్డు కార్పొరేటర్ మొల్లి లక్ష్మితో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వార్డులో ముఖ్యంగా రోడ్లపై భవన నిర్మాణ సామగ్రి వేస్తున్నారని వాటిని నిరోధించాలన్నారు. పారిశుధ్యం సరిగా నిర్వమించడం లేదని పారిశుధ్య నిర్వహణలో దృష్టి సారించాలన్నారు. భాను నగర్లో ఉన్న ఖాళీ ప్రాంతాన్ని శుభ్రం చేసి దాని చుట్టూ కంచి వేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు వార్డులో తక్కువగా ఉన్నారని వీధిలైట్లు సరిగా వెలగడం లేదని కుక్కలు అధికంగా ఉన్నాయని భాను నగర్లో రహదారి పనులు చేపట్టాలని భూగర్భ డ్రైనేజీ పొంగుతుందని అబ్దుల్ కలాం పార్కును ఆధునికరించాలని ఖాళీ ప్రాంతాలను పార్కులుగా అభివృద్ధి చేయాలని స్థానిక కార్పొరేటర్ మేయర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ సభ్యులు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని కొన్ని పనులకు అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి ఏఎంఓహెచ్ డాక్టర్ రాజేష్, జీవిఎంసీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రాయదుర్గ మెట్రోస్టేషన్ వద్ద అరుకువ్యాలీ కాఫీ షాపు ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 14, ప్రభాతవార్త

విశాఖ హైదరాబాద్ రాయదుర్గ మెట్రో స్టేషన్ వద్ద అరుకు వ్యాలీ కాఫీ షాప్ ప్రారంభించిన ఏపీ గిరిజన కార్పొరేషన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జీసీసీ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి మేనేజింగ్ డైరెక్టర్ సురేష్‌కమార్ ఐఎఎస్ బుధవారం ఆంధ్రప్రదేశ్ గిరిజన కార్పొరేషన్ హైదరాబాదులోని హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో సాఫ్ట్వేర్ హబ్ గా వున్న రాయదుర్గ మెట్రో స్టేషన్ వద్ద ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జిసిసి ఉత్పత్తి అరుకు వ్యాలీ కాఫీ అవుట్ లేట్ ని ప్రారంభించింది ఈకార్యక్రమంలో బుల్లితెర ప్రముఖులు సెల్వరాజ్ కమెడియన్‌రాంప్రసాద్ మూవీ డైరెక్టర్ డమరుకంఫేమ్) శ్రీనివాసరెడ్డి జెమిని శ్రీనివాస్ (యాక్టర్ భార్యామణి ఉల్లాసంగా ఉత్సాహంగా ఫేమ్ స్పెషల్ ఆఫీసర్ టెంపులు టూరిజం) ఇతర జిసిసి ఉద్యోగులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అతిధులు అరుకు కాఫీ రుచి చూసి చాలా బాగుందన్నారు. చైర్‌పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ అతిధులుగా గిరిజన ప్రొడక్ట్స్ బహుమతిగా అందజేశారు.

## డబ్బు కట్టలేదని వైద్యం నిలిపేయడంతో రోగి మృతి

7వ పేజీ తరువాయి..

వివరాలిలా ఉన్నాయి, పూర్ణామార్కెట్ ప్రాంతానికి చెందిన ఎల్లా కనకరాజు (52) మార్కెట్ గేటు వద్ద పుష్పలు అమ్మకొంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గత శుక్రవారం మధ్యాహ్నం ఆయాసం రావడంతో కుటుంబ సభయలు కనకరాజును రాంనగర్‌లోని కేర్ ఆసుపత్రి లో చేర్పించారు. రోగిని పరిశీలించిన వైద్యులు గుండె భాగంలో స్టంట్స్ వేయాలని చెప్పి ముందుగా లక్ష రూపాయలు కట్టించుకున్నారు. తర్వాత కనకరాజు గుండె భాగంలో వైద్యులు స్టంట్స్ వేశారు. అయితే రోజురోజుకూ కనకరాజు పరిస్థితి విషమంగా మారడంతో ఓపెన్ సర్జరీ చేయాలని ఇందుకోసం రూ. 3 నుంచి రూ.5లక్షల వరకూ ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. దీంతో రోగి బంధువులు తమకు తెలిసిన మరో ప్రైవేట్ ఆసుపత్రిలో సంప్రదించగా ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా సర్జరీ చేసుకోవచ్చుని అక్కడి సిబ్బంది తెలిపారు. స్టంట్స్ వేధాక సర్జరీ వీలు కాదని సాధారణంగా అవి వేయకుండా సర్జరీ చేస్తారని చెప్పినట్టు కనకరాజు సోదరి లత తెలిపారు. కేర్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ ఉన్నప్పటికీ దాన్ని తమకు అమలు చేయలేదని ఈ విషయమై కేర్ ఆసుపత్రి సిబ్బందిని నీలదదీశామని లత తెలిపారు. ఈ నేపథ్యంలో మిగిలిన డబ్బులు చెల్లించలేదని చికిత్స ఆపేశారని ఫలితంగా కనకరాజు మృతి చెందినట్లు ఆమె ఆరోపించారు. దీంతో కనకరాజు మృతదేహాన్ని గుట్టుచప్పుడు కాకుండా మంగళవారం రాత్రి ఆసుపత్రి వెనుక గేటు నుంచి బయటకు తీసుకెళ్లే ప్రయత్నం కేర్ హాస్పిటల్ యాజమాన్యం చేశారని అనుమానంతో తాము మృతదేహాన్ని పరిశీలించడంతో కేర్ నిర్వాహకం బయటపడిందని ఆమె తెలిపారు. వెంటనే తమ కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈనేపధ్యంలో తమకు న్యాయం చేయాలని అప్పటి వరకూ ఆసుపత్రి నుంచి కదిలేది లేదంటూ మృతుడు కనకరాజు కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి ఆందోళనకు దిగారు పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఘటన స్థలానికి నైట్ రౌండ్స్‌లో ఉన్న సీఐ వి శ్రీనివాస్‌రావు ఎస్ ఐ డి రాము, ఏఎస్ఐ పీవీవీ సత్యనారాయణ చేరుకోని సంఘటనపై వివరాలు సేకరించారు. కనకరాజుకు స్టంట్స్ వేసింది సీనియర్ ఇంటర్వెంషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి వి వి ఎన్ ఎం కుమార్ అని సర్జరీ చేయాల్సిన డాక్టర్ రిజైన్ చేశారని కేర్ సిబ్బంది తెలిపారు. ఆరోగ్యశ్రీకి అర్హత ఉన్నా రోగికి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. అయితే వెంటిలేటర్‌పై ఉన్నవారికి ఆరోగ్యశ్రీ వర్తించదని ఆసుపత్రి సిబ్బంది బెబుతున్నారు. అయితే కనకరాజు కుటుంబ సభ్యులు ఆందోళన విరమించక పోవడంతో దిగి వచ్చిన ఆసుపత్రి యాజమాన్యం నష్టపరిహారం కింద మృతుడు కుటుంబ సభ్యులకు కొంత నగదు ఇచ్చేందుకు అంగీకరించడంతో వివాదం సద్దుమణిగింది.

## సీనియర్ జాతీయ టైక్వాండో పోటీల్లో జిల్లాకు పథకాలు



**విజయనగరం, జూన్14 (ప్రభాత వార్త) :** ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు డెహ్రాడూన్ ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగిన 38వ సీనియర్ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో విజయనగరం జిల్లాకు చెందిన గగన్ సాగర్ సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. వై.భార్గవి బ్రాంజ్ మెడల కైవసం చేసుకున్నారు. విజయనగరం జిల్లాలో మొట్టమొదటి సారిగా సీనియర్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో మెడల్ సాధించినవారు వీరిద్దరే. జిల్లా టైక్వాండో అసోసియేషన్, ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా స్వాగతం పలుకుతూ ఇద్దరికి సన్మానించారు. వీరిని జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, సి.హెచ్.వేణుగోపాలరావు, ట్రెజరర్ అవునాపు విక్రమ్, ఉషు అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాసు, సెపక్తక్రా అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ అభినందించారు.

## నూతన సచివాలయాన్ని ప్రారంబించిన బొత్స



**గంట్యాడ, జూన్14 (ప్రభాత వార్త) :** మండలంలోని మధుపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవణాన్ని గజపతినగరం శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పరిపాలన చేరువ చేసిన ఘనత వైయస్‌ఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పారదర్శక పాలనకు సచివాలయ వ్యవస్థ ఒక ఉదాహరణగా మిగిలిందన్నారు. ప్రభుత్వం ద్వారా ఎవరికి ఏ లబ్ధి కావాలన్నా సచివాలయానికి వెళితే సమస్య పరిష్కారం అయ్యేటట్లు సచివాలయ వ్యవస్థ రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హైమావతి, జడ్పిటిసి వర్రి నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ నెమలి ముత్యాలనాయుడు, గ్రామ సర్పంచ్ శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ, వివిధ గ్రామల వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపద్బాందువుడు గొంప క్రిష్ణ



**శృంగవరపుకోట, జూన్ 14 ప్రభాతవార్త :** చాలా మంది నేనున్నాను, అండగా ఉంటాను, ఇచ్చిన హామీలు నెరవేరుస్తాను, నాది భరోసా అంటూ అనేక వాగ్దానాలు చేస్తుండడం మనం నిత్యం చూస్తునే ఉన్నాం... వింటునే ఉన్నాం...కానీ వాగ్దానాలు నిలబెట్టుకోవడంలో అది కొందరికే సాధ్యం. అయితే ఆ కొందరిలో ఒకరు ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ.ఇక గొంపక్రిష్ణ ఇప్పటికే వ్యక్తి గతంగా అలాగే టీడీపీపార్టీ తరపున తన సొంత డబ్బులతో చాలా సేవా కార్యక్రమాలు, ప్రమాద బాదితులకు ఆర్థిక సహాయం, ఆపదలో ఉన్న వారిని ఆపద్బాంధవుడిలా ఆదుకోవడం ఇలా అనేక కార్యక్రమాలను చేపడుతున్న సంగతి అందరికీ తెలిసిందే.అదేవిధంగా గత నెలలో మండలంలోని సంతగైరమ్మపేట గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు చిరు వ్యాపారుల కుటుంబాలు సర్వం కోల్పోయిన విషయం తెలిసిందే. ఈవిషయం తెలుసుకున్న యువనేత గొంపక్రిష్ణ ఆసమయంలో సంఘటన ప్రాంతానికి చేరుకుని బాదిత కుటుంబాలను పరామర్శించి వెంటనే ఒక్కోక్క కుటుంబానికి మూడువేల రూపాయల నగదు, బియ్యం బస్తా, నిత్యవసర సరుకులును అందజేశారు. అగ్ని ప్రమాదంలో రెండు కుటుంబాలకు చెందిన టిఫిన్ షాపులు, మరో రెండు కుటుంబాలకు చెందిన బార్బర్ షాపులు దగ్ధమవడంతో టిఫిన్ షాపులకు సంబంధించి నాలుగు చక్రాల కొత్త తోపుడు బళ్ళను అలాగే బార్బర్ షాపులకు సంబంధించి కొత్త సామాగ్రిని అందజేస్తామని యువనేత గొంప అప్పుడు బాదితులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా అప్పుడు ఇచ్చిన హామీ మేరకు యువనేత గొంపక్రిష్ణ బాదితులకు నాలుగు చక్రాల తోపుడు బళ్ళను, సామాగ్రిని అందజేసి అండగా నిలిచారు. మొత్తం మీద ఇటు సేవా కార్యక్రమాల్లోనూ అటు ఆపదలో ఉన్నవారిని ఆపద్బాంధవుడిలా ఆదుకోవడంలోనూ యువనేత గొంపక్రిష్ణ అందరికీ ఆదర్శంగా నిలుస్తుండడం విశేషమే కదా.

### చెత్త నుండి సంపద కేంద్రాల

## నిర్మాణాలను వేగవంతం చేయాలి : ఎంపీడీఓ



**తెర్లాం, జూన్ 14 ప్రభాతవార్త :** చెత్త నుండి సంపద కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షను నిర్వహించిన ఎంపీడీఓ ఈ సందర్భంగా చెత్తనుండి సంపద కేంద్రాల నిర్మాణాలు, హార్టికల్చర్ అంచనా వివరాలు, అవెన్యూ ప్లాంటేషన్, షెడ్యూల్ కులాల వారికి శతశాతం పనిదినాల కల్పన, పనుల నిర్వహణ, కొలతలు, వేతన, పనుల బిల్లుల చెల్లింపులు, సగటు వేతనం, ఎమ్.బుక్ నిర్వహణ తదితర అంశాలపై సమీక్షను నిర్వహించి ఎంపీడీఓ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వారికి పనుల కల్పన శత శాతం కల్పించాలని, అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలు సంరక్షణ చేయాలని డిమాండును కల్పించిన ప్రతీ వేతనదారుడు పనికి సమయానికి వచ్చి అప్పగించిన కొలతలు పూర్తిచేసుకొనేట్లు చూడాలని క్షేత్ర సహాయకులకు ఆదేశించారు. ఎం.బుక్ లు సక్రమంగా నిర్వహించా లని, చెల్లింపులు సకాలంలో ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు ఆదేశించారు. పనుల పురోగతిని ఎప్పటికి అప్పుడు సమీక్షించాలని మరియు లిచెత్త నుండి సంపద కేంద్రాలు అందుబాటులో లేని పంచాయతీలకు నిర్మాణాలు చేపట్టి ఆచరణలోనికి తీసుకురావాలని, దాని ద్వారా తయారయ్యే సేంద్రియ ఎరువు అమ్మకం చేపట్టాలని హార్టికల్చర్ కొరకు ప్రతీ పంచాయతీ నుండి కనీసం ఒక ఎకరానికి అంచనా వేసి వివరాలను సమర్పించాలని అదనపు కార్యక్రమ అధికారికి కోట సుశీలకు సూచించారు.

## గ్రామ స్థాయిలోనే రిజిస్ట్రేషన్ సేవలు




**పార్వతీపురం, జూన్ 14 ప్రభాతవార్త :** రీసర్వే పూర్తయిన గ్రామాలలో రిజిస్ట్రేషను సేవలను అందించాలని ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఉదయం ముఖ్య మంత్రి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, జాయింటు కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్‌లతో ప్రభుత్వ పథకాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జగనన్నకు చెబుదాం, గడప గడపకు మన ప్రభుత్వం, జాతీయ ఉపాధి హామీ పథకం, జగనన్న గృహపథకం, వ్యవసాయం, జగనన్న భూహక్కు భూరక్ష పథకాల పురోగతిని సమీక్షించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ నుండి జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. వాలంటీరు, సచివాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రతిఇంటికి వెళ్లి వారి ఇంటిలో గల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తారన్నారు. సర్టిఫికెట్స్, ఫించన్లు తదితర సమస్యలను పరిష్కరించుటకు మండల, మున్సిపాలిటీ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయబడతాయని, ఆ కమిటీ ముందుగా నిర్ణయించిన తేదీ ప్రకారం ప్రతి గ్రామానికి వెళ్లి ఆ గ్రామంలో గుర్తించిన సమస్యలను పరిష్కరిస్తారని, ధృవపత్రాలు, పథకాలు అక్కడకక్కడే మంజూరు చేయబడతాయని తెలిపారు. జూలై నెల నుండి గ్రామంలోనే సర్వే, మ్యుటేషను,రిజిస్ట్రేషను సేవలను అందించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అమలును జిల్లా కలెక్టరు నిరంతరం పర్యవేక్షించాలని, పనులు నాణ్యత విషయంలో రాజీపడకూడదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా నుండి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టరు ఆర్. గోవిందరావు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు విక్రాంత్ పాటిల్, జిల్లా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జేవీకే కిట్లు పంపిణీ చేసిన ఎంఈఓ



**వంగర, జూన్ 14 ప్రభాతవార్త :** మండలంలో బుధవారం ఎంఈఓ వై.దుర్గారావు, ఎంపిపి వంగర పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించి విద్యార్థులకు తగు సూచనలు సలహాలను అందించారు. ఉపాధ్యాయులుకు నూతన విద్యా సంవత్సరం లో పాటించాల్సిన విధానాలపై సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు.విద్యార్థులుకు బుక్స్ జెవికె కీట్స్ తన చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, మల్లేష్ పాల్గొన్నారు.

### కాంట్రాక్టు ఉద్యోగులను

## పర్మినెంట్ చేయడం చారిత్రాత్మకం

### ఉద్యోగ సంఘం ప్రతినిధులు - ఎంఎల్ఎ బడ్డుకొండకు సత్కారం



**విజయనగరం, జూన్ 14 ప్రభాతవార్త :** కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసును క్రమబద్దీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలువురు ఉద్యోగులు నెల్లిమర్ల ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. డెంకాడ మండలంలోని మోపాడలో ఆయన స్వగృహం వద్ద కలిసిన వీరు థ్యాంక్యూ సిఎం, థ్యాంక్యూ ఎంఎల్ఎ కార్యక్రమంలో భాగంగా ఆయనను పుష్పగుచ్ఛం, దుశ్శాలువతో ఘనంగా సత్కరించడంతో పాటు సిఎం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ ప్రతినిధులు ఆరిపాక బాబూవిశ్వేశ్వరరావు, మండా రామచంద్రప్రసాద్,దుర్గారావు, బంగారుబాబు తదితరులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులను సిఎం జగన్మోహనరెడ్డి పర్మినెంట్ చేసిన ఘటన చారిత్రాత్మకమని, చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను వేడుకున్నా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవని, సిఎం జగన్ మోహనరెడ్డి మాత్రం తమను గుర్తించి పర్మినెంట్ చేయడం ద్వారా తమ కుటుంబాలకు న్యాయం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో గోవింద్, ఉమా, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



**కురుపాం, జూన్ 14 ప్రభాతవార్త :** వృద్దులకు చీరలు, తువ్వల్లు, లుంగీలు, స్టీల్ గ్లాస్‌లు పంచిన వృద్ధమిత్ర కె.కృష్ణ మూర్తి, హెడ్ కానిస్టేబుల్ పంపిణీ చేశారు. బుధవారం కురుపాం మండలం బియ్యల వలస గ్రామ పంచాయతీ గిందిలోవలో పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్లో పని చేయుచున్న హెడ్ కానిస్టేబుల్ కె.కృష్ణమూర్తి కురుపాం మండలం, బియ్యాలవలస పంచాయతీ, గొండిలోవ గిరిజన గ్రామంలో 40 మంది పేదలకు చీరలు, తువ్వాల్లు, లుంగీలు, స్టీలు గ్లాసులు జిల్లా గ్రీవెన్స్ విభాగం అద్యక్షుడు శెట్టి నాగేశ్వరరావు సమక్షంలో పంపిణీ చేశారు. గ్రామస్తులు అందరూ కృష్ణమూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్ సభ్యులు రాగాల శ్రీనివాసరావు మాస్టర్, గ్రామ పెద్దలు బిడ్డిక వెంకట రావు, బిడ్డిక రమేష్, రాజు, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మేయర్



**విజయనగరం కార్పొరేషన్, జూన్14 (ప్రభాత వార్త) :** నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలో 48వ డివిజన్ గాజులరేగలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీస్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తోపాటు విజయలక్ష్మి పాల్గొన్నారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి నిర్మాణానికి, కాలువలు, వీధి దీపాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ పీవీవీడీ కమిషనర్ ప్రసాదరావు, స్థానిక కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ జోనల్ ఇన్‌ఛార్జి బోడసింగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంబంగిని సన్మానించిన కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లు




**బొబ్బిలి, జూన్14 (ప్రభాత వార్త) :** కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బొబ్బిలి నియోజకవర్గ కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లు స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే స్వగ్రామం పక్కి విచ్చేసి ఎమ్మెల్యే శంబంగిని కలిశారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే శంబంగిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయడం వల్ల కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాల్లో సంతోషాలు నింపారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులను ఉద్దేశించి తీసుకున్న నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేసారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతరం హిస్టరీ జూనియర్ లెక్చరర్లు అసోసియేషన్ క్యాలెండర్ ఆయన చేతులు మీదుగా ఆవిష్కరించారు.

## మహిళలకు దిశ చట్టంపై అవగాహన



**రామభద్రపురం, జూన్ 14 ప్రభాతవార్త :** మండలంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ మెయిన్ రోడ్డు నాలుగు రోడ్ల కూడలిలలో బుధవారం జిల్లా ఎస్పీ దీపికపాటిల్ ఆదేశానుసారం మహిళలు యాప్‌ను ఏవిధంగా ఉపయోగించాలో అందరూ తెలుసుకోవాలని ఎస్ఐ సురేంద్రనాయుడు అవగాహన కల్పించారు. దిశ చట్టం యాప్ మహిళలకు గొప్పవరమన్నారు. రక్షణ అని ఉద్ఘాటించారు.

## వరి క్వింటాకి అదనంగా 300 రూపాయలు పెంచాలి



**రామభద్రపురం, జూన్ 14 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం 20-23, 24వ సంవత్సరానికి వరికి క్వింటాకి అదనంగా 143 రూపాయిలు పెంచిదని, గతంలో క్వింటా వరికి 2040 రూపాయలు ఉండేదని, ఇప్పుడు వ్యవసాయ పెట్టుబడులు భారీగా పెరిగినవి ఇప్పుడు అదనంగా క్వింటా వరికి పెంచిన 143 రూపాయలు ఏమాత్రం రైతులకు గిట్టుబాటు కాదని జిల్లా రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మం నాయుడు, కార్యవర్గ సభ్యులు బేతనపల్లి సత్యం నాయుడు, సన్యాసినాయుడు వెంకట్రావు ఈశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీసం ఒక క్వింటాకు 300 రూపాయలు పెంచితే కొంతవరకు గిట్టుబాటు అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏదో మొక్కుబడిగా పెంచామని చెప్పుకోవడానికి తప్ప రైతులకు ఏమాత్రం లాభదాయకం కాదని, రైతు ఉత్పత్తి ఖర్చులకు తగ్గట్టు మద్దతు ధర లేనందున రైతు తీవ్రంగా నష్టపోతురని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కాకుండా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే సబ్సిడీ ఎరువులపై సబ్సిడీ తగ్గించడం వలన రైతుకు అటుపైన అతివృష్టి, అనావృష్టి గిట్టుబాటు ధర లేకపోవడం ఇలా దేశంలో ఒక రైతులే తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాబట్టి తక్షణం ఒక క్వింటావరికి 300 రూపాయలు పెంచాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## జనసే ప్రీమియం క్రికెట్ లీగ్ విజేత బొండపల్లి



**గరివిడి, జూన్ 14 ప్రభాతవార్త :** మండలంలోని బొండపల్లి గ్రామంలో జనసైనికులు, రెడ్డ ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన జనసేన ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీల్లో ఆ విద్య బొండపల్లి జట్టు ప్రధమ స్థానాన్ని, కంచరాం ద్వితీయ స్థానాన్ని సాధించాయి. 56 జట్ల పాల్గొన్న ప్రీమియర్ లీగ్ విజేతలకు జిల్లా జనసేన నాయకులు గురాన అయ్యలు బహుమతి ప్రదానం చేశారు. ప్రధమ స్థానం సాధించిన బొండపల్లి జట్టుకు 20 వేలు, ద్వితీయ స్థానం పొందిన కంచరాం జట్టుకు పది వేలు అయ్యలు అందించి క్రీడాకారులను అభినందించారు. ఆటలు ఆరోగ్యానికి మూలమని, ప్రతీ ఒక్కరూ క్రీడల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన చీపురుపల్లి మండల నాయకుడు విసినిగిరి శ్రీనివాసరావు, ఆదాడ మోహనరావు, రమేష్‌రాజు, రౌతు కృష్ణవేణి, పతివాడ కృష్ణవేణి, యడ్ల సంతోషి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 15 జూన్ 2023

## కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం వీడియో కాన్ఫరెన్స్





**విజయనగరం, జూన్14 (ప్రభాత వార్త) :** ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో బుధవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, గడప గడపకు మన ప్రభుత్వం, ఉపాధి హామీ పనులు, జగనన్న హౌసింగ్, వ్యవసాయం, ఇరిగేషన్, జగనన్న భూహక్కు, భూరక్ష (సర్వే) పథకాల అమలుపై ముఖ్యమంత్రి సమీక్షించి పలుసూచనలు జారీ చేశారు. ఈ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ గణపతి రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించుకోవాలి

### - ఎమ్మెల్యే కడుబండి



**వేపాడ, జూన్ 14 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. బుధవారం వేపాడ మండలం రామస్వామిపేట గ్రామ సచివాలయం పరిధిలో గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిచంఆరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వెస్సార్‌సిపి ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోని వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలను పరిశీలించటం, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకుని అక్కడికక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ, నేరుగా ప్రజలతో కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. మన రాష్ట్రంలో ఇంకా మెరుగైన పరిపాలన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమవుతుందని ప్రతి ఇంటికి వెళ్ళి వారికి ముఖ్యమంత్రివర్యులు పంపిన లేఖను అందజేస్తూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సిపిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం, వైస్ ఎంపిపి చాయారి ముత్యాలమ్మ స్థానిక సర్పంచ్ వడ్ల మాని శర్మ, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు దబ్బగెడ్డకు పాఠశాల



**మక్కువ, జూన్ 14 పభాతవార్త :** దబ్బగెడ్డలో బుధవారం ఒకటి, రెండు తరగతుల కోసం నూతన పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఆర్‌సిఎం పాఠశాల ఉన్నప్పటికీ కొద్ది రోజుల క్రితం పాఠశాలను మూసివేయడం జరిగింది. సుమారు పది సంవత్సరాలుగా పాఠశాల లేక పక్క ఊరు పాఠశాలకు వెళ్లవలసిన పరిస్థితి ఉండేది. గ్రామస్తులు పాఠశాల లేని పరిస్థితిని జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి పాఠశాల గురించి ఉన్నతాధికారుల దృష్టికి జడ్పిటిసి తీసుకువెళ్లారు. జడ్పిటిసి పాఠశాల మంజూరు కోసం కృషి చేసి మంజూరు చేయించడం జరిగింది స్థానిక ప్రజలు జడ్పిటిసి చూపిన చొరవపై హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాఠశాలను అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. పాఠశాలను ఎంపీపీ మర్రిపారమ్మ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.లక్ష్మి, ఎంఈఓ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన తహశీల్దార్



**కొత్తవలస జూన్ 14 ప్రభాతవార్త :** మండలంలో ఇటీవల తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ మిత్ర, స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును బుధవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్తవలస మండల ప్రజలు, నాయకులు చాలా మంచివారు, వారికి నిత్యం అందుబాటులో ఉండి సక్రమంగా బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## అన్నదాతల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే బొత్స



**గజపతినగరం, జూన్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని తమ ప్రభుత్వం అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణంలో రాయితీ పై విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వాలు రైతు శ్రేయస్సు కోసం పాటుపడని విధంగా తమ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు వరంగా మారాయన్నారు. ఎరువులు, విత్తనాల కోసం రైతులు ఇక్కట్లు పడే పరిస్థితి లేకుండా ప్రభుత్వం చేసిందని అన్నారు. రైతు భరోసా కేంద్రాల వద్దే అన్ని లభించడంతో రైతుకు వ్యయ, ప్రయాస తగ్గిందన్నారు. విత్తనాల కోసం రైతులు ఇబ్బంది పడే పరిస్థితి లేకున్నా చూడాలన్నారు. సకాలంలో రైతులకు విత్తనాలు అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, జిల్లా క్రికెట్ సంఘము కార్యదర్శి నారాయణ మూర్తి రాజు, ప్రభూజి రాజు, జడ్పిటిసిలు గార తౌడు, రాపాక సూర్య ప్రకాష్ ఎంపీపీ చల్ల చల్లమనాయుడు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్లు సామంతుల పైడిరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, ఈదుబిల్లి కృష్ణ ఏడిఏ మహారాజన్, ఎంపీడీవో కె.కిషోర్ కుమార్, ఉపతాసిల్దార్ సత్యనారాయణ, వ్యవసాయ అధికారిని సి.హెచ్.ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒ కార్యాలయం బహుళ అంతస్తుకు భూమి పూజ



**గుర్ల,జూన్ 14 ప్రభాతవార్త :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం మొదట అంతస్తు నూతన భవన నిర్మాణానికి ఎంపిపి పొట్నూరు ప్రమీల బుధవారం భూమి పూజ చేశారు. సుమారు 9లక్షలు రూపాయిలు నిధులతో నూతన భవనాన్ని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎంపిపి ప్రతినిధి సన్యాసినాయుడు,వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు, పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు, వైస్ ఎంపీపీ చిన్నారావు, తిరుపతిరావు పశుగణాభివృద్ధి చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, ఎంపిడిఓ కళ్యాణి, స్థానిక సర్పంచ్ ప్రసాద్, జమ్ము స్వామి నాయుడు, మండల ఇంజనీరింగ్ అధికారులు, వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

# రూ.20 లక్షలతో నూతన తరగతి గదులు



**కురుపాం, జూన్ 14 (ప్రభాత వార్త) :** స్థానిక విజ్ఞాన భారతి పాఠశాలకు నూతన తరగతి గదుల నిర్మాణానికి వైజాగ్ వైకింగ్ రౌండ్ టేబుల్ ఇండియా 77 వారు ఆర్థిక సహాయంగా 20లక్షల రూపాయలు అందజేసినట్లు విజ్ఞాన భారతి పాఠశాల ప్రధానాచార్య గణపతి , కరస్పాండెంట్ తూముల పాండురంగ రావు తెలిపారు. బుధవారం విజ్ఞాన భారతి పాఠశాల మొదటి అంతస్థులో 3 తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆ సంస్థకు సంబంధించి ఏరియా కార్యదర్శి, కోశాధికారిలు సందీప్ రెడ్డి, ప్రతీక సింగీ, రౌండ్ టేబుల్77చైర్మన్ మత్తపల్లి అవినాష్, ప్రాజెక్ట్ కన్వీనర్ వివేక్ గుప్త సభ్యులు పాల్గొన్నారు.

# మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



**విజయనగరం, జూన్ 14 ప్రభాతవార్త :** హోంగార్డుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పోలీస్ బ్యారెక్స్ పి.టి.సి.గేటువద్ద బుధవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవిలో తీవ్రమైన ఎండలకు పాదచారులు, వాహన చోదకులు వడదెబ్బకు గురి కాకుండా మనవంతు సాయంగా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ ఆనందబాబు ఇచ్చిన ఆదేశాల మేరకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని హోంమ్‌గార్డ్ అసోసియేషన్ ప్రతినిధి పడగల బంగార్రాజు తెలిపారు. బుధవారం ఉదయం ప్రారంభించిన ఈ చలివేంద్రంలో పి.టి.సి.హోంమ్ గార్డులు సంఘటితంగా ఐదు డ్రమ్ముల మజ్జిగ పంపిణీ చేయడం జరుగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీటీసీ ఆర్ఐలు, కోటేశ్వరరావు, శంకర్, మురళి, ఆర్ఎస్ఐ ధర్మ, హోంగార్డ్‌లు పి, బంగార్రాజు, సత్తిబాబు, దివాకర్, రాజు తదితరులు పాలొగొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రదానం



**సాలూరు, జూన్ 14 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో నవోదయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ విజేతలకు బుధవారం సాయంత్రం కప్స్ అందించారు. ఫైనల్స్ లో అఖిల్ 11 టీం విజేతలుగా నిలిచి ట్రోఫీ, 25 వేలు క్యాష్ అందుకున్నారు. వీరికి రామానుజన్ గణిత క్లబ్ వ్యవస్థాపకులు డా రంభ రజనీకాంత్, మునిసిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు ట్రోఫీ అందించా రు.రన్నర్ గా ఛత్రపతి శివాజీ 11 టీం నిలిచారు. వీరికి ట్రోఫీ, 15 వేలు క్యాష్ ను డా.పెంట శ్రీనివాస్, గుళిపల్లి రాజగోపాల్ అందించారు.

# రాష్ట్రంలో అరాచక పాలన : బీజేపీ ప్రధాన కార్యదర్శి



**వంగర, జూన్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచక పాలన చేస్తోందని విజయనగరం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లీ మోహనరావు అన్నారు. బుధవారం వంగరలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలన చాలా దారుణంగా ఉందని ప్రజా వ్యతిరేఖ విధానాలను అమలు చేస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తుందని అలాగే మోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని దీనిపై ప్రజాస్వామ్య వాదులంతా పోరాటం చేయాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలను అరికట్టడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని. అలాగే రోడ్లు దారుణంగా వున్నా కనీసం మరమ్మతులు నోచుకోలేదని ఈ ప్రభుత్వం అరాచక పాలనపై ప్రతీ ఒక్కరు పోరాడాలని పిలుపునిచ్చారు.

# అంగన్వాడి కేంద్రలలో 'జన భగీరథ' కార్యక్రమం



**సాలూరు, జూన్ 14 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ 22 వార్డు తెలగా వీధిలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో బుధ వారం ఉదయం జనభగిరధ అవ గాహన కార్యక్రమం అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించగా అర్బన్ సిడిపిఓ బి.సత్యవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లల జీవితాలలో మొదటి ఆరు సంవత్సరాలు అత్యంత విలువైనవని, మూడేళ్లే వరకు తల్లి దగ్గర ఉన్న పసిపిల్లలు తర్వాత బయట ప్రపంచాన్ని అర్థం చేసుకొనే ప్రయత్నం చేస్తారన్నారు. కాబట్టి ఈ వయసులో బుద్ధిని తెలివితేటలు వికసింప చేసుకుంటారని అందువలన పూర్తి ప్రాథమిక విద్య, ఆటపాటలు, కథలు ద్వారా అంగన్వాడీ కేంద్రంలో అందించాలని సూచించారు. అందులో భాగంగా 2, 16 వార్డుల్లో భగీరథ కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్లు రవణమ్మ తిరుపతమ్మ, అంగన్వాడీలు శరావతి, రవణమ్మ, దమయంతి, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# 27 మంది నేత్ర రోగులు శస్త్ర చికిత్సలకు ఎంపిక



**గరివిడి, జూన్ 27 ప్రభాతవార్త :** మండలంలోని బొర్రావాని గొల్లల పాలెంలో మానవీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గరివిడి ఒ.ఇ.యు, లైన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో బుధ వారం నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరంలో 27 మంది కంటి రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఎంపిక చేశారు. 62 మంది రోగులు శిబిరానికి హాజరవగా 27 మందికి శస్త్ర చికిత్సలు అవసరంగా గుర్తించారు. మానవీయతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా వెంకట గోవిందరాజులు, ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ, రెస్కో విశ్రాంతి ఎ.డి.ఈ శ్రీనివాస పట్నాయక్ శిబిరంలో పాల్గొన్నారు. గరివిడి కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది నేత్ర రోగులకు పరీక్షలు నిర్వహించారు. 27 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారు.

# ఈఏపీసెట్‌లో ఆర్కే జూనియర్ కాలేజీకి 12 ర్యాంకులు

**– ఎంపీసీలో 7 ర్యాంకులు, బైపిసిలో 5 ర్యాంకులు కైవసం**



**పార్వతీపురం రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఏఈపీ సెట్‌లో పార్వతీపురం పట్టణానికి చెందిన ఆర్కే జూనియర్ కళాశాల విద్యార్థులు లిఎంపీసీలో 7 ర్యాంకులు, బైపిసి లో 5 ర్యాంకులు కైవసంలి మొత్తం 12 ర్యాంకులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ పూడి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్కే జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఇప్పుడు కళాశాలలో ఇచ్చిన జెడ్.ఎఫ్.టి.బి. (జోనల్ ఫాస్ట్ ట్రాక్ బ్యాచ్) కోచింగ్ ను వినియోగించుకొని పార్వతీపురం చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 12మంది విద్యార్థులు ఈ ఏపీ సెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించారన్నారు. పార్వతీపురం ఆర్కే జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరములోనే పెద్దపెద్ద నగరాలకు చెందిన కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. జెడ్ఎఫ్‌టిబి బ్యాచ్ ప్రారంభించి మొదటి సంవత్సరంలోనే 12 ఉత్తమ ర్యాంకులు సాధించామన్నారు. దీనిలో భాగంగా మరిశర్ల హితశ్రీ (బైపిసి 2377), గంబలి సాయి భార్గవి (ఎంపీసీ 4167), భోగి సాయికిరణ్( ఎంపీసీ 6970 ), రాగోలు పల్లవి (ఎంపీసీ 7707), గొర్లి అక్షయ ( బైపిసి 9899), తెర్లి ఝాన్సీలక్ష్మి (ఎంపీసీ 10299), దొంకాడ ప్రణతి (బైపిసి 11488), వడ్డీకంచరీ శ్రావణి ( బైపిసి 12390 ), అంబటి పవన్ కుమార్ (బైపిసి 12914), సుంద్రు రోషిని (ఎంపీసీ 14808), సబ్బాన గోవర్ధన్ (ఎంపీసీ 17647 ), దొగ్గ భాస్కర రావు (ఎంపీసీ 19816) ర్యాంకులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ఫలితాలకు కారణమైన కళాశాల ప్రిన్సిపాల్ భూపాల్‌ను, అధ్యాపకులను ఆయన అభినందించారు . పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు అతి తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయిలో నీట్, ఏఈ పీసెట్, ఐఐటి మెయిన్స్, అడ్వాన్సుడులో ఉత్తమ ర్యాంకులు కోసం ఉత్తమ శిక్షణ అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లింది

**– టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు**

**– వైసిపి నుంచి టిడిపిలోనికి 19 కుటుంబాలు చేరిక**



**నెల్లిమర్ల, జూన్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వానికి కాలం చెల్లిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగారాజు అన్నారు. మండలంలోని రామతీర్థంలో బుధవారం పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బంగార్రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామతీర్థం, సతివాడ గ్రామాలకు చెందిన 19 కుటుంబాల వారు వైసిపిని వీడి, తెలుగుదేశంపార్టీలో చేరారు. వీరికి కర్రోతు బంగార్రాజు, సువ్వాడ రవిశేఖర్ పార్టీ కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వ పాలనా తీరుపై విరక్తితో ఉన్నారని అన్నారు. ప్రధానంగా పెంచిన విద్యుత్ చార్జీలు, గ్యాస్, పెట్రోలు, డీజిల్ ,నిత్యావసర ధరలతో జనం బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. ఫలితంగా ప్రజలు ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అంటూ ఎదురు చూస్తున్నారని, ఓటుతోనే వైసిపి నాయకులకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పార్టీ ని మరింత బలోపేతం చేసేందుకు కష్టించి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి,యువజన నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, రామతీర్థం నాయకులు కోటపాటి తిరుపతిరావు, తాడ్డి సత్యనారాయణ,ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, రైతు విభాగం జిల్లా నాయకుడు బొంతు వెంకటరమణ,తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, దన్నాన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

**టిడిపిలో చేరిన వారు వీరే :**

వైసిపి నుంచి టిడిపి లోనికి చేరిన వారిలో రామతీర్థానికి చెందిన వాడపల్లి శ్రీనివాసరావు, దన్నాన రాంబాబు,విరారపు అప్పన్న,సూరిబాబు, శివ, శ్రీకాకుళం గురునాధరావు, కన్నబాబు, కుమరాపు రామారావు,ఆది, దంతినాడ సురేష్,గిడుతూరు రామకృష్ణ, పప్పాల సురేష్, అచ్చప్పడు, శ్రీనులతో పాటు సతివాడకు చెందిన సుంకర కంచినాయుడు,రెడ్డి పాపారావు,బట్టాన రామారావు, సీము శ్రీనివాసు, ఆదిలక్ష్మి తదితర 19 కుటుంబాల వారు ఉన్నారు.

# నిట్‌లో ఆల్‌ఇండియా ర్యాంకు సాధించిన పూడి సంజయ్‌కుమార్



**బొబ్బిలి, జూన్12 (ప్రభాత వార్త) :** నీట్‌లో ఆల్ ఇండియా ర్యాంక్ 11825ను పూడి సంజయ్‌కుమార్ సాధించాడు. 720 మార్కులకుగాను 635 సాధించాడు. ఓబిసి క్యాటగిరి ర్యాంక్ 4673 సాధించాడు. సంజయ్ కుమార్ తండ్రిపూడి జగదీశ్వరరావు రాజకీయ నాయకులు. ప్రస్తుతం బొబ్బిలి బీజేపీ లీడర్‌గా ఉన్నారు. తల్లి పూడి భారతి హౌస్ వైఫ్‌కాగా, అన్నయ్య పూడి త్రివిక్రమ్‌కి కూడా ఐఐటీ మెయిన్స్‌లో 96 శాతం మరియు ఏపీ ఎంసెట్‌లో 4225వ ర్యాంకు వచ్చింది. దీనితో పలువురు వీరికి అభినందనలు తెలియజేశారు.

# చురుగ్గా అభివృద్ధి పనులు



**గజపతినగరం, జూన్ 14 ప్రభాతవార్త :** నియోజకవర్గం కేంద్రమైన గజపతినగరం పంచాయతీలో అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయి. బుధవారం గజపతినగరం గ్రామ సర్పంచ్ నరవ కొండమ్మ, ఉప సర్పంచ్ కర్రి రామునాయుడులు విలేకర్లతో మాట్లాడుతూ జయంతి కాలనీలో రోడ్లు, కాలువలు నిర్మించటంతో పాటు బైరిపురం రోడ్లు పాతపోలీస్‌స్టేషన్ వద్ద రహదారి వేయడం జరిగిందన్నారు. జయంతి కాలనీలో సమస్యలు పరిష్కరించినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కర్రి నానాజీ పాల్గొన్నారు.

# రాజాంలో ట్రాఫిక్ కష్టాలు? చోద్యం చూస్తున్న పోలీసులు



**రాజాం, మే 14 ప్రభాతవార్త :** రాజాంలో ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. రోడ్లు పైన ద్విచక్ర వాహనాలు, ఆటో రిక్షాలు, కార్లు, ఇష్టానుసారంగా వదిలేసి వెళ్ళిపోతున్నారు. ప్రధానంగా మాధవ్ బజార్, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద, రెస్టారెంట్లు వద్ద విపరీతంగా ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని స్థానికులు చెప్తున్నారు. ఇదంతా జరుగుతున్నా పోలీసులకు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు నుండి ఎక్కువగా గుసగుసలు వినిపిస్తున్నాయి. తక్షణమే పోలీసు అధికారులు చర్యలు తీసుకొని పట్నంలో ఉన్న ట్రాఫిక్ సమస్యలను సక్రమమైన రీతిలో సరి చేయవలసిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బస్సు కారు ఢీ.. ఒకరు మృతి



**బొండపల్లి, జూన్14 (ప్రభాత వార్త) :** మండలంలోని రోళ్లవాక సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీనికి సంబంధించి పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అంబటివలస గ్రామ సమీపంలో గల రోళ్లవాక జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న కారును ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సాలూరు గ్రామానికి చెందిన ఎం.రాజేశ్వరి (60) అక్కడికక్కడే మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బొండపల్లి ఎస్ఐ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ కృషి

**– ఎమ్మెల్సీ రఘురాజు**



**శృంగవరపుకోట, జూన్ 14 (ప్రభాత వార్త) :** విద్యాభివృద్ధికి సీఎం జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. బుధవారం మండలంలోని తిమిడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్నం భోజనం పథకంలో బాగంగా నాడు-నేడు కింద లక్ష రూపాయల నిధులతో మంజూరైన వంటగది ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యారులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సీఎం జగన్ ప్రతీ ఏటా బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అంబుదానుపాలెం గ్రామంలో బంగారమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి వైస్ఎంపీపీ సుధారాజులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేత జట్లకు బహుమతి ప్రదానం



**గరివిడి, జూన్ 14 ప్రభాతవార్త :** కొండపాలెం గ్రామదేవత ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి ఆహ్వాన క్రికెట్ పోటీల్లో విజేత జట్లకు ఎస్.ఎం.ఎస్.డైరెక్టర్ వాకాడ గోపి జ్ఞాపికలను అందించారు. ఫేకర్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరిగిన పోటీల్లో గరివిడి జట్టు ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకోగా, విజయనగరం జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించింది. విజేతల్లో క్రీడాకారులకు వాకాడ గోపి, బెల్లాన వంశీ, ఇప్పిలి తిరుమల, సీనియర్ కార్మికనేత, వైకాపా నాయకులు ముదునూరు జగన్నాథరాజు, కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ తదితరులు బహుమతి ప్రదానం చేశారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని వక్తలన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**డిప్యూటీ మేయర్ లయ**



**విజయనగరం కార్పొరేషన్, జూన్14 (ప్రభాత వార్త) :** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్ అన్నారు. నగరంలోని 26వ డివిజన్ పస్నీర్‌వారి వీధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లయా యాదవ్, మరో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ లయ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిప్యూటీస్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని లయ తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నగరం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, నగర ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఇ కె.శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, టిపిఆర్ఓ సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ సెక్రటరీ సస్పెన్షన్

**విజయనగరం కార్పొరేషన్, జూన్14 (ప్రభాత వార్త) :** విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలో 33వ సచివాలయం శానిటేషన్, ఎన్విరాన్‌మెంటల్ సెక్రటరీ బట్టా కృష్ణ చైతన్య సస్పెండ్ అయ్యారు. ఈమేరకు ఇన్‌ఛార్జ్ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సెక్రటరీ పనితీరుపై స్థానికులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బట్టా కృష్ణ చైతన్యను సస్పెండ్ చేస్తూ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ప్రసాదరావు ఉత్తర్వులు జారీ చేశారు.

# రక్త దాతలను సత్కరించిన జెడ్పీ చైర్మన్



**విజయనగరం,జూన్ 14 ప్రభాతవార్త :** ఒకరి రక్తదానం నలుగురి జీవితాలను నిలబెడుతుందని, అటువంటి రక్తాన్ని దానం చేసే రక్తదాతలను సత్కరించడం మనం నిరంతరం పూజించే దైవ కార్యక్రమం వంటిదని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా విజయదుర్గా యూత్ సొసైటీ, విజయనగరం యూత్ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో విజయ బ్లడ్ బాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం రక్తదాతలను,రక్తదాన శిబిరాల నిర్వాహకులను, ప్రోత్సహించే సామాజిక సేవా కార్యకర్తలను సత్కరించే కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని,ఒకరు రక్తదానం చేయడం వలన నలుగురి ప్రాణాలు కాపాడిన వారవుతామని అన్నారు.ప్రతీ యువకుడు మూడు నెలల కొకసారి రక్తదానం చేయడం వలన మరింత ఆరోగ్యవంతులుగా వుంటారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రక్తదానం వలన ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవనే అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు స్వచ్ఛంద సంస్థలు చేయాలని కోరారు.రక్తదానం చేసిన వారు మన ప్రాణాలు కాపాడే దైవంతో సమానమని, అటువంటి రక్తదాతలను సత్కరించడం దైవ కార్యక్రమమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను,విడివైయస్ అధ్యక్షురాలు కేశవపట్నం చంద్రికను ప్రశంసించారు. అనంతరం ఆయన సుమారు 70 సంస్థలకు, రక్తదాతలకు శాలువా,మెమొంటోలతో సత్కరించారు.జిల్లా స్వచ్ఛంద సంస్థల సమైఖ్య అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ కేశవపట్నం విజయలక్ష్మి, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గెద్ద చిరంజీవి,చైల్డ్ రైట్స్ డా.యస్ అచ్చిరెడ్డి,మానవ హక్కుల సంఘం కరుణాకర్,అబ్దుల్ కలాం సేవా సమితి వాళ్ళే గౌరి నాయుడుల చేతుల మీదుగా సత్కరించారు. విజయ బ్లడ్ బాంక్ మేనేజర్ పుణ్యవంతుల శివ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో కేశవపట్నం చంద్రిక, షేక్ ఇల్తమాష్, రోయల్ క్యాబ్స్ శరత్, యమున, సాయి షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

**నూతన మొబైల్ టవర్‌ను ప్రారంభానికి**

# ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ నిశాంత్ కుమార్



**గుమ్మలక్ష్మీపురం జూన్ 14 ప్రభాతవార్త :** మండలంలోని కుక్కిడి పంచాయతీ పరిధిలో గల మారుమూల గిరి శిఖర గ్రామమైన శిఖలబాయిలో నూతనంగా నిర్మించిన మొబైల్ టవర్ ను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలోపూర్తిస్థాయి ఏర్పాట్లను స్వయంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక ప్రజలతో వర్చువల్ విధానంలో ముఖాముఖి నిర్వహించనున్న దృష్ట్యా అణువుగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటుకు కలెక్టర్ సూచనలు చేశారు అలాగే ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున టెంట్లు, కుర్చీలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి కిరణ్ కుమార్‌కు సూచించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని గ్రామ సచివాలయ కార్యదర్శి ఎ.జోష్నను ఆదేశించారు అదేవిధంగా ఎక్కడ ఎటువంటి లోపాలు తలెత్తకుండా పక్క ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిడ్డిక రాజారావు, తహశీల్దార్ జె.రాములమ్మ, ఎంపీడీవో సాల్మన్‌రాజ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తిరుపతిరావు, వీఆర్వో ఎం.గణపతి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో జోరుగా అడ్మిషన్లు



**బాడంగి, జూన్ 14 ప్రభాతవార్త :** బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోరుగా అడ్మిషన్స్ జరుగుతున్నాయని ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ అన్నారు ఈ ఒక్కరోజే 30 మంది విద్యార్థులు పాఠశాలలో కొత్తగా చేరారని బాడంగి పాఠశాలలో నైపుణ్యం, అనుభవం ఉన్న సిబ్బందితో పాటు అన్నిరలాల సౌకర్యాలు ఉన్నాయని బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా ఉందని పదవతరగతి మంచి రిజల్ట్స్ వచ్చాయని అంతే కాకుండా ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ విద్యకు ట్యాబులు పంపిణీ, ఇంటరాక్టివ్ పానల్ బోర్డులు ఏర్పాటు అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, నాడు నేడు, జగనన్న విద్యా కానుక వంటి ఎన్నో కార్యక్రమాలతో పాటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను బాడంగి పాఠశాలలోనే చేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరుణుడు కోసం, ఎదురుచూస్తున్న రైతులు



**పాచిపెంట, జూన్ 14 ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ చాలీచాలని వర్షాలు వలన వర్షాలు వలన రైతులు ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న పత్తి, విత్తనాలను నాటినప్పటికీ సకాలంలో వర్షాలు కోరేగికపోవడంతో నాటిన విత్తనాలు వరుస వర్షాలు లేక పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు వేడెక్కి భూమిలో నుండి మొలకలు రాక అధిక సంఖ్యలో విత్తనం ఎండలకు ఎండలకు కాలిపోతున్నాయని రైతంగం వాపోతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో కరిగి పంటలు వేసేందుకు వాతావరణం అనుకూలించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కేవలం ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతి వైపరీత్యం వలన ఏడాది ఖరీఫ్ రైతులకు తీవ్ర నష వాటిల్లడ మ తప్పదని పలువురు రైతులు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో విత్తనాలు నాటేందుకు రైతులు దుక్కులకు విత్తనాలు కొరకు వేలాది రూపాయలు రైతులు అప్పుచేసి న రైతన్నకి రైతంగానికి తీవ్ర నిరాశ కలిగించింది. విత్తనాలు భూమిలో వేసినప్పటికీ వర్షాలులేకపోవడం వలన, భూముల వేసిన విత్తనాలు మట్టిలో కలిసి పోయావని పలువురు రైతులు వాపోయారు.

## రాహుల్‌పై కర్ణాటకలో పరువునష్టం కేసు



### సహనిందితులుగా సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ శివకుమార్

**బెంగళూరు, జూన్ 14:** కాంగ్రెస్ నాయకులు ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ క్రిమినల్ పరువునష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన తీర్పుతో ఆయన లోక్‌సభ సభ్యత్వం కోల్పోవడంతోపాటు అత్యవసరంగా ఆయన ఉంటున్న భవనాన్ని సైతం ఖాళీచేయాల్సి వచ్చింది. ఈ తతంగం కొనసాగుతుండగానే మరో పరువునష్టం కేసు కర్ణాటకలో ఆయనపై దాఖలయింది. సహనిందితులుగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన డిప్యూటి డికె శివకుమార్‌లు కూడా ఉన్నారు. వీరందరికీ చీఫ్‌మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సమన్లు జారీచేసారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేశవప్రసాద్ గతనెల 9వ తేదీ ఈ పిటిషన్ దాఖలుచేసారు. 40శాతం అవినీతి అంటూ తమ ప్రభుత్వంపైనా, పార్టీపైనా ఆరోపనలుచేసి పరువు నష్టం కలిగించారని ఆరోపించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ దినపత్రికల్లో గతనెల 5వ తేదీ ప్రకటనలు ఇస్తూ బిజెపి ప్రభుత్వం 40శాతం అవినీతిలో కూరుకుపోయిందని, గడచిన నాలుగేళ్లలో 1.5 లక్షలకోట్లను దోపిడీచేసిందని ప్రకటించిందనిబిజెపి నేత ఆరోపించారు. దీనిపై ఈముగ్గురునేతల స్పందనను కోరుతూ చీఫ్ మెట్రోపాలిటన్‌మేజిస్ట్రేట్ సమన్లుజారీచేసి విచారణను వాయిదావేసారు.

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి కొత్త నియామకాలు!

**న్యూఢిల్లీ, జూన్14:** కాంగ్రెస్ పార్టీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పార్టీ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పునర్వ్యవస్థీకరణపై పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గే దృష్టి సారించారు. ఈ యేడాది డిసెంబర్‌లోనే తెలంగాణ సహా అయిదు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతుండటం, మరో యేడాదిలో సార్వత్రిక ఎన్నికలు ఎదుర్కోవాల్సి న దృష్ట్యా సిడబ్ల్యుసి నియా మకాలను పూర్తి చేసే కసరత్తులో పడ్డారు. ఈ యేడాది ఫిబ్రవరిలో చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జరిగిన పార్టీ మూడు రోజుల ప్లీనరీ సమావేశంలో, వర్కింగ్ కమిటీ సభ్యులందరినీ నామినేట్ చేసేందుకు పార్టీ అధ్యక్షుడికే పూర్తి అధికారం ఇవ్వాలని స్టీరింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా కుల, ప్రాంత, రిజర్వేషన్‌ల ప్రాతినిథ్యం ఆధారంగా సభ్యుల ఎంపికను మొదలుపెట్టినట్లు ఎఐసిసి వర్గాలు చెబుతున్నాయి. రాయ్‌పూర్ ప్లీనరీలో తీసుకున్న నిర్ణయం మేరకు సిడబ్ల్యుసిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీలు, మహిళలు, 50 ఏళ్లలోపు యువకులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించిన నేపథ్యంలో వీటి ఆధారంగా ఇప్పటికే కొన్ని పేర్లను షార్ట్‌లిస్టు చేసినట్లు తెలుస్తోంది. రాహుల్‌గాంధీ అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత ఈ లిస్ట్‌పై చర్చలు చేసి నెలలోగా తుది ప్రకటన చేస్తారని సమాచారం. ఇక సిడబ్ల్యుసిలోకి తెలుగు రాష్ట్రాల నుంచి ఎవరిని తీసుకుంటారనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ యేడాది చివరన జరగనున్న ఎన్నికల దృష్ట్యా తెలంగాణ నుంచి ఒకరికి అవకాశం దక్కుతుందని ఎఐసిసి వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బిజెపి పార్టీలో అత్యున్నత పార్లమెంటరీ బోర్డుతో పాటు, కేంద్ర ఎన్నికల కవి ుటీలో సీనియర్ నేత కె.లక్ష్మణ్‌కు ఆ పార్టీ అవకాశం ఇచ్చింది. మరోపక్క పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా డికెఆరుణకొనసాగుతున్నారు. తెలంగాణ నేతలకు బిజెపి ఇచ్చిన ప్రాధాన్యత మాదిరే రాష్ట్ర నేతలకు రాష్ట్ర హైకమాండ్ సీడబ్ల్యుసిలో ప్రాధాన్యమిస్తుందని భావిస్తున్నారు. ఒకవేళ చోటు కల్పించాలని నిర్ణయిస్తే షార్ట్‌లిస్‌లో ఎంపి లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటి రెడ్డి, వెంకట్ రెడ్డితో పాటు మాజీ ఎంపి వి.హనుమంతరావు పేర్లు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. పదేళ్ల కింద తెలంగాణ నుంచి మాజీ పిసిసి అధ్యక్షుడు కేశవరావు సిడబ్ల్యుసిలో సభ్యునిగా ఉండగా, ఆ తర్వాత రాష్ట్రం నుంచి కొత్త సభ్యుడిగా ఎవరికి అవకాశం దక్కుతుందన్న ఆసక్తి నెలకొంది.



## మైనింగ్ కింగ్ గాలి జనార్దన్‌రెడ్డి ఆస్తుల జప్తు

**బెంగళూరు, జూన్14:** మైనింగ్ కింగ్, కర్ణాటక మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే, కళ్యాణ రాజ్యప్రగతి పక్ష పార్టీ అధినేత గాలి జనార్ధర్‌రెడ్డికి షాక్ తగిలింది. ఆయన, ఆయన భార్యపై ఉన్న ఆస్తులు జప్తు చేయాలని సిబిఐ ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గాలి జనార్ధన్‌రెడ్డిపై నమోదైన మైనింగ్ అక్రమాలు కేసుల విచారణలో భాగంగా కోర్టు ఈ ఉత్తర్వులు ఇచ్చింది. గాలి జనార్ధన్ రెడ్డి, ఆయన భార్య అరుణ పేరు మీద ఉన్న 124 ఆస్తుల్లో వందకు పైగా ఆస్తులను జప్తు చేసుకోవాలని ఆదేశించింది. గాలి జనార్ధన్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితుపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణ పూర్తయ్యే వరకు ఈ ఆస్తులు జప్తులోనే ఉంటాయని సిబిఐ స్పెషల్ కోర్టు స్పష్టం చేసింది. గాలి జనార్ధన్‌రెడ్డి ఆస్తులు, జప్తు చేసేందుకు ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదని గతంలో కర్ణాటక ప్రభుత్వాన్ని అప్పట్లో సిబిఐ ప్రత్యేక కోర్టు ప్రశ్నించింది. అయితే దానిపై తాజాగా కర్ణాటక ప్రభుత్వం ప్రమాణ పత్రం దాఖలు చేసింది. గాలి ఆస్తుల జప్తుపై సమర్పించిన ప్రమాణ పత్రంలో కర్ణాటక ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో గాలి జనార్ధన్‌రెడ్డి ఆస్తులు జప్తు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



గాలి జనార్ధన్‌రెడ్డి కర్ణాటకతో పాటు తెలంగాణలోనూ ఇళ్లు, ఇంటి స్థలాలు, ప్లాట్లతో పాటు వివిధ ఆస్తులను కొనుగోలు చేసినట్లు సిబిఐ బృందం గుర్తించింది. అక్రమ గనుల తవ్వకాలలోతోనే గాలి ఈ ఆస్తులను కొనుగోలు చేసినట్లు సిబిఐ అధికారులు కోర్టుకు విన్నవించారు. గత ఎన్నికల వేళ జనార్ధన్‌రెడ్డి తన ఆస్తుల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించారు. ఆ సందర్భంలో మాట్లాడిన గాలి జనార్ధన్‌రెడ్డి తన ఆస్తులను సీజ్ చేసినా భయపడనని తేల్చి చెప్పారు. తాను జైలులో ఉన్న సమయంలో తనకు చెందిన 1200 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేశారని, కోర్టు ద్వారా న్యాయపోరాటం చేసి వాటిని వెనక్కి తెచ్చుకున్నట్లు వెల్లడించారు.

ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గాలి జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అక్రమ మైనింగ్ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన గాలి కర్ణాటక ఎన్నికలకు ముందు కళ్యాణరాజ్యప్రగతి పక్ష పార్టీని స్థాపించారు.

ఈ పార్టీ తరఫున తాజా ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే ఈఎన్నికల్లోఆయన భార్య అరుణ మాత్రం పరాజయం పాలయ్యారు.

## మణిపూర్‌లో మళ్లీ అల్లర్లు

### కాల్పుల్లో 11 మంది మృతి 15 మందికి గాయాలు

### కర్ఫ్యూవేళలను పెంచిన బీరేన్‌సింగ్ ప్రభుత్వం

**ఇంపాల్, జూన్ 14:** మణిపూర్‌లో జాతుల మధ్య నలుగుతున్న అంతర్యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. శాంతి కమిటీ ఏర్పాటయినా , కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మూడురోజులపాటు పర్యటించి ఇరువర్గాలతో చర్చలుజరిపినా పరిస్థితుల్లో మార్పురాలేదు. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లలో తాజాగా 11 మంది గ్రామస్తులు చనిపోయారు. ముందురోజురాత్రి పొద్దుపోయాక ఖేమెన్‌లోక్‌గ్రామంలో జరిగిన హింసలో తీవ్ర గాయాలపాలయిన వారిలో 11 మంది చనిపోయినట్లు అధికారులు ప్రకటించారు. అనేకమందినిఆసుపత్రుల్లోని ఐసియుల్లో చేర్చారు. చనిపోయినవారిలో ఒక మహిళకూడా ఉంది. మణిపూర్‌లో మరోసారి కర్ఫ్యూను అమలువేళలను పెంచారు. ఆంక్షలు మరింతగా కఠినంచేసారు. ఇంఫాల్ తూర్పుజిల్లాలోని ఖేమెన్‌లోక్‌గ్రామంలో తలెత్తిన ఘర్షణలు కాల్పులకు దారితీసి. 11 మంది మృతిచెందడంతోపాటు మరో 15 మంది తీవ్రగాయాలపాలయి సమీప ఆసుపత్రుల్లో ఉన్నారు. గిరిజనులు, గిరిజనేతరులమధ్యఘర్షణలు, కాల్పులతో మణిపూర్ దద్దరిల్లుతోంది. తమను ఎస్టీల్లో చేర్చాలని మైయిటీ తెగ ప్రజలు ఆందోళన చేస్తున్నారు. దీనిపై ఎస్టీలుగా ఉన్న కుకీ తెగ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ అంశమే ఇపుడు తీవ్రస్థాయి ఘర్షణలకు దారితీసింది. వందలమందికి గాయాలయ్యాయి. ఇళ్లు, వాహనాలు, దుకాణాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. హింసాత్మక ప్రాంతాల్లోనివసించే ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించి తాత్కాలిక బస ఏర్పాటుచేసారు. సిబిఐ దర్యాప్తునకు ఆదేశించడంతోపాటు ప్రత్యేక విచారణ కమిటీ న్యాయవిచారణకు కూడా నియమించినప్పటికీ కుట్రకోణంపైనా, విద్రోహ చర్యలపైనా దర్యాప్తులుజరుగుతున్నాయి.



## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### కర్ణాటక ఆర్టీసీకి రోజుకు 8.84 కోట్లు నష్టం

**బెంగళూరు, జూన్ 14:** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం నారిశక్తి పథకం కింద మహిళలకు కర్ణాటక ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం వల్ల రోజుకు 8.84 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. మొట్టమొదటిరోజే కర్ణాటక ఆర్టీసీకి 1.40 కోట్లు నష్టం వచ్చిందని, రెండురోజుల్లోనే మొత్తం వ్యయం ఈ పథకం కింద 10.24 కోట్లుగా ఉందని తేలింది. మొదటిరోజు కర్ణాటక రోడ్ రవాణా సంస్థ 3.58 కోట్లరూపాయలవరకూ నష్టం వాటిల్లింది. సిటీ బస్సుల్లో 1.75 కోట్లు, వాయవ్య కర్ణాటక ప్రాంతంలో రూ.211 కోట్లు నష్టం వచ్చినట్లు తేలింది. ఇక కల్యాణ కర్ణాటక ఆర్టీసికి 1.40 కోట్లు నష్టం భర్తీచేసుకోవాల్సి వస్తుందని తేలింది. ఇదే తీరున కొనసాగితే ఆర్టీసికి సాలీనా 3200 కోట్లనుంచి 3400 కోట్లవరకూ భారం పడుతుందని ఒకరవాణా శాఖ అధికారి వెల్లడించారు. కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్‌ప్రభుత్వం అమలులోకి వచ్చిన వెంటనేఐదు హామీలను అమలుచేస్తామని తొలి సంతకం చేసింది. ఈ మొత్తం హామీల ఖర్చు 59 వేల కోట్లు అవుతుందని కూడా ప్రకటించింది. ఇందుకోసం మిగిలి ఉన్న నెలలకుగాను ప్రభుత్వానికి 41 వేల కోట్లు వ్యయం అవుతుంది. మొత్తం హామీలన్నింటినీ పూర్తిచేయాలంటే ఎలాంటి షరతులు లేకుండా అమలుచేస్తే ఆర్థికశాఖకు 1.03 లక్షలకోట్లు వ్యయం అవుతుందని ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో వేసవి సెలవులు పొడిగింపు

### 26వరకూ మూసివేయాలని విద్యాశాఖ ఆదేశం



**నయారాయ్‌పూర్, జూన్ 14:** వేసవి ఉష్ణోగ్రతలు మరింతగాపెరుగుతూ వడగాడ్పులు విజృంభిస్తున్న కారణంగా ఛత్తీస్‌ఘర్‌ప్రభుత్వం వేసవి సెలవులను పొడిగించింది. ప్రస్తుతం ఉన్న సెలవులను ఈనెల 26వ తేదీవరకూ పొడిగించినట్లుప్రకటించింది. వాస్తవానికి ఈనెల 16వ తేదీనుంచి బడులు ప్రారంభం కావాల్సి ఉంది. వేసవి వడగాడ్పుల కారణంగానే ఈనెల 26వ తేదీవరకూ పొడిగిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. తదుపరి సమాచారం కోసం విద్యార్థుల తల్లితండ్రులు తమతమ ప్రాంతాల్లోని విద్యాసంస్థల్లో సంప్రదించాలని కోరారు. ముఖ్యమంత్రి భూపేష్‌భాగెల్ ఉత్తర్వులమేరకు ఈ సెలవులను పొడిగించినట్లు తెలిపారు. భారీ స్థాయిలో అత్యంత వేడిమి వాతావరణం కొనసాగుతోందని, ఉష్ణోగ్రతలు కూడా గణనీయంగాపెరుగుతుండటంతో విద్యార్థులకు వడదెబ్బసోకే ప్రమాదం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. రాయ్‌పూర్‌లోని వాతావరణశాఖ వచ్చే నాలుగురోజుల్లో ఉష్ణోగ్రతలు మరింతగాపెరిగే అవకాశం ఉందని ప్రకటించింది. ఛత్తీస్‌ఘర్‌తోపాటే జార్ఖండ్ రాష్ట్రంలో కూడా పాఠశాలలను ఉష్ణోగ్రతల కారణంగానే మూసివేస్తున్నారు.

## ప్రపంచ దేశాల్లో 69కోట్లు దాటేసిన బాధితులు

### 68.91 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జూన్ 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 69,03,29,203 మందికి కరోనాసోకి వారిలో 68,91,075 మందిచనిపోయినట్లు తేలింది. బాధితుల్లో 37,571 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66,28,02,981 మంది కోలుకోగా మరో 2,06,35,147 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తెలుస్తోంది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 20.64 లక్షలమందిచనిపోయారు. మరో 5629 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.03 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లమందికిపైగాబాధితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6007 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.92 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.78 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.47 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 20.15 కోట్లకుపైగానమోదుకాగా మరో 1.47 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.88 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.57 లక్షలమందిచనిపోయారు. మరో 10,103 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,43,521 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,782 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,80,559 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.45 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,560 మంది చనిపోయారు. రికవరీలు 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,36,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.



## కాళ్లకు షూలు వేసుకుని పూజలుచేసిన సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, జూన్ 14:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. సిద్ధరామయ్య హిందూ వ్యతిరేకి అంటూ గతంలో బిజెపి నాయకులు ఆరోపణలు చేసిన విషయం విదితమే. ఇప్పుడు హిందువులు పవిత్రంగా పూజలు చేసే సమయంలో పాదరక్షలు వదిలి కాళ్ల మీద నిలబడి పూజలు చేస్తారని అందరికి తెలుసు. బెంగళూరులో సహకర సమృద్ధి సౌధ భవనానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సిఎం సిద్ధరామయ్య కాళ్లకు షూలు వేసుకుని పూజలు చేసి అడ్డంగా చిక్కిపోయారు. బెంగళూరులో సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార సమృద్ధి సౌధ భవనానికి బుధవారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం సిద్ధరామయ్య కాళ్లకు షూలు వేసుకుని అలాగే పూజలు చేయడంతో మీడియా కెమెరాల కంటికి చిక్కారు. సిఎం సిద్ధరామయ్యతో పాటు కర్ణాటక సహకార శాఖ మంత్రి కెఎన్.రాజన్న, న్యాయశాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్‌కె పాటిల్, మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిఎం సిద్ధరామయ్యతో పాటు ఈ మంత్రులు అందరూ షూలు, పాదరక్షలు వేసుకుని పూజలు చేశారు. షూలు వేసుకునే సిద్ధరామయ్య దేవుడికి పూలు సమర్పించి పూజలు చేస్తూ కనిపించారు. సాధారణంగా పూజలు చేసేటప్పుడు పాదరక్షలు, చెప్పులు, షూలు తీసేయడం హిందూ సాంప్రదాయం ప్రకారం ఆనవాయితీ. చెప్పులు తీసేసి పూజలు చేయడం దేవుని పట్ల చేపే గౌరవం, స్వచ్ఛమైన మనస్సుతో కూడిన భక్తితో పూజలు చేస్తారు. అయితే సిద్ధరామయ్య బూట్లు తొడుక్కోవడమే కాకుండా ఆయన వెంట ఉన్న మంత్రులు కూడా అదే బాట పట్టి పూజలు చేశారు. అందరూ పాదరక్షలు వేసుకుని భూమి పూజ చేసినట్లు వెలుగు చూసింది. కొన్ని ప్రాంతాలను మనం అత్యంత పవిత్రమైన ప్రదేశంగా భావిస్తాం. అటువంటి ప్రదేశం శుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉండాలి. అప్పుడు పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. సంతోషకరమైన వాతావరణంలో స్థిరపడతారు. మన పాదాలను రక్షించుకోవడానికి పాదరక్షలను ఉపయోగిస్తాం. మనకు తోచినప్పుడల్లా ధరించి తిరుగుతున్నాం. నేలమీద చాలా మురికి, క్రిములు ఉంటాయని మనం పాదరక్షలు వేసుకుంటాం. పవిత్ర స్థలాలకు వీటిని ధరించడం వల్ల ఆ ప్రదేశం అపవిత్రం అవుతుంది. అలాగే నెగెటివ్ ఎనర్జీ ఆకర్షణ పెరుగుతుంది. కాబట్టి ఇళ్లు, దేవాలయాల లోపల బూట్లు, చెప్పులు ధరించరాదని చెబుతారు.



ఇలాంటి సున్నిత విషయాలు తెలిసి కూడా సిఎం సిద్ధరామయ్య, మంత్రులు బూట్లు వేసుకుని భూమి పూజలు చేశారని వెలుగు చూడడంతో ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. హిందూ మతం మనోభావాలను కావాలనే వీళ్లు దెబ్బ తీస్తున్నారని బిజెపి కార్యకర్తలు మండిపడుతున్నారు.



## భారత్‌నుంచి వలసలు పోతున్న బిలియనీర్లు!

**న్యూఢిల్లీ, జూన్14:** భారత్ నుంచి విదేశాలకు వెళ్లిపోయే సంపన్నుల సంఖ్య భారీగా ఉంటోంది. కేవలం 2023లోనే సుమారు 6500 మంది అత్యధిక ఆదాయం కలిగిన వ్యక్తులు దేశం విడిచి వెళ్లే అవకాశం ఉందని తాజా అధ్యయనం పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు, సంపన్నుల కదలికల తీరును విశ్లేషించే హెన్లీ ప్రైవేట్ మైగ్రేషన్ నివేదిక 2023 ఈ వివరాలను వెల్లడించింది. హెన్లీ అండ్ పార్ట్నర్స్ ప్రకారం 10 లక్షల డాలర్లు అంతకంటే ఎక్కువ పెట్టుబడులు పెట్టే వారిని మిలియనీర్లు లేదా అత్యధిక సంపద కలిగిన వ్యక్తులుగా పరిగణిస్తుంది. సంపన్నులను కోల్పోతున్న దేశాల జాబితాలో ఈ యేడాది చైనా ముందు నిలిచింది. 2023లో చైనా నుంచి దాదాపు 13,500 మంది హెచ్‌ఎన్‌డబ్ల్యుఐలు వలస వెళతారని అంచనా. తర్వాతి స్థానంలో భారత్‌ఉన్నప్పటికీ గతేడాడితో పోలిస్తే మాత్రం ఈ సంఖ్య తక్కువే. గతేడాదిలో భారత్ నుంచి 7500 మంది సంపన్నులు వలస వెళ్లారని అంచనా. ఈ యేడాది వెళ్లేవారిలో ఎక్కువగా దుబాయ్, సింగపూర్ దేశాలకు వలస వెళుతున్నట్లు తేలింది. ఇక యుకె నుంచి 3200 మంది రష్యా నుంచి 3 వేల మంది వెళ్లిపోనున్నారట. బ్రిటన్‌లో ఈ సంఖ్య గతేడాడితో పోలిస్తే రెట్టింపుగా ఉంది. ఇలా గడిచిని దశాబ్దకాలంగా మిలియనీర్ల వలసల్లో భారీ పెరుగుదల కనిపిస్తోందని హెన్లీ అండ్ పార్ట్నర్స్ సిఇఒ డాక్టర్ జెయుర్ట్ స్టెఫెన్ పేర్కొన్నారు. భారత్ నుంచి భారీ సంఖ్యలో వెళ్లిపోతున్నప్పటికీ అంతకుమించిన సంఖ్యలో మిలియనీర్లు తయారవుతున్నారని న్యూవరల్డ్ వెల్త్‌కు చెందిన పరిశోధకుడు ఆండ్రూ ఆమోయిల్స్ పేర్కొన్నారు. అందుకే ఇలా భారత్ నుంచి వలసలు ఉంటున్నప్పటికీ ప్రమాదం ఏమీ లేదని అభిప్రాయపడ్డారు. అయితే విదేశీ పన్ను చెల్లింపులకు సంబంధించి భారత్‌లో కఠిన నిబంధనలు ఉండటం వంటి సమస్యలు విదేశాల్లో పెట్టుబడుల ఆసక్తికి కారణమవుతున్నాయని మార్కెట్ నిపుణురాలు సునీతాసింగ్ పేర్కొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ శ్లాబ్ కూలి ఒకరు మృతి

**న్యూఢిల్లీ,జూన్ 14:** నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోవడంతో అక్కడే ఉన్న ఒక క్రేన్ ఆపరేటర్ దుర్మరణం పాలయ్యాడు. 48వ నెంబరు జాతీయ రహదారిపై సమల్కా వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ కూలిపోయింది. దీనితో అక్కడే ఉన్న క్రేన్‌పై ఈశకలాలు పడ్డాయి. అక్కడే ఉన్న క్రేన్ ఆపరేటర్ అక్కడికక్కడే మృతిచెందాడు. ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను కలుపుతూ ఈ ఫ్లైఓవర్‌ను ఢిల్లీలో నిర్మిస్తున్నారు. నైరుతి ఢిల్లీ డిసిపి మనోజ్ మాట్లాడుతూ రెండు పిల్లర్ల మధ్యలో ఉన్న స్పాన్లు అకస్మాత్తుగా కూలి నేలపై పడిపోయాయయని, జెసిపి ఆ ప్రాంతం మీదుగా వెళుతున్న సమయంలో ఆపరేటర్ మహ్మద్ షకీల్ చనిపోయాడు. మృతులు రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌కు చెందినవాడని తెలింది. శిథిలాల కింద చిక్కుకుని నలిగిపోయాడు. తీవ్ర గాయాలపాలయిన ఆతడిని ఆసుపత్రికి తరలించడంతో చికిత్సపొందుతుండగా చనిపోయినట్లు డిసిపి తెలిపారు. ట్రాఫిక్‌లేని ప్రాంతంలో కూలడం వల్ల ప్రాణనష్టం లేదన్నారు. ఈప్రమాదంతో ఎన్‌హెచ్48పై ఉన్న ట్రాఫిక్‌ను పూర్తిగా ఇతర మార్గాలకు మళ్లించారు.



## తమిళ మంత్రి సెంథిల్ బాలాజీ అరెస్ట్

### మనీలాండరింగ్ కేసు

**చెన్నై, జూన్ 14:** ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సారథ్యంలో తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకెకు చెందిన కీలక నాయకుల నివాసాలపై గతంలో జరిగిన ఆదాయపు పన్ను శాఖ అధికారులు మెరుపుదాడులు, అరెస్టులకు దారి తీశాయి. విద్యుత్, ఎక్సైజ్ శాఖ మంత్రి వి సెంథిల్ బాలాజీ అరెస్ట్ అయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో కలకలం రేపుతోంది. సెంథిల్ బాలాజీ మనీలాండరింగ్ పాల్పడినట్లు తేలడంతో ఆయనను అరెస్టు చేశారు. వైద్య పరీక్షల కోసం చెన్నైలోని ఒమందురార్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఉదయం ఆసుపత్రిలో ఆయనను తోటి మంత్రులు పొన్ముడి, అన్బిల్ మహేష్ సహా డిఎంకెకు చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇడి, ఐటి, సిబిఐని ప్రయోగిస్తోందని, వాటిని తన రాజకీయ అవసరాల కోసం వినియోగించుకుంటోందంటూ మండి పడ్డారు. అయితే బుధవారం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా ఒమందురార్ ఆసుపత్రికి చేరుకున్నారు. సెంథిల్ బాలాజీని పరామర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి నుంచి బయటికి వచ్చిన అనంతరం స్టాలిన్ విలేకరులతో క్లుప్తంగా మాట్లాడారు. రాజకీయంగా తమను ఇబ్బందులకు గురి చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, మంత్రి వీ సెంథిల్ బాలాజీకి డాక్టర్లు కొరొనరీ యాంజియోగ్రామ్‌ను నిర్వహించారు. గుండె సంబంధిత ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించారు. దీని కోసం వెంటనే బైపాస్ సర్జరీ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ హెల్త్ బులెటిన్‌ను విడుదల చేశారు. కాగా సెంథిల్ బాలాజీ అరెస్ట్ వ్యవహారం రాజకీయ విమర్శలకు దారి తీసింది. అధికార డిఎంకె, ప్రతిపక్ష ఎఐఎడిఎంకె- బిజెపి నాయకుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసు కుంటోన్నారు. సెంథిల్ బాలాజీ అరెస్ట్ పట్ల డిఎంకె చేస్తోన్న విమర్శలను వారు తిప్పికొడుతున్నారు. ఇడి అధికారులు తమ పని తాము చేసుకుపోతున్నారని, ఇందులో రాజకీయ జోక్యం లేదని అంటోన్నారు. ఈ అరెస్ట్‌తో తమిళనాడులో పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డికెంకె కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్ల మీదికి వచ్చారు. నిరసన ప్రదర్శనలను చేపట్టారు. సెంథిల్ బాలాజీ సొంత అసెంబ్లీ నియోజకవర్గం కరూర్‌లో ఆయన అభిమానులు భారీ సంఖ్యలో ర్యాలీతీశారు. బిజెపి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.





## భార్య, కుమార్తెలను ముక్కలుచేసి కాల్వలో పడేసిన శాడిస్టు భర్త

**సూరత్, జూన్ 14:** కేంద్రపాలిత ప్రాంతం డయ్యూడామన్ దాద్రా నాగర్ హవేలి ప్రనాంతంలో 52 ఏళ్ల వ్యాపారి తన 43 ఏళ్ల భార్య, 15 ఏళ్లకుమార్తెలను చంపి ముక్కలుచేసి కాలువలో పడేసినట్లు పోలీసులు గుర్తించి నిందితుడిని అరెస్టుచేసారు. యోగేష్ మెహతా అనే వ్యాపారి మొదట తన కుమార్తెను హత్యచేసాడు. ముందు ఆమె తన తల్లి రేష్మాను తండ్రి ఘాతుకంనుంచి కాపాడేందుకు ప్రయత్నించడంతో మెహతా ఆమెను హత్యచేసాడు. ఆ తర్వాత భార్యను హత్యచేసి అమాయకుడిగా నటిస్తూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి తన భార్య హత్యకు గురయిందని ఫిర్యాదుచేసాడు. పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించడంతో ఈ వ్యాపారి తన నేరాన్ని అంగీకరించాడు. ఈ హత్యజరిగిన సమయం ఇతర వివరాలను రాబడుతున్నారు. ఈనెల 10వ తేదీ కుమార్తె హత్యకు గురయిందని, ఆమె శం ముక్కలుచేసి కాలువలో పడేసినట్లు చెప్పాడు. ఆ తర్వాత రోజు కొన్ని మృతదేహం ముక్కలను దాద్రా గ్రామంలోని డెమ్ని కాలువలో గుర్తించినట్లుపోలీసులు తెలిపారు. సిల్వాసాలోని పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకుని అసలు మెమతా ఈ హత్యలు యెందుకు చేసాడన్న కోణంలో దర్యాప్తుచేస్తున్నాడు. మెహతాకు నూలువడికే వ్యాపారం ఉంది. సిల్వాసా, నవ్‌సారిలో ఆస్తులున్నాయి. ఆతనికి ఆర్థికబాధలేమీ లేవని, సంపన్నుడుగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. హత్యకోసం మెహతా ఒక సుత్తిని ఉపయోగించాడు. ఆ తర్వాత వారిని ముక్కలుగాచేసేందుకు ఒక పొడవాటి కత్తిని ఉపయోగించాడు. వికలాంగురాలైన 18 ఏళ్ల కుమార్తెముందే ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు పోలీసులు సుత్తి, కొత్తిని స్వాధీనంచేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

# చేగువేరా స్ఫూర్తితో పోరాటాలు చేయాలి



నరసన్నపేట, జూన్ 14 ప్రభాతవార్త

చేగువేరా స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రపంచంలో విప్లవ ధ్రువతార, అమెరికా సామ్రాజ్యవాదానికి సింహస్వప్నం, ఫ్యాషన్‌కాదు పోరాటాలకు స్ఫూర్తి దాత కామ్రేడ్ చేగువేరా అనాన్రు. 95వ జయంతి సందర్భంగా నరసన్నపేట మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేగువేరా చిత్రపటానికి బుధవారం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరూ చేగువేరా స్ఫూర్తితో ఆయన బాటలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నరసన్నపేట మండల కార్యదర్శి రాము, కిషోర్, అప్పన్న, శ్యామ్, వీరబాబు, సింహాచలం, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో 'పాప'ం తల్లి



## ట్రైన్ కింద పడి తల్లికూతుళ్ల ఆత్మహత్య -కొన ఊపిరితో చికిత్స పొందుతున్న బాబు హర్షిత్

ఇచ్ఛాపురం, జూన్ 14 ప్రభాతవార్త

ఆడది వివాహం చేసుకుని బిడ్డకు జన్మనిచ్చాక నూటికి నూరుమార్కులు సాధించినట్లని ఓ సినిమాలో కవి వర్ణించాడు. రత్నాలాంటి ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చినప్పటికి ఏమి కష్టమొచ్చిందో తెలియదు గాని పిల్లలతో సహా రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. నిండు నూరేళ్ల బిడ్డలకు జీవించాలని ఆయుష్షు పోసి దీవించాల్సిన కన్న తల్లే పేగు బంధం తెంచుకుని బిడ్డలను తనతో పాటు చనిపోయేలా మృత్యుఒడిలోకి చేర్చింది. వివరాల్లోకి వెళితే ఒడిశా కంబరిగాం గ్రామానికి చెందిన ఉప్పాడ శ్రావణి (25) అనే మహిళ బుధవారం మధ్యాహ్నం లొద్దపుట్టి ఎల్‌సి గేటు వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. ఏడాది వయస్సున్న కూతురు సిరితో పాటు నాలుగేళ్ల వయస్సు గల కుమారుడు హర్షిత్‌తో సహా ట్రైన్ కింద ఆత్మహత్యకు పాల్పడింది. కూతురు సిరితో పాటు తల్లి అక్కడికక్కడే మృతి చెందింది. కుమారుడును అపస్మారకస్థితిలో కొన ఊపిరితో ఉండడంతో 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108 అంబులెన్స్ ఈఎంటి ఎన్.కృష్ణారావు, పైలెట్ ఎం.తనూజ్‌కుమార్‌లు వెంటనే బాబును బరంపురం మెడికల్ కళాశాలకు తరలించారు. ప్రస్తుతం బాబు ప్రాణాలతో పోరాడుతున్నాడు. కేసును పలాస జీఆర్‌పి ఎస్సై షరీఫ్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రావణి భర్త శ్యాం హైదరాబాద్‌లో ఉపాధి నిమిత్తం పని చేస్తుండగా ఇంటి వద్ద అత్త, బంధువులు ఎవరు లేకపోవడంతో ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు.

# జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ



సోంపేట, జూన్ 14 ప్రభాతవార్త

మండలం కొర్లాం పంచాయతీ గొనకపాడు గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక అనేది విద్యార్తుల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడుతుందని అలాగే కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూల్ ఇప్పుడు ఉందని, జగనన్న అందిస్తున్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎంపీపీ డాక్టర్ దాసుతో పాటు ఎంఈఓ జోరాడు, సర్పంచ్ ప్రతినిధి గణపతి, ఎస్ఎంసి చైర్మన్ గంగారావు, తామాడ మోహనరావు, పాపారావు, శ్రీనివాసరావు, కృష్ణారావు, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థి విద్యార్థునులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేరళ పాఠశాల బస్సు బోల్తా

## ఐదుగురు విద్యార్థులకు గాయాలు- డ్రైవర్ పరిస్థితి విషమం

ఆమదాలవలస, జూన్ 14 ప్రభాతవార్త

పురుషోత్తపురం గ్రామం నుంచి రొట్టవలస కేరళ పాఠశాలకు వెళ్తున్న బస్సు బోల్తా పడింది. బుధవారం ఉదయం పురుషోత్తపురం గ్రామం సమీపంలో అవధానుల చెరువు మలుపు వద్ద కల్వర్టును ఢీకొని బస్సు బోల్తా పడింది. వివరాల్లోకి వెళితే కేరళ పాఠశాల బస్సు ఉదయం పురుషోత్తపురంగ్రామం వద్దకు వచ్చి ఆ గ్రామానికి చెందిన 15 మంది విద్యార్థులను ఎక్కించుకుని డ్రైవర్ స్పీడ్‌గా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయుట వలన మలుపు వద్ద కల్వర్టును ఢీకొని బోల్తా పడింది. అప్పటికే అందులో ప్రయాణిస్తున్న పిల్లలు కేకలతో ఒక్కసారి అరుపులతో దద్దరిల్లింది. అదే మరొక బోల్తా పడితే ఒక్క విద్యార్థి మిగిలేవారు కాదు. అందులో ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. విద్యార్థులందరిని పురుషోత్తపురం పిహెచ్‌సికి తీసుకుని వెళ్లి వైద్యాన్ని అందించారు. డ్రైవర్ సింహాచలంకు బలమైన గాయాలు తగలడంతో 30 పడకల ఆసుపత్రికి తరలించారు. అందులో క్లీనర్ అప్పారావుకు కూడా గాయాలు తగిలాయి. బస్సులో ప్రయాణించే బి.కృష్ణారావుకు కూడా బలమైన గాయాలు తగిలాయి. వీరందరినీ జొన్నవలస ఆసుపత్రిలో చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు రవికుమార్ శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. కేరళ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజుల నుంచి పాత బస్సులనే నడుపుతున్నారని, అలాగే రోజుకో డ్రైవర్ వస్తున్నందు వల్ల ఇలా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్నారని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ బస్సులకు అనుమతులు ఉన్నాయా లేవా ఆర్‌టిఏ అధికారులు పరిశీలనలో తెలియాల్సి ఉంది. పాఠశాల రొట్టవలస రోడ్డుకు ఎబి రోడ్డు ఆనించి ఉంది., ఇటీవల పలు ప్రమాదాలు జరిగాయి. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న కేరళ పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పురుషోత్తపురం గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయంపై సరుబుజ్జిలి ఎస్సై కె.కృష్ణప్రసాదు వివరణ కోరగా ప్రమాద స్థలాన్ని పరిశీలించామని ఇంకా కేసు నమోదు చేయలేదని తెలిపారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే అన్నా క్యాంటీన్ లక్ష్యం



కోటబొమ్మాళి, జూన్14 ప్రభాతవార్త

పేదవాడి ఆకలి తీర్చడమే అన్నాక్యాంటీన్ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. టెక్కలి శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సహాయ సహకారాలతో స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయం ఆవరణలో బుధవారం అన్నాక్యాంటీన్‌ను ప్రారంభించారు. తొలిరోజే వందలాది మంది ప్రజలు భోజనం చేశారు. 5 రూపాయలకే రుచికరమైన ఆహారం అందజేశారు. అక్కడికి వచ్చిన ప్రజలంతా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణతో పాటు టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గ అధ్యక్షుడు జి.గన్నయ్యనాయుడు, హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ మరియు టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారిశైలజ సత్యన్నారాయణ, కోరాడ పెకెటీదండరావు, చిన్నకోదండరావు, గుండ లక్ష్మణరావు, తదితరులు ఆహారాన్ని అందజేశారు.

స్టీలు ప్లేట్లు వితరణ: మండలం పరిధి కోటబొమ్మాళిలో నూతనంగా నిర్మించిన ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయం ఆవరణలో ప్రారంభించిన అన్నా క్యాంటీన్‌కు హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు వంద స్టీలు ప్లేట్లును వితరణ గావించారు. సుమారు 7వేల రూపాయలు విలువ చేసే ప్లేట్లును ఆమె అందించారు. ఈమెను స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది సహాయ సహకారాలను అందించేందుకు ముందుకు రావాలని పార్టీపెద్దలు కోరారు.

# సిపిఎస్ రద్దుపై మాట నిలబెట్టుకున్న జగన్

## ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్



ఆమదాలవలస, జూన్ 14 ప్రభాతవార్త

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు చేసి పాదయాత్రలో ఉద్యోగులకు ఇచ్చిన మాటను జగనన్న నిలబెట్టుకున్నారని వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. బుధవారం ఉదయం స్థానిక జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ పాదయాత్రలో జగనన్న ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారని, ఇప్పటికే 99 శాతం మేనిఫెస్టో అమలు చేసి ప్రజలపై తన చిత్తశుద్ధి ఎలాంటిదో నిరూపించుకున్నారని అన్నారు. అలాగే 10,600 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి వాళ్ల కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారని కొత్త పెన్షన్ విధానంలో ఉద్యోగి ఆఖరు నెల జీతంలో సగం మొత్తం పెన్షన్‌గా నిర్ధారించి కరువు భత్యం కూడా అదనంగా చెల్లిస్తారని, ఇది పాత పెన్షన్ విధానానికి దాదాపు సమానమని రవికుమార్ అన్నారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగులందరూ సంతోషంగా ఉన్నారని, దీన్ని ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ముక్తకంఠంతో కలిసి అభినందనలు తెలిపాయని రవికుమార్ అన్నారు. చంద్రబాబు హామీలను, మేనిఫెస్టోని ప్రజలు, ఉద్యోగులు నమ్మడం లేదని, చంద్రబాబు గతంలో ఇచ్చి మోసగించిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని రవికుమార్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెపు కృష్ణ, శ్రీనివాసరావు, రామ్మోహన్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా కృషి చేయాలి

పలాస, జూన్ 14 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల మెప్మా కార్యాలయంలో 48 మంది ఆర్పీలతో మెప్మా స్టాఫ్‌తో సమీక్ష సమావేశం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నీ ప్రజలకు అందించేలా ప్రతి ఒక్కరూ చేసే విధంగా అంకితభావంతో బాధ్యతయుతంగా నిష్పక్షపాతంగా పని చేయాలని, విధి నిర్వహణలో అలసత్వం చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిడి ఆఫీసర్ రాము, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# బహడపల్లిలో జగనన్న విద్యాకానుక పంపిణీ



మందస, జూన్ 14 ప్రభాతవార్త

మండలంలో బహడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి కృష్ణమూర్తి అధ్యక్షతన జగనన్న విద్యాకానుక పంపిణీ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మండల పరిషత్ అధ్యక్షులు డొక్కరి దానయ్య హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సుమారు 8 మంది విద్యార్థులకు 500 దాటి మార్కులు వచ్చాయని, పాఠశాల స్థాయిని కార్పోరేట్ విద్యాసంస్థల మెరుగుపర్చడానికి ఉపాధ్యాయుల సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎంపీపీ దానయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కొరకు జగనన్న విద్యాకానుక కిట్లును పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ విద్యాకానుకలో బ్యాగు, యూనిఫాం, షూస్,నోటు పుస్తకాలు విద్యార్థులకు కావలసిన అన్ని వస్తువులుఈ విద్యాకానుకలో ఉంటాయని దానయ్య తెలిపారు. పాఠశాలకు ఎటువంటి మౌళిక సదుపాయాలు కావాలన్నా ఎంపీపీగా నా వంతు కృషి చేస్తానని ప్రధానోపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ప్రధానోపాధ్యాయులతో పాటు సర్పంచ్ బొడ్డు ఉమాపతి, విద్యాకమిటీ చైర్మన్ మట్ట తులసీదాస్, మాజీ ఎంపీటీసీ కృష్ణారావు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల ఆందోళన



## అధికారుల నిర్లక్ష్యంతో ఉపాధి కోల్పోయిన వైనం

పాతపట్నం, జూన్ 14 ప్రభాతవార్త

పాతపట్నం పంచాయతీ కాపు గోపాలపురం గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయం వద్దకు వచ్చి పనులు కల్పించాలంటూ ఆందోళన చేపట్టారు. గ్రామానికి చెందిన ఉపాధి వేతనదారులందరూ కలిసికట్టుగా వచ్చి కార్యక్రమం వద్ద నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఉపాధి అధికారుల నిర్లక్ష్యం వల్ల వేతనదారుల పేర్లు నమోదు చేయలేదని అందువల్ల మేం ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనదారులు ఉదయం వచ్చి కార్యక్రమం వద్ద వేచి ఉన్నప్పటికీ అధికారులు రాకపోవడంతో కూలీలు మరింత ఆవేదనకు గురయ్యారు. వీరిలో కనకల అసిరయ్య, రాజా, గణేష్, బొమ్మిడి సరోజనమ్మతో పాటు కూలీలు ఉన్నారు.

# జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ



నందిగాం, జూన్ 14 ప్రభాతవార్త

సరియాపల్లి ఎంపీయుపీ స్కూల్‌లో విద్యాకమిటీ చైర్మన్ వెంకటరావు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పిట్ట శ్రీనివాస్. ఎంపీటీసీ ప్రతినిధి పంకు రాము, వైస్ చైర్మన్ రమణి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది. శివ, పలువురు గ్రామపెద్దలు, గ్రామ వలంటీర్లు రోహిణి, సుజాత, సునీత తదితరులు పాల్గొన్నారు. దేవుపురం పంచాయతీ తురకలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమంలో నందిగాం మాజీ ఎంపీపీ ఎర్ర చ క్రవర్తి, స్కూల్ చైర్మన్ హనుమంతు వైకుంఠరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మి, సిబ్బంది కోరుకోల లక్ష్మనాయుడు, ఎస్.రమణ, కె.కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీనీలమణి దుర్గ అమ్మవారి ధర్మహుండీ లెక్కింపు

పాతపట్నం, జూన్ 14 ప్రభాతవార్త



ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానం నందు గల ధర్మ హుండీలను లెక్కించడం జరిగింది. 29 రోజులకు గాను మొత్తం రూ. 10,22,073 లు భక్తులు సమర్పించు కున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం సహాయ కమిషనర్ ఆఫీస్, సీనియర్ అసిస్టెంట్, జివిబిఎస్ రవికుమార్ పర్యవేక్షణలో ఈఓటి వాసుదేవరావు ఆధ్వర్యంలో ఈ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు ప్రతినిధులు పడ్డ నేతాజీ, బి.వి.అప్పలనాయుడు, గోకవలస రాము, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, ఎక్స్ అఫీషియో మెంబర్ గానుగుల సంతోష్‌కుమార్, ఇతర అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

# రైలు నుంచి జారిపడ్డ ప్రయాణీకుడు

పలాస, జూన్ 14 ప్రభాతవార్త

పలాస రైల్వేస్టేషన్ సమీపంలో నిద్రమత్తులో జారిపడ్డ ఎండి.కుర్బాన్ చెన్నైకి చెందిన ప్రయాణీకుడు. పలాస రైల్వేస్టేషన్ పరిధిలో తీవ్రగాయాలతో ఉన్న వ్యక్తిని 108లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించిన వైద్యులు. ఎర్నాకులం-పాట్నా రైలు నుంచి జారిపడినట్లు చెబుతున్న రైల్వే పోలీసులు.

# అంతర్జాతీయ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయవిజ్ఞానసదస్సు

కొత్తూరు, జూన్ 14 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, అమరావతి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, శ్రీకాకుళం ఎస్.మణి జూనియర్ సివిల్ జడ్జి ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు బుధవారం కొత్తూరు మండల సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం మెట్టూరు జెడ్పీహెచ్ పాఠశాలలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ మేరకు సదస్సును ఉద్దేశించి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.అప్పారావు, ధర్మారావు,న్యాయవాదులు మాట్లాడుతూ బాల కార్మిక నిరోధక చట్టం నిర్మూలనల గురించి పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీరితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న కొత్తూరు ఎస్సై మురపాక గోవింద మాట్లాడుతూ బాలల బంగారు భవిష్యత్తుకు పునాది పడే దశ బాల్య దశ అన్న సంగతిని గుర్తు చేశారు. ఇలాంటి కీలకదశలో బాలలను చదువుతో పాటు ఆటలకు దూరం చేసి, శ్రామిక యంత్రాలుగా మార్చడాన్ని ఆయన తప్పు బట్టారు. ప్రధానంగా బాలల తల్లిదండ్రుల ఆలోచనా విధానంలో మార్పులు రావాలన్నారు. బాలలను కార్మికులుగా మార్చే హక్కు ఎవరికీ లేదన్నారు. అయితే వీరు కొన్ని కారణాల వల్ల బాలకార్మికులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కె.సాయిరాం ఇన్‌చార్జ్ కోర్టు సూపరింటెండెంట్ మాట్లాడుతూ బాల నేరస్తుల సంరక్షణ గురించి, ఏదిమంచి ఏది చెడు గురించి సవివరంగా తెలిపారు. అలాగే ప్రముఖ న్యాయవాది రాడ రాజు మాట్లాడుతూ సెల్‌ఫోన్లు వాడటం వలన వచ్చే దుష్ఫలితాలు గురించి తెలిపారు. ఈయనతో పాటు గేదెల ఫల్గుణరావు మాట్లాడుతూ విద్యార్థుల హక్కులు మరియు బాధ్యతలు గురించి తెలిపారు. హేమలతకుమారి, ఎస్.భుజంగరావు మాస్టార్‌లు మాట్లాడుతూ ఎవరైనా, ఎక్కడైనా, ఏ సంస్థలోనైనా బాలకార్మికులుగా పని చేస్తున్నట్లు మీరు గమనిస్తే మన పాఠశాలలో చేర్పించేటట్లు చేయాలని కోరారు. న్యాయవాదులు ప్రసాద్, రవికిరణ్‌లు మాట్లాడుతూ మోటార్ వెహికల్ చట్టం కోసం, బాల కార్మికుల చట్టం, సెల్‌ఫోన్‌ల ఉపయోగాలు, నష్టాలతో పాటు వివిధ రకాల చట్టాలపైవిద్యార్థులకు అవగాహన కల్పించారు.

# బోరుబావుల మరమ్మతులు

కొత్తూరు, జూన్ 14 ప్రభాతవార్త

మండలంలోని బమ్మిడి గ్రామంలో ఇదివరకు పాడైపోఎయిన మూడు బోరుబావుల మరమ్మతు పనులను స్థానిక సర్పంచ్ ప్రతినిధి వంబరవెల్లి సూర్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా జరిగాయి. ఈ మేరకు ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వేసవిలో ప్రజలు పడుతున్న నీటి కష్టాల దృష్ట్యా యుద్ధప్రాతిపదికన ప్రజల దాహార్తిని తీర్చేందుకు పంచాయతీ నిధులతో మూడు వీధుల్లో పాడైపోయిన బోరుబావుల మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బమ్మిడి సర్పంచ్ ప్రతినిధి వంబరువెల్లి సూర్యనారాయణ బోరు మెకానిక్‌లు కింజరాపు సింహాచలం, సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాలో 106 మంది ఎంపిక



ఇచ్ఛాపురం, జూన్ 14 ప్రభాతవార్త

స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో నిర్వహించిన జాబ్‌మేళాలో 106 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సీడ్ ఏపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు 276 మంది విద్యార్థులు హాజరు కాగా అరబిందో ఫార్మా, సుజుకి, అపోలో, జెమ్స్, డెక్కన్ కెమికల్, టిసిఎల్ వంటి 13 సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి ఎంపిక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, కౌన్సిలర్ బచ్చు జగన్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సుల్తానా, ఎంపీటీసీ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ప్రీస్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలి



ఇచ్ఛాపురం, జూన్ 14 ప్రభాతవార్త

అంగన్వాడీ ప్రీస్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలని 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్ అన్నారు. 21, 22 వార్డుల సచివాలయం పరిధిలో అంగన్వాడీ లబ్ధిదారులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో అంగన్వాడీ ప్రాముఖ్యతను వివరించారు. జన భాగిదారి కార్యక్రమంలో భాగంగా రత్తకన్న సెక్టార్ ఫకీరుపేట సచివాలయంలో ప్రీస్కూళ్లను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు ఇన్‌చార్జ్ కాళ్ల జయదేవ్‌యాదవ్, కోమలి, ఫాతిమ, జ్యోతి, ఉమా, జయ, పుణ్య, సచివాలయం మహిళా పోలీస్, సునీత, పాల్గొన్నారు. అలాగే 6వ వార్డు పరిధిలో 5, 6, 11 వార్డుల సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్లు పరపటి మంజులత, ఆశి లీలారాణి, మహిళా పోలీస్ రాజేశ్వరి, ఎం.ఎ.షఫీ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

25 Glorious years

# జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

ఇచ్ఛాపురం, జూన్ 14 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి అన్నారు. బీసీల భరోసాబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. సన్యాసిపుట్టుగ, కేశుపురం, నీలాపుపుట్టుగలలో రచ్చబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మండలంలో రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని 200 యూనిట్ల కరెంట్‌ను ఉచితంగా ఇవ్వాలని, 5లక్షల రూపాయల వరకు సబ్సిడీ లోన్లు మంజూరుచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్లమెంటరీ కన్వీనర్ స్వరూప్‌రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జగదీష్‌రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, సాడి సహదేవరెడ్డి, బాలురెడ్డి, పాల్గొన్నారు.

# పాత శాసనాంలో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

ఇచ్ఛాపురం, జూన్ 14 ప్రభాతవార్త

మండలం టీబరంపురం పంచాయతీ పాతశాసనాం ప్రాథమికపాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లును ఎంపీపీ బోర పుష్ప పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ తిప్పన ధనుంజయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పశువులను తరలిస్తున్న వాహనం సీజ్

ఇచ్ఛాపురం, జూన్ 14 ప్రభాతవార్త

ఒడిశా నుంచి పశువులను తరలిస్తున్న వాహనాన్ని పట్టణ పోలీసులు సీజ్ చేశారు. ఈదుపురం, బెల్లుపడ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా బొలేరో వాహనంలో 10 పశువులను కంచిలి సంతలో కబేళా కోసం తీసుకు వెళ్తుండగా సీజ్‌చేశారు. సహస్ర నాయక్, విక్రంనాయక్, రజనీనాయక్ అనే ఒడిశా డెంగాపడరో గ్రామానికి చెందిన ముగ్గురుని అరెస్ట్ చేసి కేసు నమోదుచేసినట్లు టౌన్ ఎస్సై కె.గోవిందరావు తెలిపారు.

# ప్రతి గడపకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, జూన్ 14 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని చొర్లంగి సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే రెడ్డి శాంతి వైఎస్సార్‌సీపీ నాయకులు, నిర్వహించారు. ఎమ్మెల్యే శాంతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరాతీసిబ్రోచర్‌ను అందజేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందన్నారు.

# బమ్మిడిలో సర్పంచ్ ప్రతినిధి చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

కొత్తూరు, జూన్ 14 ప్రభాతవార్త



కొత్తూరు మండలం బమ్మిడి ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పలువురు విద్యార్థులకు స్థానిక సర్పంచ్ ప్రతినిధి వంబరవెల్లి సూర్యనారాయణ చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థుల ఉత్తమ విద్యకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పాఠశాలల ఆధునీకరణకు మన బడి, నాడునేడు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన సంగతిని గుర్తు చేశారు. అలాగే పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన చేశారన్నారు. ఇందులో భాగంగా పేద విద్యార్థుల సౌకర్యార్థం జగనన్న కిట్లును అందిస్తూ తల్లిదండ్రులకు భారం తగ్గించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి వి.సూర్యనారాయణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ పశుబీమాపై అవగాహన

కోటబొమ్మాళి, జూన్ 14 ప్రభాతవార్త

మండలం కిష్టుపురం పంచాయతీ బలరాంపురం గ్రామంలో పశుసంవర్ధక టెక్కలి ఉపసంచాలకులు డాక్టర్ వి.విజయరాజు, కోటబొమ్మాళి సహాయ సంచాలకులుడాక్టర్ మంద లోకనాథం వైఎస్సార్ పశుబీమాపై రైతులకు అవగాహన కల్పించారు. 44 పశువులకు బీమా చేయించారు. కోటబొమ్మాళి మండలంలో 150 పశువులకు పైగా బీమా చేయడం జరగిందన్నారు. ఈ సందర్భంగా డీడీ బీమా వల్ల కలుగు లాభాలు, విధి విధానాలు, బీమా చేయడం వల్ల కలుగు ఉపయోగాలను ఆయన వివరించారు. ఈఅవగాహన కార్యక్రమంలో కురుడు పశువైద్యాధికారి డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ప్రజ్ఞచైతన్య, పశుసంవర్ధకశాఖ సహాయకులు,పారా సిబ్బంది, గోపాలమిత్రులు,సర్పంచ్ ప్రతినిధి బొడ్డు వెంకటరమణ, పశుపెంపకందారులు, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు : ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి

కంచిలి, జూన్ 14 ప్రభాతవార్త

ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ ప్రకారం విద్యార్థుల ఆహారం పట్ల అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. బుధవారం ఆయన ఐటిడిఎపిఓ ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాల, నువాగడ పాఠశాల, తుట్టాసాయి, నువ్వాగడ కాలనీలో గల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. నువాగడ ఆశ్రమ పాఠశాలలో తప్పా మిగతా పాఠశాలలో అన్ని సక్రమంగా ఉన్నాయని,కాని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు లేకపోయినప్పటికి విద్యార్థులు ఉన్నట్టు చూపించడం సరి కాదని అన్నారు. విద్యార్థుల ఆహారం పట్ల అవకతవకలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గిరిజన విద్యార్థులకు మోసం చేయడం తగదని అన్నారు. గిరిజన విద్యార్థులు అమాయకులని, అటువంటి వారికి చక్కగా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సప్పటి శివరాంప్రసాద్, సిఆర్‌పిలుపాల్గొన్నారు.

# రైతులకు నవధాన్య కిట్లు పంపిణీ

కంచిలి, జూన్ 14 ప్రభాతవార్త

కంచిలి మండలం గోకర్ణపురం పంచాయతీ నారాయణపురం గ్రామంలో రైతులకు నవధాన్యం కిట్లును ఎంపీటీసీ మాధవరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కిట్‌లలో పచ్చిరొట్ట ఎరువులు, పప్పుజాతి గింజలు, నూనెజాతి గింజలు, సుగంధద్రవ్యాల గింజలు, కూరగాయల విత్తనాలు అన్ని కలిపి ఒక కిట్ రూపంలో ఒక ఎకరాకు 10నుంచి 12 కేజీలు చొప్పున వేసుకోవాలని చెప్పారు. ఈ విత్తనాలు వలన చాలా ఉపయోగాలు ఉంటాయని తొలకరి వర్షాల్లో ఈ పచ్చిరొట్ట, నవధాన్యాల విత్తనాలు వేసుకుని 45 రోజుల పాటు పొలంలో ఉంచి ఆ తర్వాత రొట్టను కలియదున్ని దమ్ముపెట్టి వరినాట్లు వేసుకోవడం వలన ప్రధాన పంటకు కావల్సిన పోషకాలు లభిస్తాయని చెప్పారు. దీనివలన నేలలో వానపాములు, సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని, సేంద్రీయ కార్బన్ శాతం పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో యశోద, ఐసిఆర్‌పి చిట్టిబాబు, రేవతి పాల్గొన్నారు.

# సంత కోసం ఐకమత్యంతో పోరాడుదాం

కంచిలి, జూన్ 14 ప్రభాతవార్త

అంపురం జంక్షన్ వద్ద జరుగుతున్న ఆదివారం సంత కోసం అందరం కలిసి పోరాడుదామని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అధ్యక్షతన రైతు సమావేశం నిర్వహించారు. 40 ఏళ్లుగా ఈ సంత జరుగుతుందని కొంత మంది సంతను తీసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సేవలే గుర్తింపునిస్తాయి

జలుమూరు, జూన్ 14 ప్రభాతవార్త

జలుమూరు పిహెచ్‌సి కేంద్రంలో పని చేసిన ఎఎన్ఎం అమలాంబ సరోజినిలు వైజాగ్, సవిరిగాంలో హెచ్‌విలుగా పదోన్నతి పొందిన సందర్భంగా వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి చేసిన సేవలే వారికి గుర్తింపు నిస్తాయని అన్నారు. ఈ గుర్తింపు రావడానికి కారణం ప్రధానంగా సమయపాలన ప్రతి ఉద్యోగి పాటిస్తేపేరు వస్తుందని తెలిపారు. ఈసందర్భంగా ఇరువురు వైద్యాధికారులు శ్రీకాంత్, వంశీకృష్ణలను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ వాన సురేష్, హెచ్ఎస్ చిన్నరాజులు, ఎఎన్ఎంలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధితోనే వలసల నివారణ : ఎంపీడీఓ చంద్రకుమారి

మెళియాపుట్టి, జూన్ 14 ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకం ప్రవేశపెట్టిన తర్వాత అత్యంత వెనుకబడిన జిల్లా శ్రీకాకుళం వాసులు వలసలకు దూరంగా ఉన్నారని మెళియాపుట్టి ఎంపీడీఓ పడాల చంద్రకుమారి అన్నారు. ఆమె బుధవారం సాయంత్రం మెళియాపుట్టి ఎంపీడీఓ పడాల చంద్రకుమారి అన్నారు. ఆమె బుధవారం సాయంత్రం మెళియాపుట్టి మండలంలోని మెళియాపుట్టి కోసమాల గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. వేతనదారులకు వేసవి జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు. అనంతరం రోల్‌కాల్ చేసి మస్టర్లనుపరిశీలించారు. ఉదయం 6 గంటలకే పని ప్రదేశానికి వచ్చినట్లయితే వేసవి తాపానికి గురి కాకుండా ఇళ్లకు చేరుకోవచ్చుననిఆమె తెలిపారు. అదే విధంగా త్రాగునీరు తప్పనిసరిగా తీసుకు రావాలని వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది ఇచ్చిన ఓఆర్ఎస్ ప్యాకెట్లును అవసరాన్ని బట్టి వినియోగిస్తూ ఉండాలని, అధికశాతం ద్రవపదార్థాలు తీసుకోవాలని ఆమె సూచనలు చేశారు. ఆమెతో పాటు ఈసీ తార ఆదినారాయణరెడ్డి, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు



# టోరీబోవీ మృతిపై వీడిన సస్పెన్స్

**ఫ్లోరిడా:** అమెరికన్‌స్ప్రింటర్, లాంగ్ జంపర్, ఒలింపిక్ పతకాల విజేత టోరీ బోవీ మృతిపై అనుమానాలు పెరుగుతున్నాయి. గత మేనెలలో తన ఇంట్లోనే విగతజీవిగా పడి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆమె మృతికి సంబంధించిన పోస్టుమార్టంనివేదికలో విస్తుపోయే నిజాలు వెల్లడి అయ్యాయి. ఆసమయానికి ఆమె ఎనిమిది నెలల గర్భవతి అని ప్రసవ వేదన సమస్యలతోనే మృతిచెందినట్లు తేలింది. ఒక్కసారిగా బిపి పెరగడంతోనే ప్రాణాలు కోల్పోయినట్లు నివేదిక వెల్లడించింది. గర్భధారణ సమయంలో తలెత్తే శ్వాసకోశ సమస్యలు పురిటినొప్పులు, అధిక రక్తపోటు వల్ల టోరీ బోవీ మృతిచెందిందని అధికారులు తెలిపారు. టోరీబోవీ తనకు తానుగా ఏదో చేసుకుందున్న ప్రచారం హోరెత్తింది. ఇపుడు నిజం తెలిసిందని, ప్రచారంచేసినవారు క్షమాపణలు చెపుతారని ఆశిస్తున్నట్లు ఆమెప్రతినిధి కింబర్లే హోలాండ్ తెలిపింది.

ఫ్లోరిడాలోని ఒర్లాండోలో నివసించే 32 ఏళ్ల టోరీ బోవీ కొన్నిరోజులుగా కనిపించడంలేదు. దీనితో అధికారులు అథ్లెట్ ఇంటికి వెళ్లగా ఆమె విగతజీవిగా కనిపించింది. ఆమెది సహజమరణమే అయి ఉండచ్చని అధికారులుసైతం ఏకీభవించారు. టోరీ మృతిపట్ల ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు థామస్ బాచ్, తోటిఒలింపిక్ చాంపియన్లు అథ్లెట్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. 2016లో జరిగిన రియో ఒలింపిక్‌గేమ్స్‌లో టోరీ బోవీ మూడు పతకాలు గెలిచింది.

# అథ్లెటిక్స్ సెలక్షన్ కమిటీ చీఫ్ రాజీనామా

**న్యూఢిల్లీ:** భారత్ అథ్లెటిక్స్ సమాఖ్య సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌పదవికి గుర్‌బచన్‌సింగ్ రణ్‌ధావా రాజీనామాచేసారు. 18 ఏళ్లుగా ఈపదవిలో ఉన్న ఆయన వయసు భారం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. 84 ఏళ్ల రణధావా 1962 ఆసియా క్రీడల్లో డెకాథ్లాన్‌లో స్వర్ణపతకం నెగ్గారు. 1964 టోక్యోఒలింపిక్స్‌లో 110 మీటర్ల హార్డిల్స్‌లో ఐదోస్థానంలో నిలిచాడు. వయసు పైబడటంతో వందశాతం నాబాధ్యతలునిర్వహించలేకపోతున్నట్లు చెప్పారు. అందుకే తన పదవికి రాజీనామాచేస్తున్నట్లు తెలిపారు. భారత అథ్లెటిక్స్‌కు మంచిరోజులు వచ్చాయి. నీరజ్‌చోప్రారూపంలో మనకు ఒక ఒలింపిక్ ఛాంపియన్ లభించాడని రణ్‌ధావా అన్నాడు. 1964 టోక్యోఒలింపిక్స్‌లో భారత బృందానికి పతాకధారిగా వ్యవహరించిన రణ్‌ధావాకు 1961లో అర్జున అవార్డు 2015లో పద్మశ్రీ పురస్కారం లభించాయి.

# హెడ్‌కోచ్ ద్రావిడ్‌కు గండం?

## పరిశీలనలో ఐదుగురి పేర్లు



**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా ఘోరపరాజయం తర్వాత జట్టులోమార్పులు తప్పవన్న అంచనాలు పెరిగాయి. ఆటగాళ్లతోపాటు సహా యక సిబ్బందిని కూడా బిసిసిఐ మార్చే అవకాశం ఉంది. ముఖ్యం గా హెడ్‌కోచ్‌పదవినుంచి రాహుల్‌ద్రవిడ్‌ను తప్పిస్తారన్న ప్రచారం పెరి గింది. అండర్19 కోచ్‌గా రెండుప్రపంచకప్‌లు అందించిన రాహుల్ ద్రవిడ్‌పై బిసిసిఐ భారీ ఆశలు పెట్టుకుంది. కానీ 2021 నవంబరులో టీమిండియా హెడ్‌కోచ్‌గాబాధ్యతలుచేపట్టిన ద్రావిడ్ అంచనాలు అందు కోవడంలో విఫలం అయ్యాడు. గత ఏడాది ఆసియాకప్ ఫైనల్‌చేరలేక పోయిన భారత్ ఆ తర్వాత టి20 వరల్డ్‌కప్‌లో సెమీస్‌లోనే నిరాశప రిచింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో 209 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. దీనితోద్రావిడ్‌పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. అక్టోబరు నవంబరు వరకూ జరిగే వరల్డ్‌కప్ వరకూ ఆతడే హెడ్‌కోచ్‌గా కొనసాగుతాడు. కానీ టీమిండియా హెడ్‌కోచ్‌రేసులో ఈ ఐదుగురు మాజీ క్రికెటర్లు ఇప్పటినుంచే తమవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఐపిఎల్ గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ గా ఉన్న ఆశిష్‌నెహ్రా పేరు ముందు వినిపిస్తోంది. ఈసీజన్‌లో గుజరాత ్‌ను ఫైనల్స్‌కు చేర్చాడు. ఇంగ్లండ్ తరహాలో పార్మాట్ల వారీగాకోచ్ లను నియమించాలని బిసిసిఐ భావిస్తే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో నెహ్రాకే ఓటు వేస్తుంది. ఆస్ట్రేలియా హెడ్‌కోచ్‌గా వ్యవహరించిన జస్టిన్ లాంగర్‌కూడ ఆమంచి ఆప్షనే. ఆతడి శిఓణలోనే ఆసీస్ జట్టు 2021 టి20 ప్రపంచకప్ గెలిచింది. 2021:22 యాషెస్ సిరీస్‌ను కూడా గెలిచింది. అందుకే టీమిండియా ఓటమి తర్వాత ద్రావిడ్‌ను తప్పించి ఆతడి స్థానంలో లాంగర్ లేదా ధోనీకి బాధ్యతలు ఇవ్వాలని కూడా బిసిసిఐకి డిమాండ్లువచ్చాయి. ఇక కివీస్‌జట్టు మాజీ కెప్టెన్ ఓపెనర్ అయిన స్టీఫెన్ ఫ్లెమింగ్ పదేళ్లనుంచిచెన్నై సూపర్‌కింగ్స్ హెడ్‌కోచ్‌గా ఉన్నాడు. ఐపిఎల్‌లో ఐదు టైటిళ్లు గెలిచిన హెడ్‌కోచ్ ఆతడు మాత్రమే. టీమిండి యా హెడ్‌కోచ్ స్థానంపైనా ఆయనపేరు పరి శీలనలో ఉంది. ఇక మాజీ ఓపెనర్, లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా వ్యవహరించిన గౌతమ్ గంభీర్‌కూడా ఒకరు. రెండుసీజన్లలో లక్నోజట్టు ప్లేఆఫ్స్‌చేరింది. కలిసిక ట్టుగా జట్టునుగెలిపించడం ముఖ్యం అని నమ్మేవాళ్లలో గంభీర్ ముందుం టాడు. ఇక పరిస్థితులను అంచనావేయడంలో అందెవేసిన చేయిగా ఉన్న రికీపాంటింగ్‌పేరుకూడా వినిపిస్తోంది. 2015లో ఆతడి నేతృత్వంలోనే ముంబయి జట్టు ఐపిఎల్ టైటిల్ సాధించింది. 2020లో ఢిల్లీకేపిటల్స్‌ను ఫైనల్స్‌కు చేర్చడంలో పాంటింగ్ కీలకంగా ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లోనూ ఆతడి అంచనాలు నిజం అయ్యాయి. అందువల్లన ఆతడినే జట్టుకోచ్‌కు నియమించవచ్చన్న భావన కూడా వ్యక్తం అవుతోంది.

# చికిత్సలతో పంత్ హైస్పీడ్ రికవరీ

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెటర్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ శరవేగంగా కోలుకుంటూన్నడు. మొన్నటివరకూ ఊతకర్ర సాయంతో నడిచిన పంత్ ఇపుడు ఎవరిసాయం లేకుండా నడుస్తున్నాడు. జిమ్‌లో వర్కౌట్లు కూడా చేస్తున్నాడు. ఎవరిసాయం లేకుండానే మెట్లు ఎక్కుతున్నాడు. అతి తొందరలోనే పంత్ నెట్స్‌లోప్రాక్టీస్‌కూడా మొదలుపెట్టే సూచనలున్నాయని తెలుస్తోంది. ఐపిఎల్ 2024 వరకూ రిషబ్‌పంత్ పూర్తిగా కోలుకునే అవకాశం ఉంది.

పంత్ వేగంగా కోలుకోవడంపై ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీతోపాటు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రిషబ్‌పంత్ లేని లోటు స్పష్టంగా కనిపించిందని కామెంట్స్ చేస్తున్నారు. పంత్‌ను భర్తీచేసే వికెట్‌కీపర్‌లేదని, టెస్టుల్లో వికెట్‌కీపర్ బ్యాటర్‌గా పంత్‌కు ఎవ్వరూ సాటిరారని పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం బిసిసిఐ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో రిషబ్‌పంత్ చికిత్స తీసుకుంటున్నాడు. మైదానంలో బరిలోకి దిగేందుకు పంత్ ఎంతో ఉత్సాహంతో ఉన్నాడు.

# వచ్చే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌కు టీమిండియా షెడ్యూలు విడుదల



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపి యన్‌షిప్ 2024:25కు సంబంధించి టీమి4ండియా మ్యాచ్‌ల షెడ్యూలు విడుదలయింది. జులైలో విండీస్‌తోజరిగే రెండు టెస్టుల సిరీస్‌తోభారత్‌మ్యాచ్‌లు మొదలవుతాయి. రెండుసార్లు టెస్టు ఛాంపియన్‌షిప్‌కు ఫైనల్‌వరకూ వెళ్లిన టీమిండియా మరికొన్ని రోజుల్లోనే 2023:25 షెడ్యూలుప్రారంభిస్తోంది. వచ్చే ప్రపంచటెస్టుఛాంపియన్‌షిప్‌లో టీమిండియా మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూలు విడుదలచేసారు. ఈసారి టీమిండియా మొత్తం 19 టెస్టులు ఆడుతుంది. స్వదేశంలో ఇంగ్లండ్‌తో ఐదు, బంగ్లాదేశ్‌తోరెండు, న్యూజిలాండ్‌తోమూడు టెస్టులు ఆడనుంది. భారత్ వెలుపల విండీస్‌తో రెండు, దక్షిణాఫ్రికాతో రెండు, ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు ఆడుతుంది. టీమిండియా పరంగా విండీస్‌లో జులై 12నుంచి 16వరకూ ఆ తర్వాత అదేనెల 20 నుంచి 24 వరకూ రెండు వేదికల్లో మ్యాచ్‌లు ఆడుతుంది. దక్షిణాఫ్రికాలో డిసెంబరు 2023లతోను, జనవరి 2024లోను రెండుటెస్టులు ఆడుతుంది. ఇక 2024 భారత్‌లో ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులు ఆడాల్సి ఉంది. ఇక 2024 సెప్టెంబరు అక్టోబరులో బంగ్లాదేశ్‌తో స్వదేశంలోజరిగే రెండు టెస్టుల్లో పాల్గొంటుంది. అలాగే 2024 నవంబరు, అక్టోబరునెలల్లో భారత్‌లోపర్యటించే న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు ఆడుతుంది. అదేవిధంగా 2024 నవంబరు, 2025 జనవరి నెలలమధ్యలో ఆస్ట్రేలియాలో భారత్ పర్యటించి బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ కింద ఐదు టెస్టులు ఆడుతుంది.



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆసీస్ క్రికెటర్లదే హవా

## భారత్‌నుంచి అజింక్యారహానె ఒకే ఒక్కడు..

**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ మండలితాజాగా టెస్ట్‌ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. భారత మిడిలార్డర్ బ్యాటర్ అజింక్యరహానె దూసుకొచ్చాడు. టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆసీస్‌పై కీలక ఇన్నింగ్స్ ఆడటంతో ఏకంగా 37వ స్థానంలోకి వచ్చాడు. అలాగే అర్ధసెంచరీ సాధించిన శార్దూల్ ఠాకూర్ ఆరుస్థానాలు మెరుగయ్యాడు. 94వ ర్యాంకులో ఉన్నాడు. టాప్ పదిలో తొలిమూడు స్థానాలు ఆసీస్ బ్యాటర్లవే కావడం విశేషం.

మార్నస్ లబుషేన్ 903 పాయింట్లు, స్టీవ్ స్మిత్ 885 పాయింట్లు, ట్రావిస్ హెడ్ 884 పాయింట్లతో వరుసగా తొలి మూడు ర్యాంకులు సాధించారు. భారత్ తరపున రిషబ్‌పంత్ 758పాయింట్లతో పదోస్థానంలో టాప్‌పదిలో ఉన్నాడు. రోహిత్‌శర్మ 12వ ర్యాంకు, విరాట్‌కోహ్లీ 13వ ర్యాంకులో ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్ ఆడకపోయినా బౌలర్ల విభాగంలో రవిచంద్రన్ అశ్విన్ 860 పాయింట్లతో తన మొదటిస్థానం నిలుపుకున్నాడు. జేమ్స్ అండర్సన్ 850 పాయింట్లతోను, పాట్ కమిన్స్ 829 పాయింట్లతో తర్వాత స్థానాల్లో నిలిచారు. డబ్లుయటిసి ఫైనల్ రెండో ఇన్నింగ్స్‌లో కీలకమైన నాలుగు వికెట్లు తీసిన ఆసీస్ బౌలర్ నాథన్ లయన్ 777 పాయింట్లతో ఒక ర్యాంకును మెరుగుపరుచుకుని ఓలి రాబిన్‌సన్‌తో కలిసి సంయుక్తంగా ఆరోస్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో జస్‌ప్రీత్‌బుమ్రా 772 పాయింట్లతో రెండుస్థానాలు కోల్పోయి ఎనిమిదవ ర్యాంకులోకి వెళ్లాడు. రవీంద్రజడేజా యధావిధిగా 765 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలోనే ఉన్నాడు.

టెస్టు ర్యాంకింగ్స్‌లో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 862 పాయింట్లతో ఒక ర్యాంక్ కిదికి దిగజారి ఐదోస్థానంలో ఉన్నాడు. అయితే టెస్టుల్లో విరాట్‌కోహ్లీ, స్టీవ్‌స్మిత్‌ను అధిగమించాడు. గత 20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సగటు సాధించిన బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. బాబర్ 69.10 సగటుతోపరుగులుసాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, ఎనిమిది హాఫ్‌సెంచరీలున్నాయి. ఇక స్టీవ్‌స్మిత్ గత 30 ఇన్నింగ్స్‌లో 55.40 సగటుతో పరుగులు రాబట్టాడు. అదే ఇంగ్లండ్ ఆటగాడు జోరూట్ గత 34 ఇన్నింగ్స్‌లో 54.20 సగటుతోను, ఏంజెలో మాథ్యూస్ 16 ఇన్నింగ్స్‌లో 489.40 సగటుతోను విరాట్‌కోహ్లీ 27 ఇన్నింగ్స్‌లో 34.65 సాగుతోనూ పరుగులుసాధించారు.

# మైక్రోసాఫ్ట్‌కు ఫెడరల్ కోర్టు షాక్!

**వాషింగ్టన్, జూన్ 14:** ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు అమెరికా ఫెడరల్ కోర్టు భారీ షాకిచ్చింది. 69 బిలియన్ డాలర్లకు గేమింగ్ దిగ్గజం యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొను గోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ తరుణంలో అమెరికా ఫెడ రల్ కోర్ట్ బిలియన్ డాలర్ల భారీ కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆదేశాలు జారీచేసింది. బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేయడాన్ని దీర్ఘకాలిక నిషేధం విధించాలని ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) ఫెడరల్‌కోర్టును కోరింది. ఆ మరుసటి రోజు జరిగిన విచారణలో అమెరికా ఫెడరల్ జడ్జ్ ఎడ్వర్డ్ దవిలా గేమింగ్ సంస్థ క్రయ, విక్రయాలు లేకుండా ఆదేశాలు జారీచేసినట్లు తీర్పులో తెలిపారు. ఇదే అంశంపై శాన్‌ఫ్రాన్సిస్కో ఫెడరల్ కోర్టు జూన్ 22, 23న విచారణ జరపనుంది. ఇక బ్లిజార్డ్ కొనుగోలు దేశ (యుఎస్) యాంటీట్రస్ట్ చట్టనిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? లేదంటే విరుద్ధంగా ఉన్నాయ అని నిర్ధారించనుంది. అప్పటి వరకు కంపెనీకొనుగోలుతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక కొనుగోళ్ల వాయిదా వేస్తున్నట్లు రెగ్యులేటర్ ఫైలింగ్‌లో పేర్కొంది. చైనా టెన్సెంట్, జపాన్ ప్లేస్టేషన్ తయారీదారు సోనీ తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద గేమింగ్ సంస్థగా అవతరించేలా మైక్రోసాఫ్ట్ గత యేడాది ప్రారంభంలో బ్లిజార్డ్ కొనుగోలు కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ కొనుగోళ్లపై యూరోపియన్ యూనియన్ అంగీకరించింది. కానీ ఈ విక్రయం క్లౌడ్ గేమింగ్‌లో పోటీని నిరోధిస్తుందని భావించిన బ్రిటన్ కాంపిటీషన్ అండ్ మార్కెట్స్ అథారిటీ వ్యతిరేకించింది. ఈ తరుణంలో 'కాల్ ఆఫ్ డ్యూటీ' వీడియో గేమ్ సిరీస్‌ను విడుదల చేసేలా యాక్టివిజన్ పేరెంట్ కంపెనీ యాక్టివిజన్ బ్లిజార్డ్‌తో లావాదేవీలు జరగకుండా ఆపాలని, ఈ లావాదేవీలు వీడియో గేమ్ సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని అణచివేస్తుందనే ఆందోళనపై ఫెడరల్ ట్రేడ్ కమిషన్‌లో దావా నమోదైంది. తాజాగా ఫెడరల్ కోర్టు కూడా యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేయడానికి తాత్కాలికంగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకోవడం గేమింగ్ పరిశ్రమలో చర్చాంశనీయంగా మారింది. ఎఫ్‌టిసి నిబంధనలకు అనుగుణంగా యాక్టివి జన్ బ్లిజార్డ్‌ను కొనుగోలు చేస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది. అంతేకాకుండా కాల్ ఆఫ్ డ్యూటీ తరహా వీడియో గేమ్ సిరీస్‌లను రాబోయే 10 యేళ్లలో సోనీతో పాటు ఇతర ప్రత్యర్థి సంస్థలకు అందిస్తామని హామీ ఇచ్చింది.




# అప్పుల కోసం అదానీ తిప్పలు..

**ముంబై, జూన్ 14:** గత యేడాది గౌతమ్ అదానీ తన వ్యాపారాలను విస్తరించడంలో వేగంగా అడుగులు వేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే అంబుజా సిమెంట్స్, ఏసిసి కంపెనీలను సొంతం చేసుకున్నారు. ఈ మెగా డీల్ కోసం భారీ మొత్తంలో రుణాలను అదానీ గ్రూప్ తీసుకుంది. అయితే ప్రస్తుతం 3.8 బిలియన్ డాలర్లు లేదా రూ.30,100 కోట్ల అప్పు రీ-ఫైనాన్సింగ్ కోసం అంతర్జాతీయ బ్యాంకులతో చర్చలు జరుపుతోందని సమాచారం. ఈ రుణం అంబుజా సిమెంట్స్ కొనుగోలుతో ముడిపడి ఉంది. అంబుజా సిమెంట్స్, ఎసిసిలో హోల్‌సిమ్ గ్రూప్ మొత్తం వాటాను గతేడాది సెప్టెంబర్‌లో అదానీ గ్రూప్ కొనుగోలు చేసిన విషయం విదితమే. బార్క్లేస్, డాయిష్ బ్యాంకు ఏజీ, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, మిస్తుబిషి యుఎఫ్‌జె ఫైనాన్షియల్ గ్రూప్ వంటి బ్యాంకులతో చర్చలు జరుగుతున్నాయి. ఈ ప్రక్రియ దాదాపు 3-4 నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై ప్రస్తుతం ఇటు అదానీ గ్రూప్ కానీ అటు ఫైనాన్స్ సంస్థలు



కానీ ఎలాంటి ప్రకటన చేయలేదు. జనవరిలో హిండెన్‌బర్గ్ ఆరోపణల తర్వాత తొలిసారిగా అదానీ గ్రూప్ డెట్ రీఫైనాన్సింగ్ కోసం వెళుతోంది. దీనికి ముందు గ్రూప్ అనేక రుణాలను గడువు కంటే ముందే చెల్లించి ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నింపింది. ప్రస్తుతం అదానీ గ్రూప్ చేస్తున్న కొత్త ప్రయత్నం విజయవంతమైతే హిండెన్‌బర్గ్ షాక్ తర్వాత గ్రూప్ యధావిధిగా తిరిగి వ్యాపారంలోకి రావడానికి ఇది బలమైన సంకేతంగా నిలవనుంది. అయితే షాకింగ్ రిపోర్ట్ వల్ల అదానీ కంపెనీల విలువ ఏకంగా 150 బిలియన్ డాలర్ల మేర పతనమైంది. అయితే ఇప్పుడు కేసును సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల బృందం దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అదానీ గ్రూప్‌కు సంబంధించిన కేసు దర్యాప్తు నివేదికను కూడా ఆగస్టులో సెబి సుప్రీంకోర్టుకు అందచేయనుంది.

# రికార్డుస్థాయిలో వేర్ హౌస్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 14:** దేశంలో లాజిస్టిక్స్, రిటైల్ రంగాల నుంచి గోదాములకు డిమాండ్ భారీగా పెరుగుతోంది. ఫలితంగా గడచిన ఆర్థిక సంవత్సరంలో ఎనిమిది ప్రధాన పట్టణాల్లో రికార్డుస్థాయిలో గోదాముల లీజు పరిమాణం 51.32 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఎనిమిది పట్టణాలకు గాను ఏడు పట్టణాల్లో గోదాముల అద్దె 3-8శాతం మధ్య పెరిగింది. తయారీ/అసెంబ్లింగ్ కోసం పారిశ్రామిక రంగం నుంచి కూడా గిడ్డంగులకు డిమాండ్ ను పెంచుతోంది. ఈ నివేదిక ప్రకారం 2022-23లో గోదాముల మొత్తం లీజు పరిమాణం 5,13,24,201 మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. 2021-22లో ఇది 5,12,94,933 చదరపు అడుగులుగానే ఉండడం విశేషం. ప్రధానంగా ముంబై, బెంగళూరు, కోల్‌కతాలో గోదాముల లీజు డిమాండ్ పెరగ్గా, హైదరాబాద్, ఢిల్లీ ఎన్‌సిఆర్, పుణె, చెన్నై, అహ్మదాబాద్ మార్కెట్లలో తగ్గింది. హైదరాబాద్‌లో గోదాముల లీజు పరిమాణం 2022-23లో 7శాతం తగ్గి 5.1 మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. బెంగళూరులో అత్యధికంగా 25శాతం మేర లీజు పరిమాణం పెరిగింది. 7.4 మిలియణ్ చదరపు అడుగులకు చేరింది. ఆ తర్వాత కోల్‌కతాలో 18శాతం పెరిగి 5.1మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో 5శాతం తగ్గి 8.6 మిలి యన్ చదరపు అడుగులుగా, పుణెలో 2శాతం తక్కువగా 74మిలియన్ చదరపు అడుగులుగా, చెన్నైలో 11శాతం క్షీణించి 4.5మిలియన్ చదరపు అడుగులుగా, అహ్మదాబాద్‌లో 29శాతం పడిపోయి 3.8మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. అత్యధికంగా లాజిస్టిక్స్ రంగం 39శాతం లీజుకు తీసుకుంది. రిటైల్ రంగం వాటా 13శాతంగా ఉంటే, తయారీ, ఇతర రంగాల వాటా 30శాతంగా ఉంది. ఇ-కామర్స్ సంస్థల వేర్‌హౌసింగ్ లీజు పరిమాణం గత ఆర్థిక సంవత్సరంలో తగ్గింది. కరోనా సంక్షోభ సమయంలో ఎక్కువ సామర్థ్యాలను నిర్మించడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. 2021-22లో గోదాముల్లో ఇ-కామర్స్ రంగం లీజు వాటా 23శాతంగా ఉంటే, 2022-23లో 7శాతానికి పరిమితమైంది.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, జూన్ 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత కోలుకున్నప్పటికీ స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 85 పాయింట్లు పెరిగి 63,228 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 39.70 పాయింట్లు పెరిగి 18,755.90 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, టాటామోటార్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్‌సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.10గా ఉంది.

# ఐపిఒకు ఆస్క్ ఆటోమోటివ్

**న్యూఢిల్లీ, జూన్ 14:** బ్రేక్-షూ, అడ్వాన్స్‌డ్ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీ సంస్థ ఆస్క్ ఆటోమోటివ్, పబ్లిక్ ఇష్యూ ద్వారా నిధులను సమీకరించనుంది. దీనికి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించింది. వీటి ప్రకారం ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ఉండనుంది. ప్రమోటర్లు కుల్‌దీప్ సింగ్ రాఠీ, విజయ్ రాఠీ 2,95,71,390 షేర్లను విక్రయించనున్నారు. ప్రస్తుతం కుల్‌దీప్‌నకు 41.33 శాతం, విజయ్‌కి 32.3 శాతం వాటాలున్నాయి. ఇష్యూ పూర్తిగా ఓఎఫ్‌ఎస్ విధానంలోనే ఉంటుంది కాబట్టి ఐపిఒ నిధులన్నీ ప్రమోటర్లకే లభించనున్నాయి. కంపెనీకి చెందవు. ఆస్క్ ఆటోమోటివ్‌కి టివిఎస్ మోటార్ కంపెనీ, హీరోమోటోకార్ప్, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, బజాజ్ ఆటో వంటివి క్లయింట్లుగా ఉన్నాయి. 2022 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ వాటా దాదాపు 50శాతంగా నమోదైంది. గురుగావ్‌కు చెందిన ఆస్క్ ఆటోమోటివ్ 2022 ఆర్థిక సంవత్సరంలో సుమారు 50 శాతం మార్కెట్ వాటాతో భారత దేశంలో ద్విచక్ర వాహనాల కోసం బ్రేక్-షూ, అధునాతన బ్రేకింగ్ సిస్టమ్‌ల అతిపెద్ద తయారీదారులలో ఒకటిగా ఉంది.




# తగ్గిన టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, జూన్ 14:** కొన్ని నెలలుగా భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను, ప్రభుత్వాలను ద్రవ్యోల్బణం ఆందోళనకు గురిచేస్తోంది. దీనిని అదుపుచేసేందుకు సెంట్రల్ బ్యాంకులు విపరీతంగా వడ్డీరేట్లను పెంచాయి. సెంట్రల్ బ్యాంకుల కఠిన మానిటరీ చర్యలు ప్రస్తుతం ఫలితాలను ఇస్తున్నట్లు కనిపిస్తోంది. తాజాగా మే 2023కు సంబంధించిన టోకు ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం (డబ్ల్యుపిఐ) 3.48 శాతం తగ్గిందని వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇది ఏప్రిల్ నెలలో స్వల్పంగా 0.98శాతం మాత్రమే తగ్గింది. మే 2023లో ద్రవ్యోల్బణం రేటు తగ్గుదలకు ప్రధానంగా ఖనిజ నూనెలు, ప్రాథమిక లోహాలు, ఆహార ఉత్పత్తులు, వస్త్రాలు, ఆహారేతర వస్తువులు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, రసాయన అండ్ రసాయన ఉత్పత్తుల ధరలు తగ్గడం ద్రవ్యోల్బణం రేటు తగ్గుదలకు కారణమని ప్రభుత్వంపేర్కొంది. మే నెలలో ఆహార సూచి ద్రవ్యోల్బణం 1.59 శాతం తగ్గింది. మే నెలలో ఇంధనం అండ్ విద్యుత్ ద్రవ్యోల్బణం 9.17 శాతం తగ్గగా, డబ్ల్యుపిఐలో ప్రధాన భాగాన్ని కలిగి ఉన్న ఉత్పాదక ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 2.42శాతం క్షీణతకు వ్యతిరేకంగా 2.97శాతం క్షీణించింది. దేశంలో రిటైల్ (సిపిఐ) ద్రవ్యోల్బణం కూడా మే నెలలో మరింతగా తగ్గుముఖం పట్టి గత నెలలో 4.7శాతం నుంచి రెండేళ్ల కనిష్టానికి 4.25శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంకు కూడా 2024 ద్రవ్యోల్బణం అంచనాను తగ్గించింది. సిపిఐ ఆధారిత ద్రవ్యోల్బణం వరుసగా మూడు త్రైమాసికాల్లో 2-6శాతం మధ్య పరిమితిలో ఉంది.



# డాయిష్ బ్యాంకు పెట్టుబడి విధానాలపై నిరసన..

**వాషింగ్టన్, జూన్ 14:** డాయిష్ బ్యాంకు, దాని అనుబంధ సంస్థ డిడబ్ల్యుఎస్ పెట్టుబడి విధానాలపై పర్యావరణ ఉద్యమకారులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఫ్రాంక్‌ఫర్ట్‌లోని ఆ బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్దకు ఉద్యమకారులు చేరి నిరసన తెలిపారు. పర్యావరణ వ్యతిరేక పెట్టుబడి విధానాలపై వారు ఆందోళన వ్యక్తంచేశారు. డాయిష్ బ్యాంకు పెట్టుబడిదారుల వార్షిక సమావేశానికి మరో 24 గంటల సమయం ఉండగా ఈ ఆందోళనలు మొదలు కావడం విశేషం. నిరసనకారులు 'ఫోర్స్ డిడబ్ల్యుఎస్, ప్రొటెక్ట్ ది క్లైమెట్' అనే బ్యానర్లను ప్రదర్శించారు. ఈ బ్యాంకు ట్విన్ ఆఫీస్ టవర్లపై ఉదయానికి ఈ నినాదాలతో ఓ బ్యానర్ వెలిసింది. దీంతో భారీ ఎత్తున పోలీసు బలగాలను ఆ బ్యాంకు వద్దకు తరలించారు. గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్స్ విషయంలో బ్యాంకు పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టిస్తోందని ఆందోళన వ్యక్తమవుతోంది. డాయిష్ బ్యాంకు దీనిపై స్పందిస్తూ సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ తమ వ్యూహాత్మక ప్రాధాన్యత అని పేర్కొంది. అంతేకాకుండా డిడబ్ల్యుఎస్ స్థిరత్వ విధానాలు, ప్రమాణాలకు తాము మద్దతు తెలుపుతామని వెల్లడించింది. సంస్థ ఎటువంటి పర్యావరణ సంరక్షణను




నిర్వహించకపోయినా, చేసినట్లు చూపడంతో గతేడాది డిడబ్ల్యుఎస్ సిఇఒ రాజీనామా చేయాల్సి వచ్చింది. దీనికి సంబంధించిన దర్యాప్తునకు సహకరిస్తామని కొత్త సిఇఒ స్టెఫాన్ హూప్స్ నేడు జరగబోయే షేర్ హోల్డర్స్ సమావేశంలో వెల్లడించే అవకాశం ఉంది. మరోవైపు పర్యావరణ ఉద్యమకారులు మాత్రం శాంతించే పరిస్థితి లేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.